ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698



RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 09.01.2024 | సంపుటి : 10 సంచిక : 180 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV




# కవిత హిందుత్వ పల్లవి..

## బీఆర్ఎస్‌కు లాభమా.. నష్టమా!

### తాత్కాలిక ప్రయోజనం ఎలా ఉన్నా దీర్ఘకాలికంగా శాపమే

దేశవ్యాప్తంగా ఎన్ని వివాదాలొచ్చినా ఒక మతానికిగానీ, ఒక వర్గానికిగానీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా మాట్లాడని బీఆర్ఎస్ ఎన్నో సందర్భాల్లో సెక్యులర్ పార్టీగా ప్రకటించుకుంది. కానీ తాజాగా రామమందిరం, హిజాబ్, సనాతన ధర్మానికి మద్దతుగా కల్వకుంట్ల కవిత మాట్లాడటం హఠాత్పరిణామంగా మారింది. ఆమె వ్యాఖ్యలపై తెలంగాణ సమాజం ఒక్కసారిగా ఉలిక్కిపడగా.. పార్టీకి లాభమా నష్టమా అనే చర్చకు దారితీస్తోంది. ఈ విషయంలో తాత్కాలిక ప్రయోజనం ఎలా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా బీఆర్ఎస్‌కు శాపంగానే మారబోతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఒక వర్గం ఓట్ల పోలరైజేషన్‌కు ఈ వ్యాఖ్యలు దోహదపడటం మాటటుంచితే.. మరో ఐదేండ్లకు అవే వ్యాఖ్యలు 'హస్తం'కు ఆయుధం కానున్నట్టు భావిస్తున్నారు. 'అతివాదులతో' అంటకాగాలనే 'గులాబీ' ఆతృత అంతిమంగా పార్టీ ఉనికికే ప్రమాదకరంగా మారే అవకాశాలున్నట్టు హెచ్చరిస్తున్నారు.

- కమలంతో దోస్తానా చేస్తారని విశ్లేషకుల ఊహాగానాలు
- 2009లో జలందర్‌కెళ్లి ఎన్డీయేకు మద్దతిచ్చిన సందర్భం గుర్తుకు..
- లోక్‌సభ ఎన్నికల తరుణంలో అగ్రనేత వైఖరిపై శ్రేణుల్లో అయోమయం



**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి):** తెలంగాణలో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ పార్టీని అన్ని అంశాల్లో టార్గెట్ చేయాలని బీఆర్ఎస్ యోచిస్తున్నట్టు స్పష్టమవుతోంది. కొలువుదీరిన తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే అధికార పక్షంపై దాడికి పూనుకున్న బీఆర్ఎస్.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్టు అర్థమవుతోంది. ఊహించని రీతిలో 105 స్థానాల నుంచి 66 స్థానాలు కోల్పోయి 39 స్థానాలకే పరిమితమైన గులాబీ పార్టీ, కీలకమైన విషయాల్లో తమ పంథాను మార్చుకున్నట్టు తెలుస్తోంది. గత కొన్నిరోజుల క్రితం బీఆర్ఎస్ కీలక నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు, ట్వీట్లు చర్చనీయాంశమయ్యాయి. మున్ముందు అవలంబించబోయే పార్టీ విధానాలను చెప్పకనే చెప్పేసినట్టు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించేందుకు సనాతన ధర్మంపై ఉదయనిధి మారన్ చేసిన వ్యాఖ్యలను ముందుకు తీసుకురావడం, హస్తం పార్టీ డీఎన్ఏలోనే హిందూ వ్యతిరేక ధోరణి ఉందనడం, హిజాబ్‌పైనా రాహుల్‌గాంధీ వైఖరి వెల్లడించాలని కవిత నొక్కి ప్రశ్నించడం ఒక్కసారిగా ఆసక్తికర రాజకీయాలకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలతో బీజేపీ, బీఆర్ఎస్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయనే అభిప్రాయాలూ వ్యక్తమయ్యాయి. అయితే, తెలంగాణలో బలంగా పుంజుకున్న బీజేపీ అధికారం కోల్పోయిన పార్టీతో జతకడుతుందా

మిగతా 2లో..



## ఆరు గ్యారెంటీల అమలుకు

# కేబినేట్ సబ్‌కమిటీ

### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఏర్పాటు

వందరోజుల్లో హామీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రులు

ఉన్నతాధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

మంత్రివర్గభేటి వివరాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జనవరి8(జనంసాక్షి):** ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సబ్ కమిటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చైర్మన్‌గా వ్యవహరించ నున్నారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించనున్నారు. ప్రజాపాల నపై సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీల అమలుపై చర్చించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామిన

మిగతా 2లో..

## 'బిల్ట్' పునరుద్ధరణకు పూర్తి సహకారం

ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

ముఖ్యమంత్రితో కోకాకోలా ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్(జనంసాక్షి):** బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు అన్ని విధాల సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది. దానిని పునరుద్ధరించే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమా వేశాన్ని

మిగతా 2లో..

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

26 తరువాత జిల్లాల పర్యటన చేస్తా

ఇంద్రవెల్లిలో సభ.. అమరుల స్మారక స్మృతివనం కోసం శంఖుస్థాపన..

జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో ఐదు

మిగతా 2లో..

# పీడీఎస్ బియ్యం అక్రమాలపై చర్యలు

- ఎఫ్‌సిఐకి బియ్యం పంపిణీని త్వరగా చేపట్టాలి
- 31వ తేదీలోగా లక్ష్యం పూర్తి చేయాలి
- కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులతో మంత్రి ఉత్తమ్, సీఎస్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,జనవరి8(జనంసాక్షి)** ఈ నెలాఖరులోపు భారత ఆహార సంస్థకు బియ్యం పంపిణీని వేగవంతం చేయాలని పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లు, పౌర సంఫరాల సంస్థ, ఎఫ్‌సిఐ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కస్టమ్ మిల్లింగ్‌ను వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, రైస్ మిల్లర్ల ద్వారా బియ్యం ఎఫ్‌సిఐకి అందజేయాలని అన్నారు, పౌర సరఫరాల

మిగతా 10లో..





## పార్లమెంటు ఎన్నికలపై

# భారాస నజర్

సంక్షేమ కార్యక్రమాలను ఆపితే, ప్రభుత్వాన్ని ఎండగడతాం

అభివృద్ధి పథకాలను రద్దు చేయడం దుర్మార్గం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** పేద ప్రజల కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా తమ బాధ్యత నిర్వహిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడతామన్నారు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు తెలిపారు. తెలంగాణ భవన్లో జరిగిన నిజామాబాద్ లోక్సభ సన్నాహక సమావేశంలో హాజరైన నాయకులను పార్టీ శ్రేణులను ఉద్దేశించి కేటీఆర్ ప్రసంగించారు. 50 సంవత్సరాల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ గతంలో ఎన్నడూ కూడా పేద ప్రజల కోసం విప్లవాత్మకమైన, వినూత్నమైన కార్యక్రమాలను అమలు చేసేందుకు కూడా ఆలోచన చేసే సహాసం చేయలేదన్న కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 2లో..

# గెలిచిన న్యాయం

### బిల్కిస్ భానోకేసులో దోషులకు చుక్కెదురు

నేరస్థుల విడుదల కుదరదు

ఆ 11 మంది వెంటనే లొంగిపోవాలి

గుజరాత్ ప్రభుత్వ నిర్ణయం చెల్లదు

సుప్రీం సంచలన తీర్పు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** గుజరాత్ కు చెందిన బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసుల్లో దోషులైన 11 మందిని జైలు నుంచి ముందుగానే విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి క్షమాభిక్ష ఇచ్చే అధికారం లేదని స్పష్టం చేసింది. ఆ 11 మందిని 2 వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ అనంతరం ఈ తీర్పు ఇచ్చింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని తెలిపింది. అలాగే, ఈ కేసులో రెమిషన్ కోరుతూ దోషి చేసిన

మిగతా 2లో..




## బాధితురాలికి న్యాయం జరిగింది

### సుప్రీం తీర్పుపై రాహుల్ హర్షం

**న్యూఢిల్లీ,జనవరి8(జనంసాక్షి):** బిల్కిస్ బానో కేసులో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సోమవారం ఇచ్చిన సంచలన తీర్పుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఎట్టకేలకు ఇన్నాళ్ల తర్వాత ఆమెకు న్యాయం దక్కిందని హర్షం చేసిన ఆయన.. ఇదే సమయంలో బీజేపీ ప్రభుత్వంపై కూడా ధ్వజమెత్తారు. బిల్కిస్ బానో చేసిన అలుపెరుగని పోరాటం.. అహంకార బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయ విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఎన్నికల

మిగతా 2లో..



## మళ్లీ జాబిల్లి చెంతకు అమెరికా ల్యాండర్

50 ఏళ్ల తర్వాత ప్రయోగం

**వాషింగ్టన్(జనంసాక్షి):** చందమామపైకి మరోసారి మానవయాత్ర చేపట్టేందుకు అమెరికా సన్నద్ధమవుతోంది. ఈ ఏడాది చివర్లో నాసా.. ఆర్టెమిస్-2 ప్రయోగం చేపట్టనుంది. సన్నాహాల్లో భాగంగా మరో కీలక మిషన్‌ను నిర్వహించింది. సోమవారం తెల్లవారుజామున లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించింది. జాబిల్లిపైకి అగ్రరాజ్యం ల్యాండర్‌ను పంపించడం దాదాపు 50 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడే. ఈ ల్యాండర్‌ను ఓ ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేయడం విశేషం. ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ రూపొందించిన పెరిగ్రీన్ ల్యాండర్‌ను నేడు విజయవంతంగా ప్రయోగించారు. ఫ్లోరిడాలోని ప్రయోగ కేంద్రం నుంచి

మిగతా 2లో..

## ఒరిజనల్ ఆధార్ ఉంటేనే ఉచితప్రయాణం

మహిళలు సహకరించాలి : ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్,జనవరి8(జనంసాక్షి):** టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికులు ఒరిజనల్ ఆధార్ ఉంటేనే అనుమతిస్తామని ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. నకలు లేదా జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ గుర్తింపు పత్రాలు చూపించాలని సజ్జనార్ ఆదేశించారు. ఒరిజినల్ గుర్తింపు కార్డులను చూపించాలని పదేపదే చెబుతున్నప్పటికీ కొంతమంది తమ స్మార్ట్ ఫోన్ల ఫొటోకాపీలు, కలర్ జిరాక్స్‌లను చూపిస్తున్నారని యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. దీనివల్ల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ఎక్స్‌లో రాసుకొచ్చారు. మహాలక్ష్మి

మిగతా 2లో..

# ముదిరిన మాల్దీవుల సంక్షోభం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** భారత్-మాల్దీవుల దౌత్య వివాదం మరింత వేడెక్కింది. తాజాగా భారత విదేశాంగ శాఖ మాల్దీవుల దౌత్యవేత్త ఇబ్రహీం షాహీబ్‌కు సమన్లు జారీ చేసింది. సోమవారం ఉదయం ఆయన మన విదేశాంగ శాఖ కార్యాలయానికి వెళ్లి వచ్చారు. భారత్‌కు వ్యతిరేకంగా మాల్దీవుల మంత్రులు చేసిన కామెంట్లపై నెటిజన్లు బాయ్‌కాట్ ట్రెండ్ మొదలుపెట్టారు. క్రికెటర్లు, సినీ, వ్యాపార, రాజకీయ రంగ ప్రముఖులు ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాల చిత్రాలను షేర్ చేస్తున్నారు. ఈ ట్రెండ్ తమ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని మాల్దీవుల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా లక్షద్వీప్ అభివృద్ధి చెందితే మాల్దీవులకు వచ్చిన సమస్య ఏంటీ..? అని స్థానిక ఎంపీ మహమ్మద్ ఫైజల్ ప్రశ్నించారు. భారత్-మాల్దీవుల వివాదంపై ఆయన స్పందించారు. ”భవిష్యత్తులో లక్షద్వీప్ కచ్చితంగా పర్యాటక ప్రాంతంగా మారుతుంది. ఇంకా పూర్తిగా

మిగతా 2లో..

# బుల్లెట్ రైలు రైట్ రైట్..

ప్రాజెక్ట్‌లో కీలక పక్రియ పూర్తి • 100శాతం భూసేకరణ పూర్తి: కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ముంబయి- అహ్మదాబాద్ బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో కీలక పక్రియ పూర్తయింది. ఈ ప్రాజెక్టు జాప్యానికి ప్రధాన కారణమైన భూసేకరణ పూర్తయింది. గుజరాత్, మహారాష్ట్ర, దాద్రా నగర్ హవేలీలలో ఈ ప్రాజెక్టుకు సంబంధించి 100శాతం భూసేకరణ పూర్తయినట్లు నేషనల్ హైస్పీడ్ రైలు కార్పొరేషన్ లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్' ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవసరమైన 1,389.49 హెక్టార్ల భూమిని సేకరించినట్లు తెలిపారు. మొత్తం భూమిలో గుజరాత్‌లో 951.14 హెక్టార్లు; దాద్రానగర్ హవేలీలో 7.90 హెక్టార్లు; మహారాష్ట్రలో

మిగతా 2లో..



## 'బిల్ట్' పునరుద్ధరణకు సహకరిస్తా

నిర్వహించారు. ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి, ఉపాధిని కల్పించడానికి ములుగు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఐటీసీ కంపెనీకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ప్రముఖ కూల్ డ్రింక్స్ తయారీ కంపెనీ హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ ముందు కొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కంపెనీ ప్రతినిధుల బృందం సోమవారం భేటీ అయ్యింది. కోకా కోలా రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు రూ.3వేలకోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో గ్రీన్ ఫీల్డ్ బాట్లింగ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. రాష్ట్రంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని, అందుకు తగిన విధంగా ప్రాజెక్టులను విస్తరిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు. అయితే, పెట్టుబడులకు రక్షణ కల్పించడంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తగినంత సహాయ సహకారాలు అందిస్తామని సీఎం కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని చెప్పారు. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ పబ్లిక్ అ÷ర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శనితో పాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

## తెలంగాణలో లోక్‌సభ స్థానాలకు భాజపా ఇన్‌ఛార్జులు

హైదరాబాద్(జనంసాక్షి):
రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు ఇన్‌ఛార్జులను భాజపా నియమించింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి ఇన్‌ఛార్జులుగా రాష్ట్ర అధ్యక్షుడు, కిషన్‌రెడ్డి బాధ్యతలు అప్పగించారు. ఆదిలాబాద్ - పాయల్ శంకర్ పెద్దపల్లి - రామారావు పాటిల్ కరీంనగర్ - సూర్యనారాయణ నిజామాబాద్ - ఏలేటి మహేశ్వరరెడ్డి జహీరాబాద్ - కాటిపల్లి వెంకట రమణారెడ్డి మెదక్ - పాల్వాయి హరీశ్ బాబు మల్కాజిగిరి - పైడి రాకేశ్ రెడ్డి సికింద్రాబాద్ - కె.లక్ష్మణ్ హైదరాబాద్ - రాజాసింగ్ చేవెళ్ల - ఏవీఎన్ రెడ్డి మహబూబ్‌నగర్ - రామచంద్రరావు నాగర్‌కర్నూల్ - మాగం రంగారెడ్డి నల్లగొండ - చింతల రామచంద్రారెడ్డి భువనగిరి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ వరంగల్ - మర్రి శశిధర్‌రెడ్డి మహబూ బాబాద్ - గరికపాటి మోహనరావు ఖమ్మం - పొంగులేటి సుధాకర్ రెడ్డి

# గ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ

కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వాటి అమలు కోసం సబ్ కమిటీని వేసినట్లు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందిస్తామన్నారు. ఎన్నికల హామీకి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇదిలా ఉండగా.. డిసెంబర్ 28 నుంచి ఈ నెల 6 వరకు ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా 1,24,85,383 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ఐదు పథకాల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. 16,392 పంచాయతీలు, 710 మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన గ్రామసభలను జరిగాయి. హామీల అమలులో ఎన్నికల కోడ్ వచ్చే వరకు టైం పాస్ చెయ్యబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్యమంత్రి భట్టి



విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్దిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.. చేసి తీరుతామన్నారు. ఆరు పథకాల అమలుకు సబ్ కమిటీని ప్రకటించామని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారని చెప్పారు. ఆరు పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సబ్ కమిటీదేనన్నారు. జనవరి 25 వరకు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను గుర్తించాలనే తమ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని.. కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి..అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సహించబోదన్నారు. ప్రజలకు ఆరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆరు ఐదు గ్యారంటీల కోసం దాదాపు కోటి 25 లక్షలకు పైగా మంది అప్లై చేసుకున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను జనవరి 17 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేయనుంది.

**ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ:మంత్రి పొంగులేటి**

అభయహస్తం హామీలకు సంబంధించి 1.05 కోట్ల దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. ప్రజాపాలనపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష ముగిసిన అనంతరం పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 40 రోజుల్లో నెరవేరుస్తామని ఎక్కడా చెప్పలేదని మంత్రి స్పష్టం చేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం 30వేల మంది ఆపరేటర్లతో డేటా ఎంట్రీ వేగంగా జరుగుతోందన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్‌గా ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్ధిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

## మళ్లీ జాబిల్లి చెంతకు అమెరికా ల్యాండర్..

యునైటెడ్ లాంచ్ అలయన్స్‌కు చెందిన 'వల్కన్' రాకెట్ ఈ ల్యాండర్‌ను తీసుకొని నింగిలోకి దూసుకెళ్లింది. అన్ని సజావుగా జరిగితే.. ఫిబ్రవరి 23న ఇది జాబిల్లి ఉపరితలంపై దిగనుంది. అంతరిక్ష రేసులో ప్రైవేటు రంగ భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసే దిశగా నాసా కీలక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే సొంతంగా లూనార్ ల్యాండర్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఇటీవల రెండు కంపెనీలకు కాంట్రాక్టులిచ్చింది. పెరిగ్రీన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో కాంట్రాక్ట్ కుదుర్చుకుంది.1969లో అపోలో 11 రాకెట్‌లో వెళ్లిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, బజ్ ఆల్డ్రిన్, మైఖేల్ కాలిన్స్ జాబిల్లికిపై అడుగుపెట్టారు. ఆ తర్వాత 1972 వరకు ఆరుసార్లు మానవసహిత జాబిల్లి యాత్రలు, పలు సార్లు మెషిన్ ల్యాండర్లను నాసా పంపించింది. ఈ ఏడాది చివర్లో ఆర్టెమిస్-2 ప్రయోగంతో మరో నలుగురు వ్యోమగాములను చంద్రుడిపైకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ పలు సైంటిఫిక్ పరికరాలను మోసుకెళ్లింది. జాబిల్లి ఉపరితలంపై ఇవి అధ్యయనం చేసి ఆ సమాచారాన్ని నాసాకు పంపించనున్నాయి. ఆర్టెమిస్-2 మిషన్‌కు ఇది కీలకం కానుంది.చంద్రుడిపై అడుగుపెట్టే తొలి ప్రైవేటు కంపెనీగా అవతరించాలని ఆస్ట్రోబోటిక్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, అంతకంటే ముందుగానే మరో కంపెనీ ఈ ఘనత సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయి. హ్యూస్టన్‌కు చెందిన ఇంట్యూటివ్ మెషిన్స్ కంపెనీ త్వరలోనే ల్యాండర్ ప్రయోగాన్ని చేపట్టనుంది. దీన్ని చంద్రుడిపైకి నేరుగా వెళ్లే మార్గంలో పంపించనున్నారు. తాజాగా ప్రయోగించిన పెరిగ్రీన్ ల్యాండర్ మాత్రం కక్ష్యలన్నీ తిరుగుతూ జాబిల్లిని చేరనుంది. ఇంట్యూటివ్ మెషిన్స్ తయారు చేసిన నోవా-సి ల్యాండర్‌ను వచ్చే నెల ఆరంభంలో స్పేస్‌ఎక్స్ రాకెట్ తీసుకెళ్లనుంది. వారం రోజుల్లోనే చంద్రుడిపైకి అడుగుపెట్టేలా దీన్ని ప్రయోగించను న్నారు.చంద్ర యాన్-3 ప్రయోగంతో జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ అవతరించిన విషయం తెలిసిందే. చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దే శంగానూ నిలిచింది. అంతకుముందు అమెరికా, రష్యా, చైనా ఈ ఘనత సాధించాయి.

## లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

జిల్లాల ఇంచార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, మహబూబ్ నగర్, హైదరాబాద్ నేతలతో జరిగినే భేటిలో సీఎం మాట్లాడుతూ ఈ నెల 26 తరువాత జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తొలి సభ గతంలో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించామని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక కూడా తొలిసభ ఇంద్రవెల్లిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకోసం ఇంద్రవెల్లి అమరుల స్మారక స్మృతి వనం కోసం శంఖుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదిలాబాద్ నేతలకు సూచించారు. ఇంద్రవెల్లి అమరుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటామని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యతలు ఉమ్మడి జిల్లాల ఇంచార్జి మంత్రులకు అప్పగించారు. సంక్షేమం, అభివృద్ధిలో అందరూ భాగస్వాములేనని భరోసా ఇచ్చారు.తాను గత సీఎంలా కాదని తేల్చి చెప్పారు జనవరి 26 తరువాత వారానికి మూడు రోజులు సాయంత్రం 4 నుంచి 6 వరకు సచివాలయంలో ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.పార్లమెంటు ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని నేతలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కంటే ఎక్కువ ఓట్లు సాధించేలా కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. 17 లో 12కు తగ్గకుండా ఎంపీ స్థానాలు గెలిపించుకోవాలని సూచించారు.

## ఒరిజనల్ ఆధార కార్డు ఉంటేనే ఉచితప్రయాణం

పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని తెలంగాణ మహిళలకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల మహిళలు మాత్రం డబ్బు చెల్లించి విధిగా టికెట్ తీసుకుని, తమకు సహకరించాలని కోరారు. అడ్రస్ ప్రూఫ్ లేని పాన్ కార్డును ఉచిత ప్రయాణానికి ఉపయోగించలేరని సజ్జనార్ పేర్కొన్నారు. ఐడీ కార్డ్‌లో ప్రయాణికుల స్పష్టమైన ఫొటో, వారి చిరునామా రుజువు ఉండాలని కూడా చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు ఈ పథకానికి వర్తిస్తుందన్న ఆయన.. పాన్ కార్డుకు చిరునామా లేనందున ఉచిత ప్రయాణాని కి చెల్లుబాటు కాదని ఎక్స్‌లో తెలిపారు. జీరో టిక్కెట్‌ను జారీ చేయడం ప్రాముఖ్యతపై స్పందించిన ఆయన.. జారీ చేసిన జీరో టిక్కెట్ల సంఖ్య ఆధారంగానే రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ఆర్టీసీకి డబ్బు ఇస్తుందని చెప్పారు. మహిళలు జీరో టికెట్ లేకుండా ప్రయాణం చేస్తే సంస్థకు నష్టమని, కావున ప్రతి మహిళ కూడా జీరో టికెట్ తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. టిక్కెట్టు తీసుకోకుండా ప్రయాణిస్తే.. చెకింగ్‌లో గుర్తిస్తే సిబ్బంది ఉద్యోగానికే ప్రమాద వస్తుందని.. జీరో టికెట్ తీసుకోవడానికి నిరాకరిస్తే రూ.500 జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.

# కవిత హిందుత్వ పల్లవి.. బీఆర్ఎస్‌కు లాభమా.. నష్టమా?

లేదా పక్కనబెడితే.. కవిత చేసిన వ్యాఖ్యలు మాత్రం గులాబీ శ్రేణులను అయోమయానికి గురిచేశాయి. అది పార్టీ వైఖరో లేక తాత్కాలిక స్పందనో తెలియదుగానీ కొన్నివర్గాలను దూరం చేసేలా ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు.

**పోలరైజ్‌కు బీఆర్ఎస్‌కు పాట్లు!**

అనూహ్యంగా అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో ఉనికి చాటుకునేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను అధిగమించేందుకు జాతీయ స్థాయి అంశాలను ఉపయోగించుకునే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే సనాతన ధర్మం, హిందుత్వం, హిజాబ్ అంశాలపై తెరపైకి తీసుకొచ్చి కాంగ్రెస్‌ను కార్నర్ చేసేందుకు పూనుకున్నట్టు స్పష్టమవుతోంది. తెలంగాణ ఎన్నికల్లో అర్బన్ ప్రాంతాల్లో మినహా రూరల్ ప్రాంతాల్లో ముస్లింల ఓట్లు భారీగా కోల్పోయిన బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో హిందు ఓట్ల పోలరైజ్ కోసం ఉవ్విళ్లూరుతున్నట్టు తాజా పరిణామాలు వెల్లడిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఇప్పుడే అయోధ్య రామాలయాన్ని స్వాగతిస్తున్నట్టు బహిరంగంగా ప్రకటనలు చేయడం, అదే అంశంతో కాంగ్రెస్‌ను విమర్శించడం గమనార్హం. మణిపూర్ మారణకాండ విషయంలోనూ పెద్దగా స్పందించని బీఆర్ఎస్.. హిందుత్వ విషయంలోనే కాంగ్రెస్‌ను ఎండగట్టాలనుకోవడం ఆ పార్టీ అవివేకమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. మణిపూర్ మారణహోమంలో దాడులకు గురైన క్రిస్టియన్ మైనార్టీల ప్రభావం తెలంగాణపైనా పడే అవకాశాలున్నాయని ఒకవైపు నిపుణులు భావిస్తున్నారు. అందుకే జాతీయ స్థాయిలో బీజేపీని నిలువరించాలంటే ఆ వర్గాలు కాంగ్రెస్‌వైపే మొగ్గుచూపే సూచనలు కనబడుతున్నాయి. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్ ప్రదర్శించే హిందుత్వ వైఖరి ఆ పార్టీ ఉనికికి మరింత చేటు చేయనుందనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం తాత్కాలికంగా ప్రయోజనం చేకూరుస్తుందని ఆ పార్టీ భావిస్తున్నప్పటికీ.. తెలంగాణలో మరో ఐదేండ్లకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 'చేతి'కే అస్త్రంగా మారనుందని కొందరు పరిశీలకులు అంటున్నారు.

**హిందుత్వవాదుల ఎవరివైపు..!**

తెలంగాణలో ఒకనొక సందర్భంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ప్రకటించుకున్న బీజేపీ పార్టీ.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో పుంజుకుంది. ఇదే ఊపులో లోక్‌సభలో ఎన్నికల్లో మెజారిటీ సీట్లు దక్కించుకోవాలని చూస్తోంది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల్లో పట్టుపెంచుకున్న పార్టీ.. పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ ఓటు బ్యాంకు పెంచుకునేందుకు కసరత్తు పెంచింది. అయోధ్య అక్షింతల పేరిట నేరుగా రాజకీయం చేస్తూ ఓటు బ్యాంకుగా మలుచుకునేందుకు యత్నిస్తోంది. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా అనేక విషయాల్లో వివక్ష, దాడులకు గురవుతున్న ముస్లిం, మైనార్టీలు బీజేపీని వ్యతిరేకిస్తున్నందున వారి ఓటుబ్యాంకు కాంగ్రెస్‌వైపే మళ్లే అవకాశాలున్నాయి. బాబ్రీ మసీదును కూల్చి రామాలయం నిర్మించడాన్ని ముస్లిం వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కూడా తన మనుగడ చాటుకునేందుకు హిందూ ఓట్ల పోలరైజేషన్‌కు యత్నిస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే హిందుత్వ ఓట్ల విషయంలో స్పష్టమైన వైఖరి ప్రదర్శిస్తున్న బీజేపీని కాదని, ఎంత యత్నించినా బీఆర్ఎస్‌వైపు వెళ్లే పరిస్థితులు ఉండవని విశ్లేషిస్తున్నారు. మొత్తంగా బీజేపీతో దోస్తానాకు బీఆర్ఎస్ యత్నిస్తున్నట్టు చెబుతున్న విశ్లేషకులు 2009లో జలంధర్‌కెళ్లి ఎన్డీయేకు మద్ద తిచ్చిన సందర్భాన్నీ గుర్తుచేస్తుండటం విశేషం. ఈ పరిణామాల సారాంశం స్పష్టంకావాలంటే కొంతకాలం వేచిచూడాల్సిందే..!!

# బాధితురాలికి న్యాయం జరిగింది

## బిల్కిస్ బానో కేసులో సుప్రీం తీర్పుపై రాహుల్

ప్రయోజనాల కోసం న్యాయాన్ని చంపేసే ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతో ప్రమాదకరం. ఈరోజు సుప్రీంకోర్టు తీర్పుతో.. నేరస్థుల్ని ఎవరు పోషిస్తున్నారో మరోసారి తేలిపోయింది. బిల్కిస్ బానో అలుపెరగని పోరాటం.. అహంకార బీజేపీ ప్రభుత్వంపై న్యాయ విజయానికి ప్రతీక అని ఎక్స్ వేదికగా రాహుల్ చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా సుప్రీంకోర్టు నిర్ణయంపై స్పందించారు. ఇది న్యాయ విజయమని ఆమె పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. బీజేపీ మహిళా వ్యతిరేక విధానాలను బహిర్గతం చేసింది. దీని తర్వాత న్యాయవ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుంది. తన పోరాటాన్ని ధైర్యంగా కొనసాగించినందుకు బిల్కిస్ బానోకి అభినందనలు' అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతించారు. భవిష్యత్తులో రేపిస్టులందరికీ ఈ తీర్పున ఒక ఉదాహరణగా పని చేస్తుందని తాను ఆశిస్తున్నానని అన్నారు. మహిళా సాధికారత విషయంలో బీజేపీ చేస్తున్న వాదనలన్నీ బూటకమని ఇది నిరూపిస్తుందన్నారు. గుజరాత్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు బిల్కిస్ బానో నేరస్థులను విడుదల చేయడంలో సహాయపడ్డాయని.. ఆమె కుటుంబానికి వీళ్లు క్షమాపణ చెప్పాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఇదిలావుండగా.. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచార ఘటన జరిగింది. బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేసి, ఆ సమయంలో ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక కోర్టు 2008 జనవరి 21న జీవిత ఖైదు విధించింది. దోషులు 15ఏళ్లు కారాగారంలో గడిపారు. అనంతరం.. దోషుల్లో ఒకరు తనని విడుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టుని ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని సుప్రీంకోర్టు గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి.. ఈ కేసులో దోషులకు రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే గుజరాత్ కోర్టు రెమిషన్ మంజూరు చేయడంతో.. దోషులంతా 2022 ఆగస్టు 15న విడుదలయ్యారు. అయితే.. దోషుల్ని ఇలా జైలు నుంచి ముందుగానే విడుదల చేయడంపై సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం.. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కొట్టివేసింది. ఈ కేసు విచారణ మహారాష్ట్రలో జరిగినందున.. దోషులకు రెమిషన్ మంజూరు చేసే అధికారం గుజరాత్ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. ఆ 11 మంది రెండు వారాల్లోగా జైలు అధికారుల ఎదుట లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# గెలిచిన న్యాయం

విజ్ఞప్తిని పరిశీలించాలంటూ 2022 మార్చిలో సుప్రీం కోర్టు మరో బెంచ్ ఇచ్చిన ఆదేశా లపైనా తాజా ధర్మాసనం స్పందించింది. వా స్తవాలను దాచి, మోసపూరిత మార్గాల ద్వారా దోషి ఆ ఆదేశాలు పొందలేదని పేర్కొంది. గుజరాత్ అల్లర్ల సందర్భంగా 2002 సమయంలో బిల్కిస్ బానోపై అత్యాచారం చేసి, ఆమె కుటుంబసభ్యులను హతమార్చిన ఘట నలో.. 11 మంది దోషుల ముందస్తు విడు దలను సవాలు చేస్తూ గుజరాత్ ప్రభుత్వ తీసు కున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్వాతంత్యదినోత్సవం సందర్భంగా దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు, సామాజిక సంఘా లు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరస్తులను హీరోలుగా చూడడం, వారిని సాదరంగా స్వాగతించడం వంటివి జనాల్లో తీవ్ర అసంతృప్తికి కారణమయ్యాయి. దోషుల విడుదల గురించి తనకు ఎలాంటి సమా చారం ఇవ్వలేదని బిల్కిస్ బానో వాపోయారు. ఎలాగైనా న్యాయం చేయాలని సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీంకోర్టులో బిల్కిస్ బానో దాఖలు చేసిన పిటిషన్‌తో సహా 11 రోజుల విచారణ తర్వాత జస్టిస్ బీవీ. నాగరత్న, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం అక్టోబర్‌లో తన తీర్పును రిజర్వ్ చేసింది. రిమిషన్‌కు సంబంధించిన ఒరిజినల్ రికార్డులను సమర్పించాలని కేంద్రాన్ని, గుజరాత్ ప్రభుత్వాన్ని కోరింది. 1992 నాటి చట్టం ఆధారంగా గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. ఇప్పటికే 14 ఏళ్ల జైలు శిక్ష అనుభవించి, సత్ప్రవర్తన ప్రదర్శించారని అందుకే వారిని రిలీజ్ చేస్తున్నట్లు ప్రత్యేక ప్యానెల్ తమ నిర్ణయాన్ని సమర్థించుకుంది. ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ.. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మహువా మోయిత్రా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, జర్నలిస్ట్ రేవతి లాల్, లక్నో యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ రూప్ రేఖా వర్మలు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన ధర్మాసనం.. ' దోషుల మరణశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చారు. అటువంటి పరిస్థితిలో 14 సంవత్సరాలు శిక్ష అనుభవించిన తర్వాత వారిని ఎలా విడుదల చేశారు.? ఇతర ఖైదీలను ఎందుకు విడుదల చేయలేదు.?' అని ప్రశ్నించింది. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం తర్వాత చెలరేగిన మతపరమైన అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో.. సామూహిక అత్యాచారానికి గురయ్యారు. అప్పుడు ఆమె వయస్సు 21 సంవత్సరాలు. అంతే కాకుండా ఆమె గర్భిణీ కూడా. అల్లర్లలో హత్యకు గురైన ఏడుగురు కుటుంబ సభ్యులలో ఆమె మూడేళ్ల కుమార్తె కూడా ఉండటం ఆమెను తీవ్ర విషాదంలోకి నెట్టేసింది.




## పార్లమెంటు ఎన్నికలపై భారాస నజర్

ప్రారంభించిన దళిత బంధు, గృహలక్ష్మి, బీసీ బంధు, గొర్రెల పంపిణీ వంటి కార్యక్రమాల అమలును నిలిపివేసే కుట్రను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. దశాబ్దాల పాటు కాంగ్రెస్ పాలనలో ఆర్థిక స్వావలంబనకు, అభివృద్ధికి నోచుకోలేని దళిత కుటుంబాల అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా దళిత బంధు కార్యక్రమాన్ని తాము ప్రారంభిం చామన్నారు. దళితులను కేలం ఒటు బ్యాంకుగా చూసిన కాంగ్రెస్, ఎన్నికల సందర్భంగా దళిత బందును 10 లక్షల నుంచి 12 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, దాన్ని మరిచిపోయిందన్నారు. ఇప్పటకే ఎంపిక చేసిన దళిత బంధు లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుం దన్నారు. దళిత బంధు కోసం లబ్ధిదారులు బ్యాంకుల్లో ప్రారంభించిన బ్యాంకు అకౌంట్లను ప్రభుత్వం ఫ్రీజ్ చేస్తుందన్నారు. దీంతోపాటు గొర్రెల పంపిణీ కోసం తమ వాటాలుగా డీడీలు కట్టిన వారిని పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గానికి మూడు వేల మందికి గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయడంలో భాగంగా తమ ప్రభుత్వం లబ్ధిదారులను గుర్తించి వారికి అవసరమైన ప్రొసీడింగ్స్ ని అందించిన తర్వాత, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఈ విధంగా పేదలు దళితులు, బీసీల ప్రయోజనాలను దెబ్బకొట్టేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా వారికి అండగా నిలుస్తామ న్నారు. కేవలం ఎన్నికల కోసం అడ్డగోలుగా వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు శ్వేత పత్రాలు, అప్పుల పేరుతో నాటకాలు ఆడుతుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సభసాక్షిగా నిరుద్యోగ భృతికి కాంగ్రెస్ హామీ ఇవ్వలేదని అబద్ధాలు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు కేవలం 6 గ్యారెంటీ ల పేరుతో తప్పించుకోవడానికి చూస్తే ఊరుకునేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. గతంలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి లైన్లలో నిలబెట్టకుండానే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను వారి ఇంటి ముందుకి తీసుకెళ్లి ఇచ్చిన పరిస్థితి ఉంటే, ఈ రోజు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకానికి ప్రజలందరినీ లైన్లలో నిల్చోబెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రజలను ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అస్థవ్యస్థ పనితీరు, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని తెలియజేశారు.

## ముదిరిన మాల్దీవుల సంక్షోభం

అభివృద్ధి చెందలేదు. ప్రధాని ఇక్కడికి వచ్చి ఒక రోజు గడిపారు. పర్యాటక కోణంలో ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా కొన్ని విషయాలు మాట్లాడారు. యువతకు ఉద్యోగాలు సృష్టించేలా ప్రభుత్వాలకు పర్యాటక విధానం ఉండాలని నేను ఎప్పుడూ కోరుకుంటాను. దీంతో మాల్దీవులకు వచ్చిన సమస్యేమిటీ" అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించడంపై మాల్దీవుల మంత్రులు మరియం షివునా, మల్షా షరీఫ్, అబ్దుల్లా మజూం అక్కసు వెళ్లగక్కి.. దారుణ వ్యాఖ్యలు చేశారు. దీనిపై భారతీయుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అటు కేంద్ర ప్రభుత్వమూ తీవ్రంగా స్పందించింది.దీంతో మాల్దీవుల ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. భారత ప్రధానిపై వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులను సస్పెండ్ చేసింది. మంత్రుల వ్యాఖ్యలను మాలెలోని భారత హైకమిషన్ వర్గాలు మాల్దీవుల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి.

## బుల్లెట్ రైలు రైట్ రైట్..

430.45 హెక్టార్లు చొప్పున సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సేకరించిన భూమికి సంబంధించిన గణాంకాలతో ఉన్న ఓ చార్ట్‌ను ఆయన షేర్ చేశారు. వాస్తవానికి ఈ రైలు ప్రాజెక్టు 2022 నాటికే పూర్తికావాల్సి ఉన్నప్పటికీ భూసేకరణలో ఎదురైన ఆటంకాలతో ఆలస్యమైంది.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు & బిల్డింగ్స్ డిపార్టుమెంట్
టెండరు నోటీసు
1)NIT No.08/EE/R&B/JGTL/2023-24 Dt:04.01.2024 2)NIT No.09 /EE/R&B/JGTL/2023-24 Dt:04.01.2024 3)NIT No.10 /EE/R&B/JGTL/2023-24 Dt:04.01.2024 . మూడు రోడ్డుపనులు. అంచనా విలువ రూ.26.50లక్షలు. బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ మొదలు, చివరితేది: 10.01.2024 ఉ॥ 10.30గం॥ల నుండి 23.01.2024 సా॥ 3.30గం॥ల వరకు. సెల్: 9440818090 మిగతా వివరాలకు eprocurement.gov.in
సం/-జిల్లా ఆర్ & బి అధికారి
ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (ఆర్ & బి)
DIPR No.2422-DP/CL/ADVT/1/2023-24 జగిత్యాల జిల్లా

# భూకబ్జాదారులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు

- భూఅక్రమదారుల పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- శంషాబాద్ భూములపై హైకోర్టు తీర్పును సమర్ధించిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** శంషాబాద్ భూకబ్జాదారులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు అయ్యింది. శంషాబాద్ లోని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) భూములను కబ్జా చేసి అక్రమనిర్మాణాలు జరిపి తప్పుడుపత్రాలతో తెలంగాణ హైకోర్టులో భంగపడిన పిటిషనర్ కు సోమవారం సుప్రీంకోర్టులోను చుక్కెదురు అయ్యింది. భూఅక్రమదారులు దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం డిస్మిస్ చేసింది. హెచ్ఎండిఏకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ను సుప్రీంకోర్టు సమర్థించింది. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ పరిపాలన పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎం.దాన కిషోర్ పర్యవేక్షణలో హెచ్ఎండిఏ ఉన్నతాధికారులు సోమవారం సుప్రీంకోర్టుకు హాజరై శంషాబాద్ భూముల వివరాలను అత్యున్నత న్యాయస్థానానికి అందజేశారు. పిటిషనర్ తరపున అడ్వకేట్ ముకుల్ రోహిత్ వాదించగా, హెచ్ఎండిఏ తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్ర, సుప్రీంకోర్టు అడ్వకేట్ అన్ రికార్డ్ దేవీన సక్సేనా తమ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సతీష్ చంద్ర లతో కూడిన డివిజనల్ బెంచ్ పిటిషనర్ ఎస్ఎల్ఎల్పీ పిటిషన్ ను డిస్మిస్ చేశారు.

# మహిళలపై హింసను అరికట్టండి

- ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి




**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** మహిళలపై హింసను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎఫ్ ఐ జీ వో ట్రెజరర్, ప్రసూతి, గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ చైర్‌పర్సన్, ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి తెలిపారు. మాదాపూర్‌లోని హైటెక్స్ లో ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజీ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ వో జీ ఎస్ ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '66వ ఆల్ ఇండియా కాంగ్రెస్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ 2024' (ఏఐసీవోజీ)లో భాగంగా సోమవారం 'ధీర – మహిళలపై హింసను అరికట్టండి' అనే అంశంపై నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళకు మార్గనిర్దేశం చేసేందుకు, సహాయం చేయడానికి ఎఫ్ వో జీ ఎస్ ఐ సభ్యులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. 9 నుంచి 11 ఏళ్ల గల పిల్లలకు మహిళలపై హింసపై చైతన్యం కలిగించడానికి రెండు గంటల ఆన్‌లైన్ కోర్సు ప్రారంభించామన్నారు. ప్రస్తుతం భౌతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 3700 పాఠశాలలను కవర్ చేశామన్నారు. ఈ ప్రోగ్రామ్ కోసం యునిసెఫ్ తో కలిశామన్నారు. ఈ ప్రోగ్రామ్ చేస్తున్న పిల్లలకు యునిసెఫ్ నుంచి సర్టిఫికేట్ పొందుతారని పేర్కొన్నారు. భారతదేశంలోని అన్ని పాఠశాలల పాఠ్యాంశాల్లో ఈ కార్యక్రమాన్ని తప్పనిసరి చేయడమే మా లక్ష్యమన్నారు. వీరిలో సుమారు 18,500 మంది ఎఫ్ వో జీ ఎస్ ఐలో 5800 మంది గైనకాలజిస్టులు, 6000 మంది ఉపాధ్యాయులు మాస్టర్ ట్రైనర్‌లుగా శిక్షణ పొందారన్నారు. వీరు దేశవ్యాప్తంగా పిల్లలకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు మూడు లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉన్నారన్నారు. ధీర ద్వారా లింగ తటస్థ సమాజం కోసం కృషి చేస్తున్నామన్నారు. షీ టీమ్స్, నేషన్ అల్ కమిషన్ ఆఫ్ ఉమెన్‌తో కూడా భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. మహిళలపై హింస అనేది అత్యంత అవమానకరమైన మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. ఇది దాదాపు 38 శాతం మంది భారతీయ మహిళలపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక దత్ మాట్లాడుతూ గృహ హింసను అరికట్టడానికి యువతరానికి అవగాహన కల్పించడం ద్వారా ప్రొఫెసర్ ఎస్ శాంత కుమారి, ఎఫ్ వో జీ ఎస్ ఐ అద్భుతమైన పని చేస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా వీ హబ్ సీఈవో దీప్తి రావుల మాట్లాడుతూ హింస గురించి మాట్లాడే వ్యక్తులను రక్షించే యంత్రాంగాన్ని కలిగి ఉన్నామని, ఈ అవగాహన, పిలుపు ఒక్కటే చాలదన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వేధింపులు తగదన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కార్పొరేట్ లాయర్ డాక్టర్ ధరణికోట సుయోధన్ మాట్లాడుతూ హింసపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ధీర చాలా కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్‌లో మహిళలపై 13 వేల అఘాయిత్యాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అనీ–బీట్రైస్ కిహారా, కెన్యా, ప్రెసిడెంట్, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అబ్స్టెట్రిషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్ (ఎఫ్ ఐ జీ వో), ఎఫ్ వో జీ ఎస్ ఐ ప్రెసిడెంట్ డాక్టర్ జయదీప్ ట్యాంక్, సెక్రటరీ జనరల్ డాక్టర్ మాధురీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్కిస్ బానో కేసు తీర్పు హర్షణీయం

- స్వాగతించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** బిల్కిస్ బానో కేసు దోషుల ముందస్తు విడుదలను రద్దు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్వాగతించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్'లో స్పందించారు. మహిళల పట్ల నిబద్ధత విషయంలో సుప్రీంకోర్టు తీర్పు బలమైన సందేశాన్ని ఇస్తోందని తెలిపారు. ఇలాంటి ప్రతి తీర్పు మహిళలకు అండగా నిలుస్తుందనడానికి ఉదాహరణ అని అభిప్రాయపడ్డారు. న్యాయం గెలిచిందని స్పష్టం చేశారు. బిల్కిస్ బానో దోషులను ముందస్తు విడుదల విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు సరికాదని, వాటిని రద్దు చేయాలని కోరుతూ గతేడాది మే నెలలో అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిన సంగతి తెలిసిందే.

## క్రికెట్ మొదటి క్వార్టర్ ఫైనల్స్ ఆటల పోటీలు




**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా.యస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తొమ్మిదవ ఎట్టం సదానంద్ క్రికెట్ టోర్నమెంట్ మొదటి క్వార్టర్ ఫైనల్స్ ఆట పోటీలు జింఖానా మైదానంలో జరిగాయి. గాంధీ ఆసుపత్రిపై జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్‌పై హైదరాబాద్ యూత్ ఫోర్స్, క్లాస్ ఫోర్ట్‌పై వక్ఫ్ బోర్డు, ఉస్మానియా కళాశాలపై ఆర్టీఏ, డీఈఓపై సిఆర్ఓ జట్లు విజయం సాధించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సభ్యులు వైదిక శాస్త్ర, శ్రీధర్ నాయుడు, ముఖిం ఖురేషి, మొహమ్మద్ వహీద్ ఆట పోటీలు నిర్వహించారు.

## అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం దుర్మార్గ చర్య

**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** అంగన్‌వాడీ సమ్మె 28వ రోజుకు చేరుకుందని,జగన్ సర్కార్ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకుండా ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్య అని చైతన్య మహిళా సంఘం కన్వీనర్ బి.జ్యోతి, కో–కన్వీనర్లు రాధా శ్రీదేవి అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వమని, ఎంప్లాయీస్‌గా గుర్తించమని మినీ అంగన్వాడీల కు ప్రమోషన్ కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారంగా ఇవ్వమని, పని భారం తగ్గించమని ఫేస్ యాప్ లు రద్దు చేయమని ఈ విధమైన న్యాయమైన డిమాండ్లతో వారు చేస్తున్న సమ్మెను నీ రుగార్చడం కోసం జగన్ ప్రభుత్వం వారికి జీవో నెంబర్ 2 ను ఇవ్వడం అనేది అమానుష చర్య అని అన్నారు. వారు అసలు దానికి అర్హులు కాదని ఈ జీవో 2 ను వెనక్కి తీసుకొని వారి న్యాయమైన డిమాండ్లను పరిశీలించి సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధిలో పాలుపంచుకుంటాం

- సీఎం రేవంత్‌రెడ్డితో హెచ్‌సీసీబీ చర్చలు



**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు హిందూస్తాన్ కోకో కోలా బెవరేజస్(హెచ్‌సీసీబీ) కంపెనీ ముందుకొచ్చింది. కంపెనీ ప్రతినిధి బృందం సోమవారం సెక్రెటేరియట్‌లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిని కలిసి సంప్రదింపులు జరిపింది. రాష్ట్రంలో ఇప్పటివరకు ఈ కంపెనీ దాదాపు రూ.3 వేల కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టింది. సిద్ధిపేట జిల్లాలోని బండ తిమ్మాపూర్‌లో ఈ కంపెనీ తలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. తెలంగాణ ప్రాంతంలో పెట్టుబడులతో పాటు సామాజిక అభివృద్ధిలో తమ కంపెనీ భాగస్వామ్యమవుతుందని కంపెనీ ప్రతినిధి బృందం సీఎంతో చర్చలు జరిపింది. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని ముఖ్యమంత్రి వారికి భరోసా ఇచ్చారు. హిందుస్తాన్ కోకో కోలా బెవరేజస్ (హెచ్‌సీసీబీ) పబ్లిక్ అఫైర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శని, కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

# నాణ్యాత ప్రమాణాలు పాటించని హోటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్, జనవరి 08 (జనంసాక్షి) :** నాణ్యాత ప్రమాణాలు పాటించని హెూటళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు అధికారులు దృష్టిసారించాలని ఆదేశించారు. సోమవారం సాయంత్రం అడిషనల్ కమిషనర్ హెల్త్ స్నేహ శబరీష్, ఫుడ్ సేఫ్టీ అధికారులు, కార్పొరేటర్ల తో మేయర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు ఆయా సర్కిళ్లలోని రెస్టారెంట్ లు, హెూటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ల పై క్రమం తప్పకుండా తనిఖీలు చేసి శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షిస్తున్న నేపథ్యంలో ఆయా హెూటళ్లపై నిర్దేశించిన ప్రమాణాలు పాటించని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హెూటళ్లు, రెస్టారెంట్ లలో కిచెన్ పరిశుభ్రంగా ఉండేలా, అందులో వాడే పదార్థాలు నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవలన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ద్వారా కల్తీ ఆహారం పై క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కల్తీ ఆహారం పై ఫిర్యాదు అందిన వెంటనే పరీక్షించి సంబంధిత సంస్థను మూసివేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు ఈ.వి.డి.ఎం విభాగం సహకారంతో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ సహాయ సంచాలకులుబాలాజీ, నర్సింహా రెడ్డి కార్పొరేటర్లు సి.వి.రెడ్డి, శ్రవణ్, రాజశేఖర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్, పద్మ వెంకట్ రెడ్డి ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో మిషన్ భగీరథ కార్మికుడు మృతి

- జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యం
- ఎన్సిసి అధికారుల పర్యవేక్షణ లోపం



**పాలకుర్తి, జనవరి 08 (జనంసాక్షి) :** విద్యుద్ఘాతంతో మిషన్ భగీరథ కార్మికుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కోతులాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికులతో పాటు మిషన్ భగీరథ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కోతుల బాధలో మిషన్ భగీరథ ప్రధాన పైపులైను లీకేజీ కావడంతో ప్రధాన పైపులైను మరమ్మతుల కోసం పనిచేస్తున్న స్టేషన్ఘన్పూర్ మండలంలోని ఎన్సిసి బృందం జెసిబి సహాయంతో మరమ్మతు పనులు చేస్తున్నారని తెలిపారు. మరమ్మతులకు విద్యుత్ అవసరం ఉండగా విద్యుత్ శాఖ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ ఉపయోగించుకున్నారని తెలిపారు. ఎన్సిసి ప్రధాన పైపులైను లెవన్ కేవీ విద్యుత్ స్తంభానికి ప్రతి సమీపంలో ఉండటంతో జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యంతో బొక్కెన లెవెన్ కె.వి విద్యుత్ వైర్లకు తగలడంతో మిషన్ భగీరథ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతు పనులు ఎన్సిసి అధికారుల పర్యవేక్షణలో జరగాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందనే అనుమానాలు ఉన్నాయి. మిత్రుడు స్టేషన్ ఘన్పూర్ మండలంలోని వీదికొండ గ్రామానికి చెందిన సాంబరాజు అని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు సంతానమని అన్నారు. జన్మగీరథలో కూలీ పనులు చేస్తున్న సాంబరాజు జెసిబి ఆపరేటర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు గాలిలో కలిశాయని స్థానికులు కన్నీరు మున్నీరయ్యారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

# కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడాలి

- జర్నలిస్టుల వినతి



**చెన్నూరు, జనవరి 08 (జనం సాక్షి) :** పట్టణంలో కత్తెర సాల రోడ్డులో గల సర్వేనెంబర్ 863 లో 8 ఎకరాల ఐదు గంటల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని తహసిల్దార్ కార్యాలయం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం మరియు పట్టణ సిఐ కి జర్నలిస్టు మిత్రులు భూమిని కాపాడాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్ యూనియన్ నాయకులు అట్టెం మధునయ్య మాట్లాడుతూ గత పది పదిహేను సంవత్సరాల క్రితం 2014లో గ్రీవెన్స్ సెల్ లో 863 లోఎనిమిది ఎకరాల ఐదు గంటల భూమి ఉందని దానికి జర్నలిస్టు సంక్షేమం కొరకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించి అప్పటి అధికారులు ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది. అనివార్య కారణాలవల్ల కొంత జాప్యం జరిగినప్పటికీ తెలంగాణ ప్రభుత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు మిత్రులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని వాగ్దానాలను చేయడంతో అధికారులు ఇవ్వాలనో రేపు ఇస్తారేమో అని వేచి చూడడం జరిగింది. ఈ మధ్యకాలంలో ధరణి రావడం పట్టణాల్లో భూములకు రేట్లు పెరగడం హైవే రోడ్డుకు దగ్గరగా ఉన్న భూమి అని బడా నాయకులు కన్నేసి భూమిని ఆక్రమించాలని దురుద్దేశంతో కబ్జాకు పాల్పడుతున్నారు. ఇప్పుడున్న సంబంధిత అధికారులు కొందరు నాయకుల ఒత్తిళ్లకు కావచ్చు లేదా ప్రలోభాలకు గురై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కబ్జా తీరును చూస్తే అర్థమవుతుందని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ,ఇప్పుడు ఉన్న ప్రజా ప్రతినిధులు అధికారులు చోద్యం చూడకుండా ప్రభుత్వ భూమిని కాపాడి జర్నలిస్టులకు సంబంధించిన ఇండ్ల స్థలాల భూమిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 50 మంది జర్నలిస్టు మిత్రులు ఆయా పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన ప్రెస్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

## మీడియా పాయింట్లకు ఆర్థిక సాయం



**వరంగల్ బ్యూరో, జనవరి 08 (జనం సాక్షి) :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పరిధిలోని కాజీపేట, హసన్ పర్తి మీడియా పాయింట్ లకు ఆర్థిక సాయం అందజేసే కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. కాజీపేట మీడియా పాయింట్ అధ్యక్షుడు రాజేందర్ , ప్రధాన కార్యదర్శి రవికుమార్, హసన్ పర్తి మీడియా పాయింట్ అధ్యక్షుడు కిషోర్, ప్రధాన కార్యదర్శి బాబు కు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు కాజీపేట, హసన్ పర్తి మీడియా పాయింట్ ల నిర్వహణ కోసం నెలకు పదివేల ఆర్థిక సాయం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నుంచి ఇస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే మీడియా పాయింట్ లకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లు గోకారపు శ్యాం, అల్లం రాజేష్ వర్మ, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వలిశెట్టి సుధాకర్,ఈసీ మెంబర్లు, సంజీవ్ , దిలీప్ , దొమ్మటి శ్రీకాంత్, మంచాల రాజు, కాజీపేట మీడియాపాయింట్ అధ్యక్ష, కార్యదర్శులు రాజేందర్, రవి, హసన్ పర్తి మీడియా పాయింట్ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, కోశాధికారి రవీందర్ లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు 36వ హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్



**ఖైరతాబాద్, జనవరి 08 (జనం సాక్షి) :** ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు ప్రతి ఏటా జరిగే ఎన్టీఆర్ స్టేడియంలోనే ఈసారి కూడా ఉంటుందని, పుస్తక ప్రియులకు పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. సోమవారం బుక్ ఫెయిర్ ఆఫీస్ లో అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావే శంలో నూతన బుక్ ఫెయిర్ సెక్రటరీగా ఆర్ వాసు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా 36 వ హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ తేదీలను కార్యవర్గ సభ్యులు ఖరారు చేశారు. ఈ సమావేశం లో కోశాధికారి పి.రాజేశ్వరరావు, మాజీ కార్యదర్శి శృతికాంత్ భారతి, ఉపాధ్యక్షులు నారాయణ రెడ్డి, కోయ చంద్రమోహన్ లు, సహాయ కార్యదర్శి శోభన్ బాబు, జనార్ధన్ గుప్తా, కవి యాకూబ్, శ్రీకాంత్, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు ఎస్ఐ నవీన్ సస్పెన్షన్



**వరంగల్ ఈస్ట్, జనవరి 08 (జనం సాక్షి) :** గంజాయి కేసులో ఎన్‌డిపిఎస్ గైడ్ లైన్స్ అనుసరించి దర్యాప్తు చేపట్టకుండా విధుల్లో అలసత్వం ప్రదర్శించినందుకు ఐనవోలు ఎస్ఐ వి.నవీన్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం విఆర్‌లో వున్న జి.అనిల్ కుమార్‌ను ఐనవోలు నూతన ఎస్ఐ నియమిస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు

## ఇథనాల్ ఆందోళన రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- మాజీమంత్రి అల్లోల కరణ్‌రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జనవరి 8 (జనంసాక్షి) :** దిలావర్‌పూర్–గుండంపల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ పరిశ్రమను రద్దు కోరుతూ చేపట్టిన రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని బిఆరెస్ నాయకులు మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పచ్చని పంట పొలాల మధ్య ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని ఆరోపించారు. పరిశ్రమ ఏర్పాటుకు ముందు మాతోగాని రైతులతో కానీ కేంద్ర ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్చ జరుపలేదని అన్నారు.ఎన్నికలకు ముందే రైతులు ఆందోళన చేస్తున్నపుడు వారికి మద్దతు తెలిపమని తెలియజేశారు. ఈపరిశ్రమ ఏర్పాటుకు స్థలం ఇప్పించింది బిజెపి నాయకులు ఎమ్మెల్యే మహేశ్వరెడ్డి అనుచరులేనని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడేమో దొంగ నాటకాలు ఆడుతూ రైతులను బీజేపీ నాయకులు రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు వ్యతిరేకంగా నిర్మాణం చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీ ని వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రైతుల పక్షాన నిలబడి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈసమావేశంలో బిఅరెస్ నాయకులు సుభాష్ రావు,శ్రీనివాస్,నల్ల వెంకట్రామిరెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ చేసే విధానాన్ని అదనపు కలెక్టర్ పి.శ్రీజ




**ములుగు ప్రతినిధి, జనవరి 08 (జనం సాక్షి):** సోమవారం రోజున అభయహస్తం (ప్రజా పాలన) దరఖాస్తులను కంప్యూటర్ లో నమోదు విధానాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ వెంకటపూర్ మండలం (ఎంపిడీ ఆఫీస్, తహాశీల్దార్ ఆఫీస్) అదే విధంగా ములుగు (మోడల్ స్కూల్, బండరుపల్లి, తహాశీల్దార్ ఆఫీస్)లో ప్రజాపాలన డేటా ఎంట్రీని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అధికారులకు, డేటా ఆపరేటర్స్ పలు సూచనలు ఇచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09 జనవరి 2024

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ పై భరోసా ఉంచారు. 64 స్థానాల్లో విజయతీరాలకు చేర్చారు. ఇదే జోష్ లో కాంగ్రెస్ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నది. 17 లోక్ సభ స్థానాల్లో నుంచి 10-15 చోట్ల విజయకేతనం ఎగరేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నది. దీంతో ఆ పార్టీ టికెట్లకు ఫుల్ డిమాండ్ ఏర్పడింది. కాంగ్రెస్ నుంచి బరిలో ఉంటే విజయం వరించినట్టేననే భావన చాలా మంది లీడర్లలో ఏర్పడింది. మరోవైపు ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలోనూ ఇదే పరిస్థితి ఉన్నది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 'ప్రయారిటీస్' వేరువేరుగా ఉంటాయని 'చరిత్ర' చెబుతున్నది. 'అధికార' భావనలో లోక్ సభ ఎన్నికలను లైట్ తీసుకుంటే మొదటికే మోసం జరిగే ప్రమాదమున్నది.

# పార్లమెంట్ ఎన్నికల్లో 'ప్రయారిటీస్' వేరువేరు



తెలంగాణలో 2018లో అసెంబ్లీ ఎన్నికలు జరగగా, ఆరు నెలల గ్యాప్ తర్వాత 2019 లో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 స్థానాలు దక్కించుకొని అధికారాన్ని చేజిక్కించుకుంది. సీట్ల పరంగా కాంగ్రెస్ రెండు, ఎంఐఎం మూడో స్థానంలో నిలవగా, కేవలం ఒక్క స్థానంతో బీజేపీ నాలుగో స్థానానికి పరిమితమైంది. అయితే ఆరు నెలల తర్వాత 2019 మే జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 సీట్లలో టీఆర్ఎస్ 9 స్థానాలను మాత్రమే సాధించగలిగింది. బీజేపీ 4, కాంగ్రెస్ 3, ఎంఐఎం ఒక స్థానంలో గెలుపొందాయి. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అసలు బీజేపీ ఉందా లేదా అన్న తీరున ఉన్న పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల సమయానికి వచ్చే సరికి రెండో స్థానంలో నిలిచింది.

### ఇతర రాష్ట్రాల్లోనూ..

2018లో తెలంగాణతోపాటు మరో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్, మిజోరం రాష్ట్రాల్లోనూ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ఏడాది, అంతకంటే తక్కువ సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. 2018లో మధ్యప్రదేశ్ లో 114 సీట్లు గెలిచి కాంగ్రెస్ అతిపెద్ద పార్టీగా నిలిచింది. అధికారాన్ని చేజిక్కించుకున్నా.. అంతర్గత కలహాలతో ఆ తర్వాత అధికారాన్ని రెండో స్థానంలో నిలిచిన బీజేపీకి అప్పగించాల్సి వచ్చింది. అయితే ఏడాది తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 29 స్థానాల్లో 28 స్థానాలను బీజేపీ చేజిక్కించుకుంది. రాజస్థాన్ లో 199 స్థానాలు ఉండగా, 99 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. బీజేపీ ఇక్కడ కూడా రెండో స్థానంతో సరిపెట్టుకుంది. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 25కి 25 పార్లమెంట్ స్థానాలు గెలిచి బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. ఛత్తీస్ గఢ్ లో 90 స్థానాలు ఉండగా, కాంగ్రెస్ 68 స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చింది. బీజేపీ 15 సీట్లతో సరిపెట్టుకుంది. అయితే ఏడాది తర్వాత మొత్తం 11 పార్లమెంట్ స్థానాల్లో 9ని చేజిక్కించుకుని బీజేపీ సత్తా చాటింది.

### సమాఖ్య ప్రజాస్వామ్యం

భారత ప్రజాస్వామ్యంలో సమాఖ్య స్ఫూర్తి ఎక్కువగా ఉంటుంది. కేంద్రం, రాష్ట్రాలు కలిసి పని చేస్తున్నా.. వారు పని చేసే విధానం వేరువేరుగా ఉంటుంది. అందుకే ప్రజలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు వేరువేరుగా స్పందిస్తారు. ఇది గణాంకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో ఏడింటికి ఏడు స్థానాల్లో విజయాన్ని సాధించి బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. అయితే ఏడాది తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాల్లో నుంచి 62 స్థానాలను ఆమ్ ఆద్మీ పార్టీ గెలిచి ప్రభంజనాన్ని సృష్టించింది. పార్లమెంట్ కు ఎవరిని ఎన్నుకోవాలి, అసెంబ్లీకి ఎవరిని పంపించాలనే దానిపై ఢిల్లీ ఓటరు పూర్తి స్పష్టతతో వ్యవహరించాడు. 2019లో ఒరిస్సా లో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలు ఒకే సారి జరిగాయి. అయితే పార్లమెంట్ కోసం బీజేపీని, అసెంబ్లీ కోసం బీజేడీని ప్రజలు ఎన్నుకున్నారు. ఈ గణాంకాలు చూస్తే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల సమయంలో ఓటర్ల వ్యవహార శైలి, స్పందించే తీరు వేరువేరుగా ఉంటుందని అర్థమవుతోంది.

### కాంగ్రెస్ కు 'ఖట్టా - మీఠా' సిచ్యుయేషన్

కర్ణాటక, తెలంగాణలో విజయంతో జోష్ మీదున్న కాంగ్రెస్.. 2023లో రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ లో అధికారాన్ని కోల్పోయింది. మధ్యప్రదేశ్ లోనూ చావు దెబ్బతిన్నది. వీటి నుంచి గుణపాఠాలు నేర్చుకోకపోతే.. కేంద్రంలో మళ్లీ ఓటమిని చవిచూసే అవకాశమున్నది. 2018-19లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలతోపాటు, 2020లో ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే.. ఏదైనా పార్టీ చిత్తశుద్ధితో కలిసి కష్టపడితే రాజకీయ పరిణామాలను పూర్తిగా మార్చేయొచ్చనేది స్పష్టమవుతోంది. దీంతో గెలిచిన చోట గర్వానికి పోకుండా.. ఓడిన చోట కుంగిపోకుండా.. ముందుకు సాగితేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశముంది.



ఫిరోజ్‌ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

# నేతల్లారా! నడిచి గ్రామాలు చూడండి!

**రాజకీయ నేతల్లారా! నడవండి, నడిచి దేశంలోని గ్రామాలు చూడండి! భారతదేశం ప్రజలు ఎట్ల బతుకుతున్నారో చూడండి! వైద్యం కోసం ఆదివాసీ గ్రామాల నుంచి వ్యాధి గ్రస్తులను, గర్భిణీ స్త్రీలను ఎలా వాగులు, వంకలు దాటుతు జనం వెళుతున్న, గోస పడుతున్న పరిస్థితిని చూడండి!అరికాళ్లకు గాయాలు కానివ్వండి, మోకాళ్ల చిప్పలు పగలనివ్వండి! అప్పుడు తెలుస్తుంది కోవిడ్ లో వలస కార్మికులు, అసంఘటీత కార్మికులు నడిచిన వేల కిలోమీటర్ల నొప్పులు, వేదనలు! పాదాల నుంచి కారిన రక్తం, పాదాల ముద్రలు హైవే రోడ్ల మీద కనిపించిన సందర్భం గురించి ఎవరికి ఎరుక? అందుకే లీడర్లు ఎందుకోసం అయినా ఒక సారి నడవాలి!**






భారత్ జోడో యాత్ర ద్వారా వేల కిలోమీటర్లు నడిచి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నేల మీది నిజం చవి చూసాడు,మరో సారి ఈ నెల 14 నుంచి మణిపూర్ నుంచి న్యాయ్ యాత్ర చేయనున్నాడు! .ఇంకా చాలా మంది నేతలకు విషయం తెలువాలి అంటే పాద యాత్ర చేయాలి అనే పరిస్థితి వచ్చింది. 80 కోట్ల మంది భారతీయులు ప్రభుత్వం ఇచ్చే 5 కేజీ ల ఉచిత రేషన్ మీద బతికే పరిస్థితి రావడానికి కారకులు ఎవరు? ఈ పాలకులు కాదా? దేశానికీ స్వతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటుతున్నా ఇంకా ఇలాంటి ఉచితాల కోసం అర్రులు చాచి నిలబడాలా? ఇంటికో ఉద్యోగం ఏది? కష్టపడి పని చేసి బతుకాలనీ ఉన్న,ఎలాంటి ఉపాధి లేని 45 కోట్ల మందికి పాలకులు ఇచ్చే సందేశం ఉచిత రేషనా! ఈ మెహర్బాని ఓట్లు,సీట్లు,అధికారం కోసమే కదా! వ్యవసాయం చేస్తూ ఈ దేశానికీ బుక్కెడు బువ్వ పెడుతున్న అన్నదాతల పరిస్థితి,అగ్రికల్చర్ ఎకనామీ పట్టదా? నోట్ ల రద్దు సభబే అని సుప్రీం కోర్టు సమర్ధించింది.. 58 మంది వేసిన పిటిషన్ లకు సంబందించిన తీర్పు ఇది.ఐదుగురు జడ్జిలలో ఒకరు భిన్న అభిప్రాయం వ్యక్తం చేసారు.దాదాపు నోట్ల రద్దు కరెక్ట్ కాదన్నారు.పీఎం నరేంద్ర మోడీ తొమ్మిదిన్నర ఏండ్ల పాలనలో పీఎం నరేంద్ర మోడీ కి మొత్తం అనుకూలమే! మరి రైతు చట్టాలను రద్దు చేయాలని 378 రోజులు రైతులు ఆందోళన చేయడం,750 మంది ఊపిరి కోల్పోవడం,అనంతరం పీఎం ఆ చట్టాలను తన తప్పు అంగీకరిస్తూ రద్దు చేయడం జరిగింది.పీఎం నిర్ణయం తప్పు అని తేలినట్లే కదా! నెహ్రు మొదలు ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ,అటల్ బీహారి వాజపేయ్,పీవీ నర్సింహా రావు,మన్మోహన్ సింగ్ చివరికి చాలా తక్కువ కాలం పీఎం గా ఉన్న చంద్రశేఖర్ కాలంలోనూ చాలా ఆరోపణలు వచ్చాయి,పార్లమెంట్ లో హంగామా జరిగిన దాఖలాలు ఉన్నాయి.కోర్టులకు కూడ వెళ్లగా ప్రభుత్వలకు కోర్టు లు హెచ్చరికలు,సూచనలు ఇచ్చిన,తప్పు బట్టిన దాఖలాలు ఉన్నాయి.కొందరికి శిక్షలు కూడ పడ్డాయి.64 కోట్ల బోఫర్స్, మారుతి, అంతులే కుంబకోణం,హర్షద్ మెహత,ఇండియన్ బ్యాంకు, యూరియా,జీప్,దూర్ సంచార్,తహల్ కా,పెట్రోల్ పంపు ల పంపిణి,2 జి,బొగ్గు బ్లాక్ల కేటాయింపు,మదుకోడా,హౌసింగ్,ఎస్ బ్యాంక్,కామన్ వెల్త్,ఇలా ఎన్నో కుంబకోణాలు తెర మీదికి వచ్చాయి.బోఫర్స్ వల్ల వీపీ సింగ్ కాంగ్రెస్ నుంచి బయటి కి వచ్చారు.అయన కాలం లోనూ ఆరోపణలు వచ్చాయి.కానీ ఇప్పుడు పీఎం నరేంద్ర మోడీ కాలంలో రాఫైల్,పెగసిస్ ఇలా ఏమి బయటకు వచ్చినా దానికి దేశం హితం,రక్షణ పేరుమీద, విపక్షాల గొంతును పార్లమెంట్ లో నొక్కివేయడం, బయట ప్రజా ఆందోళనల ను నిర్లక్ష్యం చేయడం,ఇప్పుడు యావత్ దేశం ఇబ్బంది పడిన నోట్ల రద్దు విషయం లో కూడ ప్రభుత్వం కు అనుకూల తీర్పు రావడం తో లీగల్ గా ఎవరు కూడ నోరు మెదపని పరిస్థితి వచ్చిందంటే అతిషయోక్తి కాదు.సర్కార్ దేశం సేవలోనే ఉంది అనే విధంగా సపోర్ట్ లభించింది.సర్కార్ నియామకాలు సర్కార్ చేయడం వల్ల,అంతా వారి చేతుల్లోనే ఉండడం వల్ల సెక్యూలరిజం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కు విలువ లేని పరిస్థితి ఉంది.రాజీవ్ గాంధీ పీఎం గా ఉన్నపుడు 400 దాకా ఎంపి లు కాంగ్రెస్ కు ఉండేవారు,అయినా పార్లమెంట్ లో బయట ఇంతగా ఒత్తిళ్ళు లేవు,పార్లమెంట్ లో,బయట మాట్లాడే అవకాశం ఉండేది.ఇప్పుడు 303 సీట్లు వచ్చాయి.80 కోట్ల మంది ఓటర్లలో 23 కోట్ల మంది ఓట్లు వేసారు.57 కోట్ల మంది బీజేపీ కి ఓటు వేయలేదు.ఇదే వాస్తవం,నిజం,ఏం జరుగుతుందో ఇప్పటికైనా అభిప్రాయం ఒక్కటే అయినా విడి విడి గా దేశం హితం మాట్లాడే విపక్షాలు ఇండియా కూటమి పేరిట ఒక్కటి అయ్యాయి.సంతోషం!అయితే ఇంకా దేశ ప్రజలకు అనుమానాలు రాకుండా మేము ఒక్కటి అయిపోయాము అని రుజువు చేయాలి.ఈ దేశం లో ప్రజాస్వామ్యం ను కాపాడాలి. కులం, మతం పేరు మీద దేశం లో తమ అధికారం ను నిలుపుకోవడం కోసం హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి రాజకీయాలు చేస్తున్న వారికి ఇప్పటికైనా ఒక్కటి అయి బుద్ది చెప్పాలి.అవాజ్ దో ఇండియా ఏక్ హై!.అందుకే ప్రారంభం లో నేను చెప్పాను. కొంత అరికాళ్ళకు నొప్పులు, గాయాలు రానివ్వండి! మోకాళ్ళ చిప్పలు పగల నివ్వండి అప్పుడు గాని ఈ దేశం నేల మీద పీడిత, తాడిత ప్రజల మనోభావాలు, అసమాన తలు, అధిక ధరలు, నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు తెలియవు! ఛలో కార్ల నుంచి ఇప్పటిదాకా నేల మీద దిగని నేతలు దిగి చూడండి! పార్లమెంట్ ఎన్నికలు వచేస్తున్నాయి. ఇప్పుడన్నా ఎంపీలు గా ఉన్న వాళ్ళు,పార్లమెంట్ ఎన్నికల్లో అయినా ఎంపీ లు గా మీరు ఒల్లక్కలకు తీసుకున్న మీ దత్తత గ్రామాలు ఎట్ల ఉన్నవో చూడండి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# బిల్కిస్ గెలిచింది! ప్రభుత్వం ఓడింది!




సుప్రీం కోర్ట్ బిల్కిస్ బాను ను శిక్ష పూర్తి కాకుండానే ముందు గా క్షమా బిక్ష ఇచ్చి విడుదల చేసిన 11 మందిని వెంటనే జైలుకు పంపాలని తీర్పు నిచ్చి గెలిపించింది. బిల్కిస్ తన న్యాయ పోరాటంలో విజయం సాధించింది.గుజరాత్ సర్కార్ కు కోర్ట్ చాలా పెద్ద షాక్ ఇచ్చింది అని పేర్కొనవచ్చు.2002 గుజరాత్ అల్లర్లలో బిల్కిస్ బాను పై అత్యాచారం చేయడమే కాకుండా, ఒక పసిపిల్ల సహా ఆమె కుటుంబ సభ్యుల హత్య కేసులో యావజ్జీవ కారాగారం అనుభవిస్తున్న 11 మంది నేరస్తులను, ప్రభుత్వం శిక్ష పూర్తి కాకుండానే విడుదల చేసింది. తనకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేసింది. బిల్కిస్ ఈ మేరకు న్యాయం కోరుతూ సుప్రీం కోర్ట్ ను ఆశ్రయించడం తో, కోర్ట్ ఇప్పుడు వారిని తిరిగి జైలుకు పంపాలని తీర్పు చెప్పడం తో,అన్యాయపు ప్రభుత్వం, పాలకులు ఉన్నప్పటికీ, న్యాయం వైపు తీర్పు చెప్పే కోర్ట్ ఉందని ఈ తీర్పు తో సుప్రీం కోర్ట్ నిరూపించింది. ఇది నిజంగా దేశంలో న్యాయం వైపు నిలబడిన వారికి కొంత ఊరట గా, వారి ఆత్మ స్థైర్యం పెంచేదిగా పేర్కొనవచ్చు! దేశంలో బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం లలో అయినా, కేంద్రం లో అయినా మహిళల వైపు నిలబడి మాట్లాడే వారు లేరు, మణిపూర్ లో యువతులను నగ్నంగా ఊరేగించిన, అత్యాచారం సంఘటన పై ప్రభుత్వం లో ఎలాంటి స్పందన వచ్చిందో, అదికూడా విపక్షాలకు ప్రభుత్వం మీద అవిశ్వాసం పెడితే తప్ప పార్లమెంట్ లో రెండు ముక్కలు పీఎం నరేంద్ర మోడీ మాట్లాడిన విషయం జగమంతా చూసింది. మణిపూర్ లో హింస ఇంకా ఆగలేదు. ఆరు నెలలు కావస్తున్న పీఎం అక్కడికి వెళ్ళ లేదు. ఉత్తర్ ప్రదేశ్ లో ముగ్గురు బీజేపీ ఐటి సెల్ నిర్వాహకులు ఒక యూనివర్సిటీ క్యాంపస్ లో యువతి పై అత్యాచారం చేయడం, ఆమెను వివస్త్ర ను చేసి వీడియో తీయడం లాంటి సంఘటన మీద పీఎం స్పందన లేదు. అంతకు ముందు ఒక దళిత యువతి పై అత్యాచారం, ఆ తర్వాత హత్య, ఆమె శవం కనీసం కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా పోలీసులు దహనం చేయడం, మొన్నటికి మొన్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ కుస్తీ పెహెల్వాన్ వాన్ బిడ్డ ల మీద లైంగిక వేధింపుల ఆరోపణలు, కుస్తీ బిడ్డలు తమకు ఇచ్చిన అవార్డు లను వాపసు చేయడం పై కూడ ఆయన నోరు తెరవలేదు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ పై బాధితులను కలిసి అండగా నిలబడ్డారు. స్మృతి ఇరానీ లాంటి మహిళా మంత్రులు మవునం వహిస్తారు. బిల్కిస్ బాను విషయంలో అయితే బీజేపీ నేతలు అవహేళన చేసే మాటలు మాట్లాడుతారు. క్షమా బిక్ష మీద వచ్చిన వారికి సన్మానాలు చేస్తారు. బీజేపీ ఎమ్మెల్యే లు వేదికలు ఎక్కించి వారితో ఉపన్యాసాలు ఇప్పిస్తారు. వారికి మంగళ హరతులు పడతారు. నిజం చెప్పాలంటే మహిళల మీద బీజేపీ నేతలకు, ముఖ్యం గా పీఎం మోడీ కి ప్రేమ లేదు. బేటీ బచావో, బేటీ బడావో వట్టి మాట, వారి ప్రచార అస్త్రం మాత్రమే, ఓట్ల కోసం ఆడబిడ్డ లను మభ్యపెట్టే ముచ్చట మాత్రమే అని తేలిపోయింది!

- ఎండి.మునీర్, సీనియర్ జర్నలిస్టు,
విశ్లేషకులు,9951865223,

# దీపం రెక్క

ఓరిమి, ఓటమి
ఒక్కటి కాదు
కాలాన్ని నిందించకు
కువకువలాపిందని
పాలపిట్టను పరిహసించకు
అవసరాలు, అనివార్యాలను
మించిన గొప్ప అనుభవముందా?
అందరిముందూ, అన్నిసార్లూ
అన్నీ విప్పి చూపలేం
గుండె గర్భంలో
బుల్లి ఫిరంగిని పెంచుకుంటూ
కిటికీ మూయడం ఒక వ్యూహమే
ష్... గప్చుప్
వెన్నెల రాత్రుల పంచనామా
ఇప్పుడే మొదలయ్యింది
మరిన్ని నెలవంకల్ని కనే తీరాలి
నిజానికి పురుటి నొప్పులు
అందరికీ ఉంటాయి
మనుషుల్ని కొందరే కంటారు
విశ్వం చీకటిని చీల్చుకుంటూ
లంగరు వేయని నావలా
కిరణం ప్రయాణిస్తుంది
వీరుడికి వెనకడుగు వుంటుందా?
పిచ్చివాడా!
భయం, చావు వేర్వేరు కావు
పులుల గుంపులో చిక్కిన జింకలు
శవాల్లానే నటిస్తాయి
వీలు చూసి కొమ్ములూ విసుర్తాయి
పులి గాయపడిందో లేదో చెప్పు
పిండికొద్దీ రొట్టె
కసి కొద్దీ కవిత్వం
అలారం మోగుతోంది
నిస్పృహల దుప్పటి తీసి చూడు
ఉదయం జాడ లేదని
మళ్ళీ కునుకు తీయకు
మిణుకు మిణుకు మంటున్న
దీపం రెక్కలవిగో!
ఎవరి కోసమో
ఎదురు చూస్తున్నట్టున్నావ్
నీ వెంటే ప్రపంచం
ఇక పద..!



కరీముల్లా కవిత్వం

# యూట్యూబ్ చానల్స్ డిజిటల్ జర్నలిజం

**వార్త ఈ మాట వినగానే, రోజు ఎంతో మంది ప్రజలు నిత్యం లేవగానే చేసే పని వార్తలు చూడటం,ఎక్కడా, ఎప్పుడు, ఏమి జరిగిందో, అని తెలుసుకోవటం చాలా మందికి ఉన్న వ్యసనం, ఉంటుంది అని చెప్పవచ్చు, కొంత మంది ప్రజలు కు పేపర్ చదవకుండా వార్తలు చూడకుండా రోజూ గడవదు మరీ, సామాన్యుడి నుండి ప్రధాన మంత్రి వరకు జరిగే పని వార్తలు చూడటం వాటి ప్రభావం ఎక్కువగా ఎలా ఉంటుందో చూద్దాం**



**ప్రింట్ మీడియా :** ప్రధానంగా ఒక వార్త రావటానికి గతంలో చాలా వ్యయ ప్రయాస మధ్య ఉండేది, విలేకరులు వార్త సేకరణ లో చాలా నిమగ్నం అయి పని చేసే వారు, ఎనభై తొంబై దశకం లో వార్త ప్రచురణ అయితే చాలా ప్రభావం పడేది, అలా దమ్మున్న వార్తలు పేపర్లో రాసేవారు, అది క్రమేణా వస్తున్న క్రమంలో టెలివిజన్ వచ్చి సులభతరం అయింది, అలా సంఘటన జరిగితే వెంటనే ప్రసారం చేసే శాటిలైట్ విధానం వల్ల ప్రజలకు అందుబాటులో ఉంది, కానీ ప్రింట్ మీడియా ప్రధాన్యత తగ్గుతూ వస్తోంది, కానీ ప్రింట్ పౌర పాత్రికేయులు జీవన మనుగడ సాగటం చాలా ఇబ్బందిగానే తయారయ్యింది, ఎది ఏమైనా జర్నలిజం లో రోజూ రోజూ నూతన సాంకేతిక పరిజ్ఞానానికి డిజిటల్ యుగానికి తెర లేచింది అని చెప్పవచ్చు.

**సెల్ ఉంటే ఛానెల్:** టెలివిజన్ నుండి మనం ఇప్పుడు స్మార్ట్ ఫోన్ యుగానికి వచ్చాము నీ దగ్గర ఒక స్మార్ట్ ఫోన్ ఉంటే నువ్వు జర్నలిస్టు వే అన్న చందంగా తయారైంది, ఒక ఛానెల్ క్రియేట్ చేసి, రోజూ రెండు మూడు నిడివి గల వార్తలు పోస్ట్ చేస్తే, అది చాలా మందికి రీచ్ అయ్యేలా చేస్తుంది, చాలా మంది ప్రజలు దగ్గర ఫోన్ కనీస అవసరంగా నేడు ఉంది, యూట్యూబ్ వీడియోలు రెగ్యులర్గా చూసి వాళ్ళు చాలా ఎక్కువ అయ్యారు, అర చేతిలో ప్రపంచం అనే విధంగా ఉంది, మరీ ఛానల్ లో ఎది నిజం ఎది అబద్ధం అనేది తెలుసుకోవాలి, గుడ్డిగా ఫాలో అయ్యి పోస్టులు పెడితే నమ్మకూడదు, చాలా ఫేక్ ఛానల్ లు ఉన్నాయి, ఇటీవల కాలంలో ఈ చానల్స్ ల వల్ల తెరాసా ఓడిపోవడం కూడా ఒక కారణం అని,అవి చాలా ప్రభావం చూపించాయి అని కేటీఆర్ గారు స్వయంగా అన్నారు, అది మంచి అయిన చెడు అయిన యూట్యూబ్ చానెల్ ప్రభావం అధికంగా ఉంది అని చెప్పవచ్చు.

**పెరిగేది డిజిటల్ రంగమే:** వచ్చేది అంతా డిజిటల్ యుగమే అని చెప్పవచ్చు, ఇంకా అడ్వాన్స్ అయ్యే పరిస్థితి ఉంది, ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ ప్రపంచం లో చాలా ఛానెల్ లు డిజిటల్ పత్రికలు మొదలు అయ్యాయి, నిత్యం లేవగానే చేతిలో వార్తల ప్రపంచం కనబడుతున్నది, ప్రింట్ మీడియా టెలివిజన్ లు కు యూట్యూబ్ ఛానెల్స్ లా ప్రభావం బాగా చూపుతుంది అని చెప్పుకోవచ్చు, కాబట్టి ఒక రకంగా డిజిటల్ మంచిది అయిన చెడు అయిన నేడు సాంకేతిక యుగం లో వాటి ప్రభావం ఎక్కువగా ఉంటుంది అని చెప్పవచ్చు.



కిరణ్ ఫిషర్ అడ్వకేట్
7989381219

# మేధకు సవాల్

కొన్ని మదిలోకి రావు
కొన్ని యాదిలోకి రావు
పారేసుకుంది ఇంట్లోనో బైటనో
పోగొట్టుకుంది ఎక్కడో స్పృహకు రావు
రోజులు గడుస్తున్నా నెలలై నడుస్తున్నా
అంతే
ఆకాసం నుండి తోకచుక్క
తెగిపోయినట్టు
నా నుండి తెగిపోయింది
మేఘం నుండి నీటిచుక్క
రాలిపోయినట్టు
నా నుండి రాలిపోయింది
కొన్ని స్మృతికి రావు
కొన్ని గుర్తుకి రావు
మెదడు ఉతికి ఆరేసినా పేజీలు
తిరిగేసినా
ఫలితాలు రావు
పరిస్థితులు అనుకూలమై పరిమళాలు
తే (రా)వు
ఇష్టంగానో కష్టంగానో క్షణాలు
దొర్లిస్తున్నా
అన్నీ మర్చిపోగలమా !
అన్నీ విడ్చిరాగలమా !
ఈజీచైర్లో కూర్చొని కళ్ళు మూస్తే
రైళ్లు పరుగెత్తాలి
సినిమా రీళ్లుగా కదలాలి
యెంత గింజుకున్నా యెంత
చించుకున్నా
మేధకు సవాలైంది
క్యాలెండర్ ని వెనిక్కి తిప్పలేం
కాలాన్ని రివైండ్ చేయలేం
నిఘానేత్రాలు సీసీ కెమెరాలు గతానికి
లేనేలేవు
నిన్న పూసి రాలిన పూల శిధిలాలేవి !
వర్తమానం మీద శ్రద్ధాసక్తులు
కనబరుస్తూ
పరిచయం లేని రేపటి ప్రపంచం లోకి
అడుగులు మోస్తూ

కోటం చంద్రశేఖర్

# కవిత వనిత

దివిలో తార ఇలను ఏలడానికి వాలిన
రాణిలా..
జాజులు సన్నగా సిగలో విరిసిన వనితకి...
సంపెంగ సువాసనల తన మేని
సొగసులకు..
కుదురుగా ఉండని కురుల కుడిఎడమల
నిలవని సిగ పువ్వుకి..
ఇష్టంగా మోస్తూ తళుక్కుమనే చెవి
కమ్మలకు
రంగవల్లిక రంగులన్ని కలగలిపిచేసిన కర
గాజులకి...
మెత్తని ఒత్తైన పొందిక కట్టు బొట్టు
కలబోసిన ఇంతికి..
పాద ముద్రలతో తనివితీరా తరించిన పాద
రక్షలకి...
కీటకాలు సైతం నృత్య మైమరపు చేసే
గజ్జెల సవ్వడికి..
గాలికి గంధాన్ని అందించే చిరు
పలువరసదరహాసానికి..
తద్వారా ఉలితో చెక్కిన బుగ్గ సొట్టలకి...
రాముడి ధనస్సువంటి నొసలకు..
శివుడి శంఖం లాంటి మెడవంపుల్లో
నలుగుతున్న బంగారువన్నె గొలుసుకు....
మదగజం నడకలా సాగే ఒంపుల
ఒరవడికి..
సహజసుందర సుగుణ సుమధుర
సైకతశిల్పి సుమనికి...
నా లక్షణ రక్షణ అక్షర సూక్ష్మ కవిత
అంకితం.



చదువుల రాజేష్
9701070116

# జిందాబాద్

లంచం కల్తీ
రెండురాచపుండ్లు
పుండ్లకు మందవసరం
పుండ్లకు శస్త్రచికిత్స
అవసరం...
తర్జన భర్జనల మధ్య
ఇష్టానుసారంగా
రాచపుండ్లు
వర్ధిల్లు తునే ఉన్నాయి
చచ్చేదిజి
సామాన్య జనం...
మందే లేదా
మార్పే రాదా
జవాబు కాలమే చెబుతుంది
పోరాటం సాగుతునే
ఉంటుంది

రేడియమ్
9291527757

## ఉజ్వల యోజన పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలోని అర్హులందరికి ఉజ్వల యోజన పథకం కింద నూతన గ్యాస్ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు, గ్యాస్ ఏజెన్సీ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద కొత్త గ్యాస్ కనెక్షన్స్ కొరకు గ్యాస్ ఏజెన్సీల ద్వారా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. లబ్దిదారులు దరఖాస్తు వెంట ఆధార్ కార్డు, రేషన్‌కార్డు జతపర్చాలని తెలిపారు.జిల్లా స్థాయి ఉజ్వల కనెక్షన్ కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, నోడల్ ఆఫీసర్‌గా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చెందిన అంకుర్ అశోక్, సభ్యులుగా జిల్లా సివిల్ సప్లై అధికారి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ ప్రతినిధులు ఉంటారని తెలిపారు.గతంలో సూర్యాపేట జిల్లాలో ఉజ్వల పథకం కింద ఉచితంగా 56011 గ్యాస్ కనెక్షన్స్ ఇచ్చినట్లు తెలిపారు.ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద దేశంలో కొత్తగా 75 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు.అర్హులు ఉజ్వల పథకం కింద కొత్త గ్యాస్ కనెక్షన్ కొరకు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్ బాబు, డీటీ నాగలక్ష్మి, రాంరెడ్డి,రాజశేఖర్, విజయ శేఖర్, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన నాంపల్లి విద్యార్థులు

### మదర్స మెరాజున్ ఉలుమ్ ఎడ్యుకేషన్ సొసైటీ



**నాంపల్లి, జనవరి,08 (జనంసాక్షి):** మెమోరియల్ అఫ్ ఫ్రీడమ్ ఫైటర్స్ 16వ నేషనల్ లెవల్ అల్ స్టైల్ మర్షల్ ఆర్ట్స్ హైదరాబాదులోని షాద్ నగర్ లో నిర్వహించారు. ఈ మార్షల్ ఆర్ట్స్ లో ఎస్కే. మూతి ఉర్ ర్రెహ్మాన్, ఎండీ సల్లం గోల్డ్ మెడల్ సాధించారు.విజేతలుగా నిలిచిన వారికి గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈనెల 28 ఆదివారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్బీ నగర్ హైదరాబాదులో నిర్వహించబోయే రెండవ అంతర్జాతీయ స్థాయి కరాటే, కుంఫు, తైకాండో పోటీలకు నాంపల్లి ఎడ్యుకేషన్ సొసైటీ విద్యార్థులు ఎంపికైనట్లు సొసైటీ వ్యవస్థాపకులు ఎస్కే షంషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్నేషనల్ పోటీలు వరల్డ్ నాకయామ షూటోకాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ సి.అమర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ అంతర్జాతీయ స్థాయి కరాటే కుంగఫు తైకండో పోటీలకు అండర్ 12 ఇయర్స్ విభాగంలో షేక్. ముతి ఉర్ ర్రెహ్మాన్, షోబె నాజెరా , మదర్సా మేరాజుల్, ఉలూమ్ మొహమ్మద్ ,సల్లం షోబే హిబ్జ్ దర్జా దుంవం మదర్సా మేరాజుల్ ఉలుమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి విద్యార్థులు ఎంపికయ్యారు. మదర్సా మె రాజున్ ఉలుమ్ ఎడ్యుకేషన్ సొసైటీ నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు కరాటే మల్లీ కార్జున్ గౌడ్ వైస్ చైర్మన్ టోర్నమెంట్ కమిషన్ తెలిపారు.

## ప్రజాపాలన పోర్టల్ లో నమోదు ప్రక్రియ

**ఖమ్మంటౌన్, జనవరి8 (జనంసాక్షి):** ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను, ప్రజాపాలన పోర్టల్ లో నమోదు ప్రక్రియను ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, నిర్ణీత సమయంలోగా పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రత్యేక అధికారులతో డాటా నమోదుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం క్రింద జిల్లా వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరణ చేశామన్నారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో 378788 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల్లో 109764 దరఖాస్తులు, మొత్తంగా 488316 దరఖాస్తులు వచ్చాయన్నారు. జిల్లాలో 40 ప్రాంతాల్లో 1310 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించి, డాటా ఎంట్రీ ప్రక్రియ జనవరి 5 నుండి ప్రారంభించి, ఈ నెల 12లోగా పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. సోమవారం వరకు సుమారు 2 లక్షల డాటా ఎంట్రీ పూర్తయినట్లు ఆయన అన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు, వారికి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీ కార్యదర్శులు డాటా ఎంట్రీ ప్రదేశంలో ఉండి, ప్రక్రియ కు సహకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు డాటా ఎంట్రీని సూపర్ చెక్ చేసి, ప్రక్రియ ను తనిఖీ చేయాలన్నారు. డాటా ఎంట్రీ ఎలాంటి తప్పులు లేకుండా, వంద శాతం ఎర్రర్ ఫ్రీ గా ఉండేట్లు దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, ఆర్డీవోలు జి. గణేష్, అశోక్ చక్రవర్తి, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలుకు దరఖాస్తుల సమాచార నమోదు వేగవంతంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



**నల్గొండ బ్యూరో, జనవరి 8 (జనంసాక్షి ):** ప్రజా పాలన కార్యక్రమం లో అభయ హస్తం గ్యారంటీ ల అమలుకు ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు. సోమవారం నల్గొండ పట్టణం రామ గిరి లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో నల్గొండ మున్సిపాలిటీ కి సంబంధించి ప్రజా పాలన లో ప్రజల నుండి అందిన అభయ హస్తం గ్యారంటీ ల దరఖాస్తుల డేటా ఎంట్రీని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పరిశీలించారు.డేటా ఎంట్రీ జనవరి 12 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మున్సిపల్ కమిషనర్ కంధుకూరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి

# సత్వర చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మంజిల్లా బ్యూరో,జనవరి8(జనంపాక్షి)** పరిష్కార స్వభావం కలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో పలు సమస్యలకు సంబంధించి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి తగు చర్యలకై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంకు చెందిన గుడిమెట్ల కన్యాకుమారికి సర్వేనెం.178/యులో 0.0650 ఎకరాలు మిస్సింగ్ సర్వేనెం.కు సంబంధించి, చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మార్కపూడి నాగేశ్వరరావుకు సర్వేనెం.237/అ/3,లో 0.37 గుంటలు, 237/6/4/2/2లో 0.0950 గుంటల సక్సేషన్‌కు సంబంధించి, కల్లూరు మండలం రఘునాథగూడెంకు చెందిన మారీదు సీతారామవమ్మకు సర్వేనెం.46/ఆ/2/2లో 0.19 గుంటల సక్సేషన్ సమస్యలను జిల్లా కలెక్టర్ సత్వరమే పరిష్కారం చూపి ఉత్తర్వు ప్రతులను జారీచేశారు. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంకు చెందిన రైతులు తమ చేలకు కరెంటు కనెక్షన్ ఇప్పించగలరని, 30 డిడిలు తీసి చెల్లింపులకు సిద్ధంగా ఉన్నామని తమకు కరెంటు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీరుకు సూచించారు. కల్లూరు మండలం నూతనకల్ శివారు హనుమతండాకు చెందిన బి.శ్రీదేవి తాను తన మరిది బానోతు జోశ్యగారి వద్ద 1 ఎకరము 10 కుంటల వరి పొలము, తన మరదలు ఇ.రలిజా వద్ద 12.1/2 కుంటలు కొనుగోలు చేయడం జరిగిందని, అట్టి భూమికి సంబంధించి తల్లాడ తహశీల్దారు కార్యాలయంలో సమర్పించడం జరిగినది. పట్టాదారు పాసుపుస్తకము జారీచేయబడలేదని, అట్టి భూమికి రైతుబంధు కూడా రావడం లేదని తనకు పట్టాదారు పుస్తకము, రైతుబంధు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారు ఆదేశించినారు. సత్తుపల్లి పట్టణంకు చెందిన చిత్తలూరి నరసింహారావు, కోటేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, ఒగ్గు భగవన్‌రెడ్డి, కె.సత్యనారాయణ, టి.చిట్టెమ్మలు సత్తుపల్లి మున్సిపాలిటీ పట్టణంలో మెయిన్‌రోడ్ ప్రక్కన ఉన్న వెంకటేశ్వర బార్ అండ్ రెస్టారెంట్ ప్రక్కన ఉన్న రోడ్‌కు మంజూరైన సిమెంటు రోడ్డును త్వరితగతిన పూర్తి చేయింగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్త సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం మల్లుపల్లి గ్రామంకు చెందిన రైతులు తాము ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వ్యవసాయ భూములు నీటి సదుపాయం లేక పంటలన్నీ ఎండిపోవడం జరుగుతుందని, పంటల సంరక్షణకు బోరు బావులు వేసుకోవడానికి అనుమతించ గలరని సమర్పించిన దరఖాస్తును ప్రభుత్వ నిబంధనలన మేరుకు తగు చర్య నిమిత్తం భద్రాచలం గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారికి సూచించారు. కూసుమంచికి చెందిన షేక్ గోరేమియా తాను హెూటల్ వ్యాపారం చేసుకొని జీవిస్తున్నానని తన హెూటల్ వద్దగల పెద్దమోరీ ద్వారా బస్టాండ్ నుండి వచ్చే మురుగునీటిని మోరీద్వారా వదలడం ద్వారా దుర్వాసనతో ఉండలేకపోవడం జరుగుతుందని అట్టి సమస్యను పరిశీలించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కూసుమంచి ఎంపిడిఓను ఆదేశించారు. ఖమ్మం నగరం ధంసలాపురం కొత్తకాలనీకి చెందిన సోమనబోయిన రజిత తాను డిగ్రీ చదువుకొని కంప్యూటర్ పిజిడిప్లోమా చేసియున్నానని తాను ఒంటరి మహిళనని తనకు మీసేవా కేంద్రంకు అనుమతి ఇప్పించగలరని, పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంకు చెందిన జోనెబోయిన అన్నపూర్ణ మీ సేవా కేంద్రంకు అనుమతించగలరని సమర్పించిన దరఖాస్తులను తగు చర్య నిమిత్తం ఈ డిస్ట్రిక్ మేనేజర్‌కు సూచించారు. గ్రీవెన్స్ డే"లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్, ఆర్‌డిఓ గణేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

- పగడాల నాగరాజు అతని బినామీ దారులపై కేసులు నమోదు చేయాలి
- ఇంటిపై సర్వహక్కులు కలిగిన మాకు ప్రభుత్వం న్యాయం చేయాలి
- విలేకరుల సమావేశంలో బాధితులు



**ఖమ్మంటౌన్ జనవరి 8 (జనంపాక్షి):** ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్, బోడెపూడి స్తూపం సమీపంలో 15-16-152 గల ఇంటి విషయంలో కోర్టు నుండి స్టేటస్కో ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని దౌర్జన్యంగా ఇంట్లో ఉంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గోలి భానుకుమార్ జిల్లా అధికారులను కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భానుకుమార్ మాట్లాడుతూ.. 1990లో గట్టయ్య సెంటర్లో 15-16-152 గల ఇంటిని మా అన్నయ్య గోలి విశ్వనాథం, అతని భార్య గ్రేసమ్మ కొనుక్కొని జూన్ 2,1990 న రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి పిల్లలు లేనందున తమ్ముడునైన నా కూతురు చైతన్యకు చెందినట్లుగా ఆ ఇంటిని వారు ఏప్రిల్ 6, 2015న వీలునామా రాశారు. అక్టోబర్ 17, 2015 అన్నయ్య విశ్వనాథం చనిపోయారు. విశ్వనాథం చనిపోక ముందే మూడు సంవత్సరాల క్రితమే మా వదిన గ్రేసమ్మ వదిలేసి వెళ్లిపోయి చిలకలూరిపేటలో ఉంటుంది. అన్నయ్య చనిపోయిన తరువాత ఆస్తికోసం వచ్చిన గ్రేసమ్మతో గొడవ జరిగితే, కోర్టు మాకు అనుకూలంగా స్టే ఆర్డర్ ఇచ్చింది. గ్రేసమ్మ చిలకలూరిపేటకు చెందిన తన మేనల్లుడు రేపాకుల రత్నరాజుతో వచ్చి అక్రమ పద్ధతిలో శ్రీహరిబాబు పేరుమీద ఆ ఇంటిని డమ్మీ రిజిస్ట్రేషన్ చేయించుకుని, మరలా దానిని ఖమ్మంకు చెందిన పగడాల నాగరాజుకు రూ. 36,20,000లకు అమ్మినట్టు వ్రాసుకున్నారు. నాగరాజు ఆ ఇంటిని అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఇంట్లో ఉంటున్న చైతన్యను బలవంతంగా గెంటేసి తన బినామీ ఎస్కే అబ్బాస్ ను ఆ ఇంట్లో కిరాయికి ఉంచుతున్నాడు. ఇట్టి విషయమై సిపి, కలెక్టర్, పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదు. పగడాల నాగరాజు అధికారులను తప్పుదోవ పట్టించి ఇంటిని ఆక్రమించుకునేందుకు అధికార పార్టీ అండదండలతో కుటిల రాజకీయాలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో అధికారుల దగ్గర నాగరాజు ఆటలు సాగవని తెలిసి ఈ నెల 4న ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మా ఇంటి వద్దకు వెళ్లితే దాడి చేసినట్లు మాపైనే కేసులు నమోదు చేయించారు. సదరు ఇంటిపై ఉన్న మా హక్కు పత్రాలను, కోర్టు ఆర్డర్లను పరిశీలించి మాకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకొని కోర్టు ఆర్డర్ ను ధిక్కరించి ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న పగడాల నాగరాజు, అతని బినామీ అబ్బాస్పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ నేత ముస్తాఫా పై ఉన్న రౌడీషీట్ ను హైకోర్టు కొట్టి వేయడం జరిగిందని, అయినా కూడా కొందరు వ్యక్తులు ముస్తఫాను రౌడీ షీటర్ అంటూ విమర్శించే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా రౌడీ షీటర్ అంటూ వ్యాఖ్యానిస్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వాడపల్లి వెంకటేశ్వరావు, నక్క సుమన్, యోహాన్, సుభాని, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా

# కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి 8 (జనంసాక్షి):** 2022-23 వానాకాలం, యాసంగి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయం నుంచి 2022-23 వానా కాలం, యాసంగి సీఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్ లైన్ నమోదు పై జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో కలిసి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. 2022-23 వానాకాలం, యాసంగి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ ధాన్యం కొనుగోలు గురించి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నిర్దేశిత గడువు జనవరి 31 లోగా సీఎంఆర్ రైస్ సరఫరా పూర్తయ్యేలా చూడాలని, రేషన్ రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్న వానాకాలం ధాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజాపాలన దరఖాస్తులు ఆన్ లైన్ లో నమోదు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ప్రతిరోజు నిర్దేశిత లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు సీఎంఆర్ రైస్ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, నిర్దేశిత సమయంలోగా జిల్లా నుంచి పెండింగ్ ఉన్న కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తవుతుందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం కింద వచ్చిన మొత్తం దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా ఆన్ లైన్ లో నమోదు చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మంమునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, డిపిఓ హరికిషన్, డిసిఓ విజయకుమారి, డిసిఎస్ఓ శ్రీలత, ఎడి అగ్రికల్చర్ సరిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హరిచందన దాసరి

### కలెక్టర్ కు స్వాగతం పలికిన ఎస్.పి.,అదనపు కలెక్టర్ లు, పలు శాఖల జిల్లా అధికారులు,ఉద్యోగులు..





**నల్గొండ బ్యూరో, జనవరి 8 (జనంసాక్షి):** నల్గొండ జిల్లా కలెక్టర్ గా హరిచందన దాసరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్ చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధి. కారికంగా బాధ్యతలు చేపట్టారు. కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఛాంబర్లో ఎస్.పి.చందన దీప్తి,ఇంచార్జి కలెక్టర్ గా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, అర్.డి. ఓ .లు,మున్సిపల్ కమిషనర్ లు,కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలెక్టర్ కు పూల బొకేలు అందించి సాదరంగా కలిశారు.



## సఫాయి కర్మచారీలకు సంక్షేమ పథకాలు

### జాతీయ కర్మచారీ కమిషన్ సభ్యులు డాక్టర్ పి పి దావా

**మిర్యాలగూడ, జనవరి 8(జనంసాక్షి):** మేహ్తర్ వృత్తి నుండి విముక్తి పొందిన సఫాయి కర్మచారిలకు పునరావసానికి కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వర్తింప జేయాల్సిన అవసరముందని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి. దావా అన్నారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మునిసిపాలటీలలో సఫాయి కర్మచారిల, మునిసిపల్ పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకునేందుకు మిర్యాలగూడ మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సఫాయి విముక్తి చట్టం 2022 కింద సఫాయి కర్మాచారిలకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలని అయితే ఏ మున్సిపాలిటీల్లో కర్మచారిల వివరాలు లేక పోవడం, పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని తెలియడం బాధాకరమనీ ఆయన అన్నారు. సఫాయి కర్మచారీలకు, పారిశుధ్య కార్మికుల గురించి అధికారులకు సరైన సమాచారం, వివరాలు తెలియకుండా ఉన్నారని కమిషన్ సభ్యుల దృష్టికి కర్మచారిల వివరాలు లేక పోవడం, పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని తెలియడం బాధాకరమనీ ఆయన అన్నారు. సఫాయి కార్మచారిలకు సాధారణ రుణాలు రూ.15లక్షల వరకు 10 సంవత్సరాలకు గాను 3 నుండి 6 శాతం వడ్డీ పై రుణ సదుపాయం, మహిళా అధికారిత యోజన కింద రూ.2లక్షలు 2 నుండి 5శాతం వడ్డీ, మహిళా సమృద్ధి యోజన కింద లక్ష రూపాయలు ఒక శాతం వడ్డీ, మైక్రో క్రెడిట్ ఫైనాన్స్ కింద లక్ష రూపాయలు, విద్యా రుణం కింద10 లక్షలు, విదేశీ చదువులకు 20 లక్షలు రుణం, గ్రీన్ బిజినెస్ కు 15లక్షల నుండి 50లక్షల రుణాలు ఇస్తున్నామని ఆయన అన్నారు. మునిసిపల్ కమిషనర్లు సంపూర్ణ సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్మచారిలకున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలనీ స్థానిక ఆర్డీఓ బి.చెన్నయ్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర సఫాయి కర్మచారీలకు, పారిశుధ్య కార్మికుల గురించి అధికారులకు సరైన సమాచారం, వివరాలు తెలియకుండా ఉన్నారని కమిషన్ సభ్యుల దృష్టికి రాష్ట్ర సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు అశోక్ రాథోడ్ తీసుకెళ్ళారు. ఎస్సి, అట్రాసిటీ కేసుల్ కింద బాధితులకు రూ.30 లక్షలు చెల్లించామని డిఎస్పి పి. వెంకటగిరి వివరించారు. సమావేశంలో నల్లగొండ జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్, కమిషన్ సలహాదారుడు గజెందర్, మిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్ మాట్లాడారు. నల్లగొండ మునిసిపాలిటి డిఇఇ, దేవరకొండ, హాలియా, నకిరేకల్, చండుర్, చిట్యాల, నందికొండ మునిసిపల్ కమిషనర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామీ పడి పూజ మహోత్సవం

### పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల

**మిర్యాలగూడ, జనవరి 8(జనంసాక్షి):** మిర్యాలగూడ నియోజకవర్గం దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్‌ఆర్, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఆడోతు శరత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కొండ్రపోలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శరత్ విగ్రహదాతగా ఉన్నారు. ప్రతి ఏటా అనవాయతిగా నిర్వహించే మహా పడిపూజ కార్యక్రమానికి శరత్, బిఎల్‌ఆర్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కేరళ సాంప్రదాయ పద్ధతుల్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండ్రపోల్ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో పత్తునాయక్ తండ మాజీ సర్పంచ్ ఆడోత్ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, మహేందర్, మట్టారెడ్డి, అడ్వకేట్ శ్రీధర్ గౌడ్, మణి, పాపయ్య, శ్రీనివాస్ రెడ్డి, పిచ్చయ్య, గిరి, రవీందర్ నాయక్, సైదా, రవినాయక్, కోటయ్య పాల్గొన్నారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీ గౌరవం, ప్రతిష్ట పెరిగింది

## సామాన్యుడి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా బిడ్డ కావడం మన అదృష్టం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీ గౌరవం , ప్రతిష్ట పెరిగిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లు అసోసియేషన్ భవనంలో జరిగిన టిఎస్ఆర్టిసి, ఐఎన్టియుసి, ఎస్డబ్ల్యూసి విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అతి సామాన్యుడి నుంచి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఎదిగిన వ్యక్తి మన పాలమూరు బిడ్డ ఎ రేవంత్ రెడ్డి కావడం పాలమూరు ప్రజల అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రి కి ప్రజాసమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకుడు అన్ని ప్రభుత్వ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్నా, వాటిని అన్నింటిని ఎదుర్కొని, ప్రజాక్షేత్రంలో ప్రజలను ఒప్పించి, మెప్పించి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రేవంత్ రెడ్డి పడిన శ్రమ చాలా గొప్పదని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ తానై పర్యటించి, ప్రజలు పడుతున్న




బాధలను, సమస్యలపైన పూర్తిగా అవగాహన పొందారని, ప్రతి వ్యక్తి కి న్యాయం చేయాలన్నదే ఆయన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. కాబట్టి న్యాయమైన, ధర్మమైన, సహజమైన ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, ఉద్యోగుల సంక్షేమం మాత్రమే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పనిచేస్తుందన్నారు. ఆర్టీసీ ప్రజల ఆస్తి అని, అలాంటి ఆస్తి ఆక్రమణకు గురైతే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఒప్పుకోదని, చూస్తూ ఊరుకోదని, అక్రమార్కుల భరతం పడతాడని స్పష్టం చేశారు. గతంలో దేశానికి తలమానికంగా ఉన్న ఆర్టీసీ ఎన్నో అవార్డులు రివార్డులు పొందిందని సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ గత పది సంవత్సరాలుగా ఆర్టీసీ అన్ని విధాలా ఆపదలో పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు వారి అవసరాలకు దాచుకున్న సొమ్ము ను కూడా కాజేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మీ అందరికీ సరియైన న్యాయం జరుగుతుందని, మీ సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, అసెంబ్లీ కోఆర్డినేటర్ బెక్కరి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జి.హర్షవర్ధన్, టి.రాజేంధర్ రెడ్డి, యం.సురేందర్ రెడ్డి, అమరేందర్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అహ్మద్, ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ డి.గోపాల్, సహాయ కార్యదర్శి సాయిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ విజయబాబు, జిల్లా బాధ్యులు రాములు, భాస్కర్, శ్రీను, సాయిబాబా, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ జాబితా సవరణ వెంటనే పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ మిట్టల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

ఓటర్ జాబితా సవరణల దరఖాస్తులు తక్షణం పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు.సోమవారం నర్వ మండల పోలింగ్ స్టేషన్ పరిశీలించారు. అలాగే యాంకి లోని పోలింగ్ స్టేషన్ పరిశీలించి ఫోటోలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి వాటిని యాప్‌లో నమోదుచేయాలన్నారు. అలాగే మక్తల్ మండల్ మంతంగోడ్ గ్రామం మరియు గొల్లపల్లిలో దరఖాస్తులు పరిశీలన. అనంతరం నర్వ మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈనెల 12 లోగా అన్ని దరఖాస్తు ఎంట్రీ పూర్తి చేయాలన్నారు.



## పేట ప్రజల సమస్యలు పట్టించుకోండి

### కలెక్టర్ సార్ ఆధార్ సెంటర్లు పెంచాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆధార్ సెంటర్లు చాలక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ ఇబ్బందులు తొలగించేందుకు వారి సమస్యలను పట్టించుకుని ఆధార్ సెంటర్లు పెంచాలని బిజెపి పట్టణ ప్రధాకార్యదర్శి అపిరెడ్డిపల్లి రాము కోరారు. మక్తల్ మాదిరిగానే జిల్లా కేంద్రంలో ఆధార్ సెంటర్లు పెంచాలని అన్నారు.నారాయణపేట పట్టణంలో కేవలం నాలుగు ఆధార్ సెంటర్లు మాత్రమే ఉన్నాయని దాంతో సేవలు అందక ప్రజలు దూర దూరం నుంచి వస్తూ లైన్లో నిలబడినా ఆధార్ సమస్యలు తీరక వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారని అన్నారు.ప్రజల ఇబ్బందులు గుర్తించి మక్తల్ లో పెంచినట్లు జిల్లా కేంద్రంలో ను ఆధార్ సెంటర్లు పెంచాలని కోరారు.

## అధికారులు సమయ పాలన పాటించాలి

### కలెక్టర్ శ్రీహర్ష

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

అధికారులు విధుల నిర్వహణలో సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం ప్రజావాణి సమావేశం హాల్లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసుల వివరాలు మూడు రోజుల్లోగా ఇవ్వాలన్నారు. ఆర్టిఐ కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిని కూడా మూడు రోజుల లోపల సమర్పించాలన్నారు.జనవరి నుండి వచ్చిన దరఖాస్తులు మూడు రోజులలో కలెక్టర్ కార్యాలయానికి నివేదిక పంపాలన్నారు. ప్రతి సోమవారం సబ్మిట్ చేయాలన్నారు. ప్రజావాణి పోర్టల్‌లో జనవరి నుండి వచ్చిన వాటిని ఆన్లైన్ చేయాలన్నారు. సిబ్బంది సకాలంలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ ప్రతిరోజు వేయాలని ప్రతి పది రోజులకు ఒకసారి సబ్మిట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపనకు సిద్దిలింగేశ్వర స్వామికి ఆహ్వానం

**మక్తల్ జనవరి 08 (జనం సాక్షి)**

అయోధ్యలో శ్రీరాముని విగ్రహప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమానికి మాగనూర్ మండలం నేరడగం పీఠాధిపతి పంచమ సిద్దలింగ మహాస్వామినీ శ్రీరామ తీర్థ ట్రస్ట్ ఆహ్వానించింది. స్వామీజీ కి ఆహ్వానం అందడంతో తెలంగాణ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పండరినాథ్ ఉపాధ్యక్షులు జగదీశ్వర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ పగుడాకుల బాలస్వామి, దుర్గావాయిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి, బిజెపి నాయకులు గంగాధర్ గౌడ్ లు స్వామి వారిని సోమవారం ఘనంగా సన్మానించారు. వారికి రాములవారి అక్షింతలు అందజేశారు. అనంతరం పంచమా సిద్ధ లింగ మహాస్వామి విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఉట్కూరు మండల అధ్యక్షులు రమేష్, విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, బిజెపి నాయకులు మల్లేష్, వినోద్, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన యువకులను అభినందించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జనవరి08( జనంసాక్షి)**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘన పురం, పెద్దమందడి, పెబ్బేరు వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరాల్లో యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. మొదటగా ఖిల్లా ఘనపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రార ంభించిన ఎమ్మెల్యే అనంతరం పెద్దమందడి మం డలం వెల్టూరు గ్రామంలోని ప్రభుత్వా సుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి యువకులకు ధృవపత్రాన్ని పంపిణీ చేశారు. అక్కడి



నుంచి పెబ్బేరు మండల కేంద్రంలో చేరుకున్న ఆయన పెబ్బేరు మండల కేంద్రంలోని ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శి ంచి రక్త దానం చేసిన యువకులను అభినందించి ధృవపత్రాన్ని అందించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఆయన రక్తదానం చేసిన యువకులతో కలిసి మాట్లాడారు.రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడంవల్ల మనిషికి రక్త శు ద్ధి జరుగుతోందని, రక్తదానం చేయడంవల్ల ఎటువంటి ఇబ్బంది లేదని ఆయన పేర్కొన్నారు. రక్తదానం చేయడం మరొకరి ప్రాణం కాపాడి నట్లేనని తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్ర మంలో ఆయా మండలాల నాయకులు కార్య కర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రజా వాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో జనవరి08( జనంసాక్షి)**

ప్రజా వాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐడిఓసి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పౌరుల నుండి వచ్చిన ప్రజావాణి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను పరిశీలించి కొన్నిన్నింటిని అక్కడే పరిష్కరించి మరికొన్నింటిని సంబంధిత జిల్లా అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతు అయా శాఖల్లో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 43 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీని అభినందించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

### ప్రజల సమస్యలను ఆలకించిన నిరంజన్ రెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి08 (జనంసాక్షి)**

వనపర్తి పట్టణ బి.అర్. యస్ కార్మిక విభాగం ఆటో యూనియన్ నూతన కమిటీని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అభినందించారు.నూతనంగా ఎన్ని కైన అధ్యక్షులు గంధం.రాజు ప్రధాన కార్యదర్శి గు ఋం శ్రీను మరియు సభ్యులను పూల బోకే ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఆటో కార్మికుల జీవితాలు అల్లకల్లోలం అయినా యని ఫ్రీ బస్సు ప్రయాణాన్ని స్వాగితిస్తునే అదే సమయంలో వీదినపడ్డ ఆటో కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకొని వారిని ఆదుకోవాలని అన్నారు.అలాగే పట్టణ ప్రజల వినతులను అడిగి తెలుసుకున్నారు. ఆటో యూనియన్ సంక్షేమం కోసం కృషి చేస్తున్న నిరంజన్ రెడ్డి ,రావుల చంద్రశేఖర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, పి.రమేష్ గౌడ్, వాకిటి.శ్రీదర్, ఆవుల రమేష్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, కంచె రవి, పి.మహేష్, జోహెబ్, ఆరీఫ్ ఆటో యూనియన్ నాయకులు యాదయ్యా, రాములు, సత్యం యాదవ్, గోపి, అనిల్, మన్యం, సమధ, రాజ్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

# నేరాలు నిర్మూలన, శాంతిభద్రతల పర్యవేక్షణ కొరకే నాకబంది ప్రోగ్రాంలో తనిఖీలు

### వనపర్తి డిఎస్పీ ఆనంద రెడ్డి

**వనపర్తి బ్యూరో జనవరి08 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ ఆదేశానుసారం వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది కార్యక్రమం ఆదివారం రాత్రి 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహించారు. నాకా బంది కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో నందు 23 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. 60 వాహనాలు ఎలాంటి పత్రాలు (డాక్యుమెంట్స్) లేని వాటిని సీజ్ చేయడం జరిగినది. 68 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాటిని సీజ్ చేయడం జరిగినదని మొత్తం 162 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగింది. 11 త్రిబుల్ రైడింగ్ వాహనాలకు ఫైన్ వేయడం జరిగిందని 66 ద్విచక్ర వాహనాలకు వితౌట్ హెల్మెట్ ఫైన్ వేయడం జరిగిందని వనపర్తి డిఎస్పీ ఆనంద రెడ్డి తెలిపారు. వనపర్తి డీస్పీ మాట్లాడుతూ అదుపులోకి తీసుకున్న వాహనాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఒరిజినల్ డాక్యుమెంట్స్ చూపించి తమ యొక్క వాహనాలను తీసుకువెళ్లాలని ఆదేశించారు. నేరాల నిర్మూలన కొరకే ప్రజల రక్షణ ప్రజల భద్రతాభావం కల్పించడం గురించి నకాబంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజల రక్షణ ప్రజలతో భావం కల్పించడం గురించి ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చే అవకాశం ఉంటుందని నాకాబంది విషయం ద్వారా తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని



సూచించారు డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని అన్నారు వాహనాల సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సర్టిఫికెట్లు కలిగి ఉండాలని అన్నారు. ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే 100 డైల్ ద్వారా గాని లేక స్థానిక పోలీసులకు తెలియజేయాలి. ఇలాంటి తనిఖీలు నిర్వహించడం వలన నేరాల రేటు తగ్గుతాయని ప్రజలు మరింత రక్షణ కల్పించవచ్చునని తెలిపారు.

# విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి..

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి టౌన్ జనవరి 08 జనం సాక్షి:**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యత వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదప డతాయని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి స్థానిక శాసనసభ్యులు చింతా ప్రభాకర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయుక్తమవుతాయన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే ఉద్దేశంతో జిల్లాస్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజు పుస్తకాలు చదవడమే కాకుండా, సబ్జెక్టుపై గ్రిప్ ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తితో ఆలోచిస్తే సబ్జెక్ట్ నాలెడ్జ పెరుగుతుందని, రాబోయే రోజుల్లో కొత్త కొత్త ఇన్నోవేషన్ రూపకల్పన జరగాలని ఆశించారు. సమస్యను విశ్లేషించే విధంగా చదివి ఆలోచించి కొత్త ఆవిష్కరణలకు రూప కల్పన చేయాలని హి తువు పలికారు. ఈ సందర్భంగా ఆమె తన చిన్ననాటి రోజులలో సైన్స్ ఫెయిర్‌లో చేసిన ఎగ్జిబిట్స్ గురించి గు ర్తు చేసుకున్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు సుమారు 800 నుండి 900 వరకు ఎగ్జిబిట్స్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొంటున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఎగ్జిబిట్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆయా ఎగ్జిబిట్స్ ను సందర్శించి, పరిశీలించారు. విద్యార్థులను ఆయా ఎగ్జిబిట్స్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు విద్యార్థులు సాంస్కృతిక




ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్,జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, స్కూల్ కరస్పాండెంట్ సల్ మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్, డిఇసిబి సెక్రెటరీ లింబాద్రి, ఎంఈఓ లు, నిర్వాహక కమిటీలు, మీడియా కోఆర్డినేటర్ జాకీర్ హుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లాలోని క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి, జిల్లాకు ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి క్రీడాకారులను కోరారు. దొడ్డలోని పల్లి, ఎర్ర సత్యం కాలనిలోని మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ క్రీడా మైదానంలో సోమ వారం టి.రాంచంద్రారెడ్డి యన్ ఆర్ఐ పెవీ లియన్ క్రీడాకారుల డ్రెస్సింగ్ రూమ్ , ఆఫీసు కార్యాలయం గదులను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే ప్రారంభించి ప్రసంగించారు. దేశానికి ప్రాతినిధ్యం వహించే స్థాయికి జిల్లా క్రీడాకా రులు ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు. మ హబూబ్ నగర్ వెనుకబడిన జిల్లా అయిన క్రీడ లలో మాత్రం వెనుకబడిన జిల్లా కాదని చెప్పా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయ కత్వంలో తెలంగాణ రాష్ట్ర క్రీడలకు అన్నివి ధాలా సహాయ సహకారాలు అందజేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎం అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, దేవరాజ్, మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉపా ధ్యక్షుడు పి.సురేష్ కార్యదర్శి యం.రాజశేఖర్, టి.రాజేంధర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ పాల్గొన్నారు.



## ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**వరంగల్ బ్యూరో, జనవరి 08 (జనంసాక్షి):**
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ఇతర శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన 60 దరఖాస్తులను స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి సమస్యలు పెండింగ్ లో ఉండకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మేన శ్రీను, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ హరిప్రసాద్, మైనింగ్ విభాగం ఏడి నర్సిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, మెప్మాపీడీబద్రునాయక్,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీజ

**ములుగు ప్రతినిధి,జనవరి08(జనం సాక్షి):**
సోమవారం ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను, అంగన్వాడి కేంద్రం ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టిక,వంటగది,స్టోర్ రూమ్ పరిశీలించారు.పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధ్యాయులను,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని కొన్ని వాష్ రూమ్స్,ఆర్ఓ వాటర్ ప్లాంట్ మరమ్మతులు చేయించాలని పాఠశాల విద్య అధికారి అదనపు కలెక్టర్ ను కోరారు.అనంతరం ములుగు మండలంలోని జీవాంతరాపల్లి ఆదర్శ పాఠశాలలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి వెంకట లక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు జనవరి 20 వరకు పొడిగింపు..

### జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ..

ములుగు ప్రతినిధి,జనవరి08(జనంసాక్షి):
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు జనవరి 20 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ డి. వేణు గోపాల్ తో కలసి పోస్టర్ ను ఆవిష్కరించారు.
2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ పాఠశాలల్లో 5వ తరగతిలో గురుకుల ప్రవేశాల కొరకు 2023-24 లో సంవత్సరంలో నాల్గవతరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు జనవరి 20 వరకు ఆన్లైన్లో 100 రూపాయలు రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న జరుగుతుందని, ఇతర వివరాలకు https://tgcet.cgg.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ములుగు ప్రతినిధి,జనవరి 08 (జనంసాక్షి):**
ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం పేపర్ ఫ్యాక్టరీ 2014లో కొన్ని కారణాలవల్ల మూతపడింది దానిని పునరుద్ధరణ చేయడానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాదులో ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పెంచడానికి మరియు ఉపాధిని కల్పించడానికి ములుగు జిల్లాలో బిల్ట్ ఫ్యాక్టరీ పారిశ్రామిక యూనిట్ల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తుంది. కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరి పునరుద్ధరణకు కి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సమావేశం లో మంత్రులు అనసూయ సీతక్క,కొండా సురేఖ, పీఆర్ఎల్సీ పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి,పరిశ్రమల శాఖ కార్యదర్శి, సీఎంఓ అధికారులు, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే

### ఎన్నికలవేళ జీవోలు చూపించి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

### ఏజెన్సీ ఇచ్చే కుట్టు మిషన్లను నీవేదో ఇస్తున్నట్లు ప్రకటించడం నీ దివాలా కోరుతనానికి నిదర్శనం

### పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట (జనవరి 08) జనంసాక్షి :**
గత ఐదేళ్లుగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చోద్యం చూస్తూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థిగా ప్రకటన అయిన తర్వాత నిధులు తెచ్చానంటూ జీవోలు చూపించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎద్దేవ చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రైవేట్ ఏజెన్సీ వాళ్ళు స్వచ్ఛందంగా పేద ప్రజలకు కుట్టు మిషన్లు బహుకరిస్తున్న సమయంలో తానే బహుకరిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఉనికి చాటుకొని గత ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వ్యూహరచన పన్నారని కానీ గమనించిన ప్రజలు కర్రుగాల్చి వాత పెట్టారని, ఎలాంటి నోటిఫికేషన్లు ఇవ్వకుండా అంతర్గతంగా దరఖాస్తు తీసుకొని దళిత బంధు ఇస్తామంటూ ఒక్కొక్క యూనిట్ని ఐదుగురు పంచుకోవాలంటు అగ్రిమెంట్లు రాయించి దళితులను మోసం చేసి నేడు మాత్రం దళిత బంధు సాంక్షన్ అయింది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క పేద కుటుంబానికి కూడా ఇల్లు గాని 100 గజాల స్థలం గాని ఇప్పించలేని మాజీ ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ ఎన్నికల ముందు పేద ప్రజలతో పునాదులు వేయించి కనీసం వారికి లబ్ధిదారుల పత్రాలను సైతం చూపించని దౌర్భాగ్యుడు అని అన్నారు. రైతు పనిముట్లకు సంబంధించి ఐదు ఏళ్ళుగా గుర్తుకురాని రైతులు ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ కు ఒక నెల రోజుల ముందు చూపించడం ఐటెం రాజకీయాలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని మరో మారు ప్రెస్ మీట్ లు పెట్టి తనను ఉద్దేశించి మాట్లాడితే ప్రజల చేతిలో మరో మారు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆరు గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడింది అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామని అన్నారు.

**నర్సంపేట ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది**
అభివృద్ధికి అడ్డుపడుతున్నానని నాపై ఆరోపణలు చేయటం సరైనది కాదు ఇకనైన పద్ధతి మార్చుకోవాలనీ లేనియెడల ప్రజలే సమాధానం చెబుతారన్నారు. ఎలక్షన్ కోడ్ సందర్భంగా పథకాలని నిలిపివేస్తారని ముందే తెలిసి కూడా ప్రజలను తప్పుదోవ పట్టించడంలో దీటైన నాయకుడనవి వివిధ కుల సంఘాల పేరు పేరు చెప్పి బిల్డింగులు కట్టించిన ఇంతవరకు బిల్లు రాకా కాంట్రాక్టర్లు లబోదిబో మంటున్న రని ఎవరికి కూడా న్యాయం చేయని వ్యక్తిని అతని స్వార్థం కోసం ఎలాంటి పనులు చేయలేదని చెప్పేది ఒకటి చేసేది మరొక్కటి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి తక్కలపల్లి రవీందర్, పెండం రామనాథం.బత్తిని రాజేందర్, వేముల సాంబయ్య.రంజిత్ . ఎర్ర యాకుబ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు చదువే పునాది : డీఈవో రవీందర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జనవరి08,జనంసాక్షి:** జిల్లాలోని కుబీర్ మండలం కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు చదువే పునాది అని, పదవ తరగతి అనేది వారి భవిష్యత్తులో ఇంకా కీలకమని గుర్తు చేశారు. కావున పదవ తరగతి విద్యార్థులు చక్కగా ప్రణాళిక ప్రకారం కష్టపడి చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే విషయాలన్ని శ్రద్ధగా విని, కఠిన అంశాలను ఎక్కువగా అభ్యాసం చేసి, అభ్యాస దీపికలను చక్కగా సాధన చేసి మంచి ఫలితాలను సాధించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాల పరిసరాలను , రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రత్యేక అధికారి మరియు ఉపాధ్యాయినులతో సమావేశాన్ని ఏర్పరిచి, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక ప్రణాళికను అమలు పరచాలని, ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలని, విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన తాజా పోషకాహారములను మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అనంతరం కుబీర్ మండల విద్యా వనరుల కేంద్రం, ఎంపీడీవో ఆఫీసులో జరుగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఆన్లైన్ ను ఎటువంటి తప్పులు లేకుండా, గడువు లోపు పూర్తి చేయాలనీ సూచించారు. అదే విధంగా ఖానాపూర్ లోని ఖానాపూర్ ఎంఆర్వో మరియు ఎంపీడీవో ఆఫీస్ లో నిర్వహించబడుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించి, నమోదును వేగవంతం చేయాలని అక్కడి సిబ్బంది కి సూచించారు. వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా, సరియైన విధంగా నమోదు చేయాలనీ, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ పద్మ, ప్రత్యేక అధికారి వాణి, ఎంఐఎస్ , సి సి ఓ లు, సీ ఆర్ పి లు, ఐ ఈ ఆర్ పీ లు మరియు మండల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్

**ములుగు ప్రతినిధి,జనవరి08(జనం సాక్షి):** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) పి.శ్రీజ , అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.వేణుగోపాల్ తో కలసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణి లో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం రోజున ప్రజావాణిలో మొత్తం (23) దరఖాస్తులు రాగా, అందులో (10) రెవెన్యూ, (04) ఉద్యోగాలు , (09) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించ రాదని వాటి పరిష్కారం దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఇంటర్మీడియట్ చదువుకునే విద్యార్థులకు ఎంసెట్ పరీక్ష కోసం శిక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాలలో జూనియర్ కళాశాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ములుగు జిల్లాలో నిరుద్యోగ యువత కోసం వివిధ ప్రముఖ కంపెనీలతో సంప్రదించి మెగా జాబ్ మేళాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్ష ఫలితాలను మెరుగైన ర్యాంకులను సాధించే విధంగా ప్రత్యేక తరగుతులు నిర్వహించా లన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు,సిపిఓ ప్రకాష్,పశు వైద్య అధికారి విజయభాస్కర్, బీసీ సంక్షేమ అధికారి లక్ష్మన్, ఇంటర్మీడియట్ విద్య అధికారి వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాకాల చివరి ఆయకట్టు వరకు నిరందిస్తాం

### రాబోయే ఖరీఫ్ పంట నాటికి తూముల మరమ్మతు చేయిస్తాం

### కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**ఖానాపురం జనవరి 8 (జనంసాక్షి):**
పాకాల చెరువు కింద రబీ పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాకాల చెరువు వద్ద యాసంగి పంటకు పాకాల చెరువు నీటిని విడుదల చేశారు. ముందుగా కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తూములను లేపి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు మాధవరెడ్డి మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా తూముల నుండి నీరు లీకేజీ ద్వారా పోతున్న మరమ్మత్తులు జరగలేదని రాబోయే ఖరీఫ్ నాటికి తూములను పూర్తిస్థాయిలో మరమ్మత్తు చేసి నీటినిలువకు కృషి చేస్తామన్నారు. తూములతో పాటు పాకాల చెరువు కట్ట మరమ్మత్తు పనులు కూడా చేస్తామని అన్నారు. అలాగే పాకాల ఆయకట్టు చివరకు నీరు అందించడం కొరకు కాల్వల మరమ్మత్తు పనులు కూడా చేస్తామని అన్నారు. పాకాల సరస్సు అభివృద్ధి చేసి పర్యాటకుల సంఖ్య పెరిగే విధంగా చేస్తామని సరస్సులో బోటింగ్ నడిచే విధంగా చొరవ తీసుకుంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వాన్ని ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రవీందర్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ రెడ్డి, మండల అధ్యక్షుడు హరిబాబు, వెంకట ప్రసాద్ ,ముస్తఫా,సాగర్ రావు, ఎంపీటీసీలు విజేకర్ రావు,పూలు సింగ్, ఐబి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి దరఖాస్తును ఆన్లైన్లో నమోదు చేయాలి..

### జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య..

**వరంగల్ ప్రతినిధి, జనవరి 8(జనంసాక్షి):**
ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్లో ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.సోమవారం వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆపరేటర్లు నిర్వహిస్తున్న ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏలాంటి తప్పులు దొరలకుండా ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. నిర్దేశిత గడువులోగా దరఖాస్తుల కంప్యూటీకరణ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కలెక్టర్ ప్రావీణ్య జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన సంబవిత ఆధికారులు సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## ప్రజావానిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్ బ్యూరో, జనవరి 08, జనంసాక్షి:**
జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 37 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 37 మంది అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ,సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి : బిఆర్ఎస్ మండల నాయకులు గూగులోత్ శంకర్ నాయక్..

**డోర్నకల్, జనవరి 8,జనంసాక్షి :**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని టిఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం డోర్నకల్ మండలం హున్య తండా గ్రామ పరిధిలోని బోడహాట్యా తండా సమీపంలోని మైనుకుంట వద్ద ఉన్న మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ యువ నాయకులు గుగులోత్ శ్రీకాంత్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి బిఆర్ఎస్ మండల నాయకులు గూగులోత్ శంకర్ నాయక్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు భూక్య శ్రీను నాయక్ లు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ క్రీడలు యువకుల్లో మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తిని కలిగి, మంచి ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర,జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడేలా శిక్షణ పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం నుండి పదో తారీకు వరకు ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ప్రథమ బహుమతి 3016 రూ, ద్వితీయ బహుమతి 2016 రూపాయలు సంక్రాంతి పండుగ రోజు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని గూగులోత్ శ్రీకాంత్ నాయక్ అన్నారు. పూర్తి వివరాలు కొరకు ఈ నెంబర్ 9652747454 ని సంప్రదించగలరని ఆర్గనైజేషన్ శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ విజయ్, భానోత్ కుమార్, గుగులోత్ సుమన్, యువకులు,గ్రామ పెద్దలు, పలు జట్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## ఆర్టీసీ ప్రభుత్వం విలీనం ప్రక్రియకు అపాయింట్మెంట్డేట్ను సంక్రాంతి కానుకగా అందించండి

**నర్సంపేట (జనవరి 8) జనంసాక్షి:**
టీజేఎంయూ సెంట్రల్ కమిటీ సమావేశంలో నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు విజ్ఞప్తి కేసీఆర్ ప్రభుత్వంలో దగా పడ్డ ఆర్టీసీ కార్మికులు వేయి కండ్లతో ఎదురు చూస్తున్న ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేయు అపాయింట్ డేట్ ను వెంటనే విడుదల చేసి ఆర్టీసీ కుంటుంబాలకు సంక్రాంతి కానుకగా అందించాలని ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.సోమవారం సుందరయ్య విజ్ఞాన్ భవన్, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో టీజేఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సెంట్రల్ కమిటీ సమావేశంలో వేణు పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక్క రూపాయి జీతం పెంచకుండా ఆర్టీసీ ఉద్యోగులను అప్పుల పాలు చేసి అభాసు పాలు చేసిందని, విలీన ప్రక్రియ పూర్తి చేయకుండా మోసం చేసిందని ఆయన అన్నారు. కోరుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి అర్టీసీ ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేసే సర్క్యులర్ ను వెంటనే విడుదల చేసి సంక్రాంతి పండుగకు ఆర్టీసీ కుటుంబాలలో సంతోషం నింపాలని వేణు అన్నారు. ప్రభుత్వ విలీనానికి సంబంధించిన గత ప్రభుత్వం జులై 31న కేబినెట్ తీర్మానం, ఆగష్టు 6న అసెంబ్లీలో విలీన బిల్లు పాస్, న్యాయనిపుణుల సలహాలతో గవర్నర్ తమిళిసై ఆమోదముద్ర, సెప్టెంబర్ 15న గెజిట్ కూడా విడుదల చేసిందని మిగిలిన ఒకే ఒక్క విలీన ప్రక్రియ... గవర్నమెంట్ జీవో విడుదల చేస్తే విలీన ప్రక్రియ పూర్తవుతుందని వేణు అన్నారు. దాని కోసం 43 వేల మంది కార్మికులు వేయి కండ్లతో ఎదురు చూస్తున్నరని ఆయన అన్నారు. 2023 జులై మాసం నుండి ప్రతి నెల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు విలీన ప్రక్రియ ఫలాలు పొందాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నరని, అది పూర్తి కాకుండానే నిరాశతో రిటైర్ మెంట్ అవుతున్నారని, కావున విలీన ప్రక్రియ పూర్తి చేసే అపాయింట్ డేట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని ఆయన అన్నారు. త్వరలో రానున్న లోక్ సభ ఎన్నికల కోడ్ పడక ముందే ఆర్టీసీ ఉద్యోగులకు రావలసిన మిగిలిన రెండు పీఆర్సీలను, పెండింగ్ బకాయిలను కూడా అమలు చేస్తె సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్టీసీ ఉద్యోగులు జీవితాంతం ఋణపడి ఉంటారని వేణు కోరారు.





# నీలగిరి మున్సిపల్ సమావేశం

## మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం

**నల్గొండ బ్యూరో, జనవరి 8 (జనంసాక్షి):**
నీలగిరి మున్సిపల్ సమా వేశం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మం దిరంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించారు. గత నెలలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిపై కాంగ్రెస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కుఅవిశ్వాస నోటీస్ అందజేసిన విషయం తెలిసిందే. జనవరి 8వ తేదీన అవిశ్వాస సమావేశం నిర్వహిస్తున్నట్లు 48 మంది కౌన్సిలర్లతోపాటు ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యు లకు నోటీసులు అందించారు.మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఇంఛార్జి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో అవిశ్వాసం పై సమా వేశంలో ఓటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి 47 మంది కౌన్సిలర్లు హాజరు కాగా ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులు సమావేశానికి హాజరు కాలేదు. అదేవిధంగా అవిశాస తీర్మానంపై నిర్వహించే ఈ సమావే శాన్ని మొత్తం వీడియో గ్రఫి నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పటిష్ట పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేశారు.సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడారు.మొత్తం 48 మున్సిపల్ కౌన్సిలర్ లలో హాజరైన 47 కౌన్సిల్ సభ్యులకు గాను,అవిశ్వాసానికి అనుకూలంగా 41 మంది కౌన్సిలర్లు ,బీఆర్ఎస్ కు అనుకూలంగా ఐదుగురు కౌన్సిలర్లు మద్దతు తెలిపారు.ఒక కౌన్సిలర్ గైర్హాజరు.తటస్థంగా ఉన్న పార్వర్డ్ బ్లాక్ సభ్యుడు.అవిశ్వాసం పై నిర్వహించిన సమావేశం వివరాలు రాష్ట్ర పురపాలక శాఖ కు పంపించ నున్నట్లు తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుండి నిర్ణయించిన తేదీ లో చైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



# అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి

**• ప్రజలకు జవాబిదారితనంగా ఉండాలి • అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**



**అనంతగిరి జనంసాక్షి :**
అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని కోదాడ శాసనసభ సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి అన్నారు.సోమవారం అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆయా శాఖల అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి





ఒక్కరు కృషి చేస్తూ పనిచేయాలని అన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వంలో నిర్లక్ష్యంగా ఉన్న అధికారుల తీరు మారకపోతే చర్యలు తప్పు అని అన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధుల సహకారంతో అనంతగిరి మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని వారు పేర్కొన్నారు. గ్రామాలలోని సమస్యలను లిఖితపూర్వకంగా అందించాలని ఈ సందర్భంగా వారు సర్పంచ్లను కోరారు.6 గ్యారంటీల పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు తప్పనిసరిగా అధికారులు,ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆమె పేర్కొన్నారు.అంతకుముందు శాంతినగర్ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి మాట్లాడుతూ శాంతినగర్ గ్రామ శివారులో ఉన్న ఉత్తం పద్మావతి ఎత్తిపోతల పథకం పేరుతో నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్కు మరమ్మత్తులు చేసి రైతులకు నీటి సమస్యను తీర్చి పంట దిగుబడిని పెంచాలని వారు ఎమ్మెల్యేను కోరారు.అంతేకాకుండా పంపు హౌస్ వరకు సిసి రోడ్డు నిర్మించాలంటూ గ్రామంలోని పలు సమస్యలపై గళమెత్తారు.లక్కవరం సర్పంచ్ కూరపాటి భూపతి మాట్లాడుతూ పంట పొలాల్లో విద్యుత్తు లైన్లు సమస్య చాలా తీవ్రంగా ఉన్నదని విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని,100 కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ను కేటాయించాలని కోరారు.వీరితో పాటు అమీనాబాద్, అనంతగిరి, మొగలాయికోట, చనుపల్లి,బొజ్జగూడెం తండ సర్పంచులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రవాణా సౌకర్యం కల్పించి ప్రజా సమస్యలు తీర్చాలని వారు కోరారు.ఎస్సీ కమ్యూనిటీ హాల్,ఎరువుల గూడం,పశువుల ఆసుపత్రి నిర్మించాలని,విద్యుత్ లైన్ల సమస్యలను తీర్చాలని పేర్కొన్నారు.అంతేకాకుండా గతంలో చేసిన అభివృద్ధి పనులకు రావాల్సిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని,అనంతగిరి హై స్కూల్ శిధిలావస్థలో ఉన్నదని నూతన బిల్డింగును ఏర్పాటు చేయాలని గత ఆగస్టులో కలెక్టర్ వెంకట్రావు హైస్కూలును పరామర్శించారని అయినా ఫలితం లేకపోయిందని అనంతగిరి సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు వాపోయారు. చివరిగా వైస్ ఎంపీపీ ధరావత్ రామ మాట్లాడుతూ బొజ్జగూడెం తండా గ్రామ శివారులోని 778 సర్వే నెంబర్లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు.ఎమ్మెల్యే అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ కలిపి 14 ( రూ.14,01,624) విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ,జడ్పిటిసి కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,తహసిల్దార్ రవికుమార్,ఎంపీడీవో విజయ,వైస్ ఎంపీపీ ధరావత్ రామా,ఎంపీఓ నాగేశ్వరరావు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**శాసనసభ్యులు మందుల సామిల్**

తుంగతుర్తి జనవరి 8 (జనం సాక్షి)
ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించారు.ఈ మేరకు ఆయన పాఠశాలలో లో నెలకొన్న మౌలిక వసతులు పై విద్యార్థులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి తరగతి గదుల తో పాటు వసతి గృహ గదులను కూడా ప్రత్యక్షంగా పరిశీలించారు. భవనము పై అంతస్తులో ఉన్న తరగతి గదులకు పైన వేసిన రేకులు ఇటీవల గాలి దుమారానికి కొట్టుకొని పోవడంతో విద్యార్థులు పడుతున్న అవస్థలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించి సకాలంలో హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కోరారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకే రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటుచేసి మౌలిక వసతులు కల్పించకుండా వదిలేయడంతో విద్యార్థులు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ తప్పనిసరిగా పాటించాలని సిబ్బందిని కోరారు . పదవ తరగతి ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో జరగనున్నందున విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదవాలని విద్యార్థులను కోరారు.ఈ మేరకు పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులు వెంటనే కల్పించాలని గురుకుల సెక్రటరీ రమణ రావుకు ఫోన్ చేసి పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే పాఠశాలలో సందర్శించి మౌలిక సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కారం చేయడంతో పాటు సంబంధిత పనులు పూర్తిచేసి విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా చూడాలని ఆదేశించారు. అంతకుముందు విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పిడి కిరణ్ కుమార్. ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ నాయకులురెత్నేని శ్రీనివాసరావు. మడ్డి కృష్ణమూర్తి. ఉప్పుల రాంబాబు తో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దృహాదపడతాయి

**కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనయం : ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**కోదాడ టౌన్ జనవరి 08 (జనంసాక్షి):**
క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కటకమ్మ గూడెం రోడ్ లో గల రాజీవ్ స్టేడియంలో కత్రం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కత్రం ప్రీమియర్ లీగ్-2 కోదాడ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాజీ ఎమ్మెల్యే చందర్ రావు లు పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతగిరి మండలం పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన కతం కుటుంబ సభ్యులు కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి ప్రీమియర్ లీగ్ లు ఏర్పాటు చేయటం వలన గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను వెలుగు తీయవచ్చు అని అన్నారు. ఈ చారిటబుల్ ట్రస్టు ద్వారా రాబోయే రోజులలో మహిళలకు కూడా టోర్నమెంట్లు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార సీతయ్య,సామినేని ప్రమీల,బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, కొణతం ఉమా శ్రీనివాసరెడ్డి,బాణాల నాగరాజు వివిధ మండలాల,ఎంపీపీ లు, జెడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు,కత్రం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులు బద్వేల్ మోహన్ రెడ్డి,ముడియాల సత్య నారాయణ రెడ్డి,కతం బాపూజీ రెడ్డి, సీతారాం రెడ్డి, శివాజీ రెడ్డి, జ్ఞానేంద్ర రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి, బాబు రెడ్డి,నాగేందర్ రెడ్డి,ముత్తవరపు రామారావు, ముడియాల బాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి

**నిరంతర విద్యుత్ త్రాగునీరు అందించాలి**

**పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జాన్ పహాడ్ ఉర్సు నిర్వహణ నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో ఈ నెల తేదీ 25 నుండి 28 వరకు వరకు జరిగే ఉర్సు నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉర్సుకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆదిశగా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఉర్సు నిర్వహణ నేపథ్యంలో హుజూర్ నగర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని అన్నారు.దర్గా ఆవరణ మొత్తం మొరం మట్టిని చదును చేయాలని, భక్తులు పూజ కార్యక్రమంలో ఇబ్బందులు కలగకుండా బారికెడ్లు ఏర్పాటు చేసి పోలీసుల నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్లేస్ లలో నిరంతర విద్యుత్ తో పాటు త్రాగునీరు , మెడికల్ క్యాంపులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని,అలాగే వాహనాల పార్కింగ్ ప్రాంతాలు దగ్గరగా ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మెడికల్, రెవెన్యూ శాఖల అధికారులు సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది నిర్దేశించిన విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఉర్సు నిర్వహణ సందర్భంగా జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఉర్సు నిర్వహణ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం నిర్దేశించిన సమయంలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, జడ్పీ సీఈఓ సురేష్ కుమార్, డీపీఓ యాదయ్య, డీఎస్పీ నాగభూషణం, వక్ఫ్ ఇన్స్పెక్టర్ ఎస్ కె మహమూద్, గ్రామ సర్పంచ్ కృష్ణ, శ్రీనివాస్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ నుంచి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందిస్తాం

**రైతులు యాసంగిలో ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**అధికారులతో కలిసి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసిన ఎమ్మెల్యే మందుల సామేలు**



**తుంగతుర్తి, జనవరి 8, (జనంసాక్షి):**
శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని తీసుకువచ్చి తుంగతుర్తి నియోజకవర్గం లోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందజేస్తామని శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. సోమవారం ఆయన కొడకండ్ల మండల పరిధిలోని నర్సింగాపురం బయన్నవాగు వద్ద ఎస్సారెస్పీ కాలువలకు గోదావరి జలాలను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కాలువ ద్వారా జిల్లాకు చేరిన నీటిని రైతులకు 69. 70. 71 డిబిఎం ద్వారా సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అని చేస్తుందని అన్నారు.విడుదల చేసిన నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించాలంటే ఏసంగిలో ఆరుతడి పంటలు వేసుకోవడం శ్రేయస్కరమని అన్నారు.. ప్రాజెక్టులో సమృద్ధిగా నీరు లేదని వారాబంది విధానం ద్వారా నీరు విడుదల చేయడం జరుగుతుందని రైతులు వరి పై ఆధారపడకుండా ఇతరత్రా పంటలపై దృష్టి సారించాలని కోరారు . ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, తుంగతుర్తి తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అటెండెన్స్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రజా అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించాలని జిల్లా అధికారు లను కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజావాణికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,జిల్లాలో ప్రజా అర్జీలపై జిల్లా అధికారులు సత్వరమే పరిష్కరించాలని సూచించారు.జిల్లాలో ఎన్నికల కోడ్ ఉన్నందున బతుకమ్మ చీరెలు పంపిణీ చేయలేక పోయామని, స్థానిక తహశీల్దార్లు ఎంపీడీఓల సమక్షంలో మండలాల వారీగా చీరెలు పంపిణీ చేయాలని అన్నారు.కలెక్టరేట్ లో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా అటెండెన్స్ యాప్ ను నేటి సాయంత్రం లోగా 100 శాతం డౌన్ లోడ్ చేసుకోవాలని, లేనియెడల జీతాలు నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో విద్యుత్, పీఆర్ శాఖల అధి కారులు ముందుగా అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 27 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబం ధించి 14, మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ సురేష్ కుమార్, డిఎఫ్ఓ సతీష్ కుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు ఎంప్లాయిమెంట్ అధికారి మాధవరెడ్డి, డిడబ్ల్యూఓ జ్యోతిపద్మ, డీపీఓ యాదయ్య, డిఏహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం, ఏఓ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్

**అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసిన నల్లగొండ జిల్లా పోలీసులు**

**జిల్లా యస్.పి చందనా దీప్తి**



**నల్గొండటౌన్ జనవరి 08 (జనంసాక్షి):**
నలుగురు నిందితులు అరెస్ట్ వీరి వద్ద నుండి 168 గంజాయి ప్యాకెట్ల (336 కిలోలు) గంజాయి, (సుమారు 84 లక్షల రూపాయలు విలువ) ఒక డిసియం, మూడు సెల్ ఫోన్స్ స్వాదీనం తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలన లో భాగ0గా, తెలంగాణ రాష్ట్ర డి.జి.పి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా మరియు గంజాయి,మాదకద్రవ్యాల అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘా లో బాగంగా ఈ రోజు నమ్మదగిన సమాచారం మేరకు ఆంధ్ర రాష్ట్ర నుంచి అంతర్ రాష్ట్ర ముఠా ఒక డిసియం వాహనంలో గంజాయిని తరలిస్తున్నాని తెలపగా నాగార్జున సాగర్/విజయపూరి పోలీసు స్టేషన్ యస్.ఐ సంపత్ మరియు సిబ్బందితో కలిసి ఆంధ్రా తెలంగాణా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనికిలు నిర్వహిస్తుండగా తెల్లవారుజామున ఒక డిసియం నం. %వీస 24 ాఖ% 5425 గల వాహనంలో కూరగాయలు ట్రే లతో వచ్చింది అట్టి వాహనంను ఆపి తనికి చేయగా అందులో ఉన్న వ్యక్తులు దిగి పారిపోతుండగా పట్టుబడి చేసి వాహనమును తనికి చేయగా అందులు బ్రౌన్ కలర్ టేపు చుట్టి ఉన్నటువంటి 168 పాకెట్లను సుమారు 336 కిలోల గంజాయిని స్వాదీనము చేసుకొని అదుపులోకి తీసుకొని విచారించగ వీరు చెప్పిన వివరాల ప్రకారం మహా రాష్ట్ర కి చెందిన జ్ఞానోబా అమోల్ ఘోరే %ూ%/0 జ్ఞానోభా గణపతి బసవరాజ్ సోనాల్, సంగమేశ్వర సదా శివ జంగనే, ఖయ్యూమ్ ఇషాకే లమని తెలిపి, జ్ఞానోబా అమోల్ ఘోరే డ్రైవర్ గా పని చేసే క్రమంలో నిజామాబాద్ జిల్లాకి చెందిన జయపాల్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. జయపాల్ గంజాయి సరఫరా చేస్తుంటాడు అదే క్రమంలో జ్ఞానోబా అమోల్ ఘోరేకి విజయనగరం నుంచి గంజాయి తీసుకొని మహారాష్ట్ర కి తీసుకవెళ్ళి అక్కడ నేను చెప్పిన వ్యక్తికి సరఫరా చేస్తే ఒక లక్ష రూపాయలు ఇస్తా అనగా ఒప్పుకొని జ్ఞానోబా అమోల్ ఘోరే తో పాటు ముగ్గురు వెళ్ళి అక్కడ నుండి లోడ్ చేసుకొని వరంగల్ మీదిగా వెళ్తే పట్టుబడతామని గుంటూర్,మాచర్ల మీదిగా వస్తూ పట్టుబడ్డగా, ఇంకా నలుగురు పరారీలో ఉన్నారు వీరిని కూడా త్వరలో పట్టుకుంటాం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచి వేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించము, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.గంజాయి విక్రయాల గురించి గాని ,సేవించే వ్యక్తుల గురించి , ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిస్తే, డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి. మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి, మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరుకుంటున్నాము.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి జిల్లా ఎస్ పి చందన దీప్తి**



**నల్గొండటౌన్, జనవరి 08(జనంసాక్షి):**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## బేర్‌మన్న స్టాక్ మార్కెట్..
# నష్టపోయిన సూచీలు




**ముంబయి (జనం సాక్షి):**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల బలహీన సంకేతాలకు తోడు ఈ వారంలో వెలువడబోయే టెక్ కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు ఒత్తిడికి గురయ్యాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 670 పాయింట్లు పతనమవ్వగా.. నిఫ్టీ 197 పాయింట్లు కోల్పోయింది. ఈ ఉదయం 72,113 వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైన సూచీ కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 71,301 వద్ద కనిష్ఠ స్థాయికి పడిపోయింది. చివరకు 670.93 పాయింట్లు పతనమై 71,355.22 వద్ద స్థిరపడింది. అటు నిఫ్టీ కూడా 21,492-21,763 పాయింట్ల మధ్య కదలాడి.. చివరకు 197.80 పాయింట్ల నష్టంతో 21,513 వద్ద ముగిసింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 83.14గా స్థిరపడింది. అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఓఎన్జీసీ, హీరో మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు రాణించగా.. యూపీఎల్ లిమిటెడ్, ఎస్‌బీఐ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, దివిస్ ల్యాబ్స్, బ్రిటానియా షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.

## మస్క్‌పై డ్రగ్స్ ఆరోపణలు..
## స్పందించిన టెస్లా అధినేత



టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తరచుగా డ్రగ్స్ తీసుకుంటారంటూ ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఆయన స్పందించారు. అనేకసార్లు పరీక్షలు చేయించుకున్నానని.. ఇప్పటి వరకూ తన శరీరం లో ఎలాంటి డ్రగ్స్ ఆనవాళ్లను గుర్తించలేదని తెలిపారు. అసలేం జరిగిందంటే.. ప్రపంచంలో వివిధ ప్రాంతాల్లో జరిగే పార్టీల్లో ఎలాన్ మస్క్ తరచుగా పాల్గొంటూ.. నిషేధిత డ్రగ్స్‌ను తీసుకుంటున్నారని అమెరికాకు చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. ఈ విషయంపై టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల బోర్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారని అందులో పేర్కొంది. ఈ కథనాన్ని మస్క్ ఎక్స్ ఖాతాలో ట్యాగ్ చేస్తూ.. "గతంలో రోగన్‌తో ఒకసారి సేవించానని అంగీకరిస్తాను. నాసా అభ్యర్థన మేరకు మూడేళ్లుగా నేను పరీక్షలు చేయించుకుంటున్నా. ఇప్పటి వరకు నా శరీరంలో డ్రగ్స్, మద్యానికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు గుర్తించలేదు" అని ట్వీట్ చేశారు. 2018లో అమెరికన్ పాడ్‌కాస్టర్ జో రోగన్ షోలో మస్క్ పాల్గొన్నారు. ఆ సమయంలో ఆయన గంజాయి పీల్చిన ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై స్పేస్‌ఎక్స్ సంస్థను నాసా లిఖిత పూర్వక వివరణ కోరింది. ఫెడరల్ చట్టాల ప్రకారం తమ సంస్థను డ్రగ్స్ రహిత కార్యాలయంగా నిర్వహిస్తామని హామీ ఇస్తూ స్పేస్ ఎక్స్ లేఖ రాసినట్లు వార్తలు వెలువడ్డాయి.




## తమిళనాడులో హ్యుందాయ్
# మరో రూ.6 వేల కోట్ల పెట్టుబడులు

**దిల్లీ (జనం సాక్షి): :**
దక్షిణ కొరియాకు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా తమిళనాడులో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. కొత్త ప్రాజెక్ట్‌ల కోసం రాష్ట్రంలో మరో రూ.6,180 కోట్ల పెట్టుబడులు పెట్టను న్నట్లు సోమవారం తెలిపింది. తమిళనాడు 'గ్లోబల్ ఇన్వెస్టర్స్ 2024' కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్లు పేర్కొంది. ఈ మొత్తం గతంలో ప్రకటించిన పెట్టుబడులకు అదనమని వెల్లడించింది. హ్యుందాయ్ సంస్థ రాబోయే పదేళ్లలో (2023-2032) తమిళనా డులో రూ.20 వేల కోట్లతో విద్యుత్తు వాహనాల తయారీ, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు నైపుణ్య శిక్షణ కోసం పెట్టుబడులు పెట్టనున్నట్లు గతంలో ప్రకటిం చింది. రాష్ట్రంలో సామాజిక-ఆర్థికాభివృద్ధిని పెంపొందించేందుకు తమ సంస్థ నిబద్ధతకు ఈ పెట్టుబడులు నిదర్శనమని హ్యుందాయ్ ఎండీ ఉన్‌సూ కిమ్ తెలిపారు. పెట్టుబడుల్లో భాగంగా ఈ సంస్థ రూ.180 కోట్లతో ఐఐటీ మద్రాస్‌తో కలిసి తమిళనాడులో హైడ్రోజన్ వ్యాలీ ఇన్నో వేషన్ హబ్‌ను ఏర్పాటు చేయను ంది. భారత్‌లో ఈ సంస్థకు చెన్నై నగరం శివారులో అతి పెద్ద తయారీ యూనిట్ ఉంది. ఏటా ఇక్కడి నుంచి 8 లక్షల కార్లను ఉత్పత్తి చేస్తోంది.

## ఆ విమానం మోడల్ అంబానీకీ ఉంది!

**వాషింగ్టన్ (జనం సాక్షి): :**
బిలియనీర్ ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కూ బోయింగ్ 737-9 మ్యాక్స్ విమానం ఉంది. ఈ విమానాల భద్రతపై ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. అమెరికా గగనతలంలో తలుపు ఊడినప్పటికీ.. పెనుప్రమాదం నుంచి తప్పించుకున్న అలస్కా ఎయిర్‌లైన్స్ విమానం ఈ మోడల్‌కు చెందినదే. బోయింగ్ 737-9 మ్యాక్స్ మోడల్ ఉన్న ఏకైక కార్పొరేట్ కంపెనీ రిలయన్స్ మాత్రమేనని విమానయాన సమాచార నిర్వహణ సంస్థ సిరియం ద్వారా తెలుస్తోంది. గత ఏడాదిలోనే కంపెనీ దీన్ని కొనుగోలు చేసినట్లు సమాచారం. టీ7-లోటస్ పేరిట దీన్ని రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. దీనితో పాటు రిలయన్స్ వద్ద రెండు ఎంబ్రార్ ఎస్ఏ ఈఆర్‌జే 145, ఎయిర్‌బస్ ఏ319 విమానాలుబీ రెండు హెలికాప్టర్లు ఉన్నాయి. తలుపు ఊడిన ఘటన నేపథ్యంలో బోయింగ్ 737-9 మ్యాక్స్ విమానాలన్నింటినీ ప్రపంచవ్యాప్తంగా తక్షణం నిలిపివేయాలని అమెరికా 'ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్' ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మొత్తం 171 విమానాలు ఆయా విమానాశ్రయాల్లో నిలిచిపోయాయి. వీటన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత తిరిగి ఉపయోగంలోకి తీసుకురానున్నారు.

# కేజీ బేసిన్‌లో ఓఎన్‌జీసీ చమురు ఉత్పత్తి ప్రారంభం



**దిల్లీ(జనం సాక్షి): :**
ప్రభుత్వ రంగ సంస్థ 'ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బంగాళాఖాతంలోని 'కృష్ణా గోదావరి బేసిన్ డీప్ సీ' ప్రాజెక్ట్ నుంచి చమురు ఉత్పత్తి ప్రారంభించింది. కేజీ-డీడబ్ల్యూఎన్-98/2 బ్లాక్‌లోని క్లస్టర్-2 ప్రాజెక్ట్ నుంచి ఉత్పత్తి మొదలైనట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ వెల్లడించారు. దీన్ని క్రమంగా పెంచుతామని తెలిపారు. ఈ ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం రోజుకు ఎంత ఉత్పత్తి జరుగుతోందనే విషయాన్ని మాత్రం హర్దీప్ సింగ్ వెల్లడించలేదు. కానీ, రోజుకు 45,000 బ్యారెళ్ల చమురు, 10 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని తెలిపారు. 'కేజీ-డీడబ్ల్యూఎన్-98/2 బ్లాక్ ప్రాజెక్ట్‌తో జాతీయ చమురు ఉత్పత్తిలో 7 శాతం, సహజ వాయువు ఉత్పత్తిలో 7 శాతం అదనంగా జతవుతుంది" అని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభం దేశ ఇంధన రంగంలో గొప్ప ముందడుగని ప్రధాని మోదీ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్లస్టర్-2లో చమురు ఉత్పత్తి 2021 నవంబర్‌లోనే ప్రారంభం కావాల్సి ఉంది. కొవిడ్ మహమ్మారి వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. సముద్రగర్భం నుంచి చమురును వెలికి తీసేందుకు అర్మడ స్టెర్లింగ్-అనే 'ఫ్లోటింగ్ వెసెల్'ను ఓఎన్‌జీసీ రంగంలోకి దింపింది. ఈ వెసెల్ యాజమాన్యం 'షాపూర్‌జీ పల్లోంజీ ఆయిల్ అండ్ గ్యాస్ (70%)', మలేషియాకు చెందిన బుమి అర్మడ కంపెనీ (30%) చేతిలో ఉంది. దీన్ని 2023 జనవరి 2 నుంచే సిద్ధంగా ఉంచారు. కేజీ బేసిన్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కేజీ-డీ6 బ్లాక్ పక్కనే ఓఎన్‌జీసీకి చెందిన కేజీ-డీడబ్ల్యూఎన్-98/2 బ్లాక్ ఉంది. ఇక్కడ పలు ప్రాంతాల్లో చమురు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని మూడు క్లస్టర్లుగా విభజించారు. ఆంధ్రప్రదేశ్ తీరానికి ఈ ప్రాంతం 35 కిలోమీటర్ల దూరంలో ఉంది.



## హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా ఒప్పందం

హజ్ కోటాపై భారత్-సౌదీ అరేబియా తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికిగాను భారత్ నుంచి 1,75,025 మంది యాత్రికులకు సౌదీ అవకాశం కల్పించనుంది. జెడ్డాలో జరిగిన కార్యక్రమంలో భారత్ తరఫున మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీ, విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి మురళీధరన్.. సౌదీ తరఫున హజ్ మినిస్టర్ డాక్టర్ తౌఫిగ్ అల్ రబియా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ కోటా ప్రకారం.. 1,40,020 సీట్లు హజ్ కమిటీ ద్వారా వెళ్లే వారికి కేటాయిస్తారు. 35,005 సీట్లు ప్రైవేటు ఆపరేటర్ల నుంచి వచ్చే వారికి ఇవ్వనున్నారు. యాత్రికులకు కీలక సమాచారం అందించడంలో భారత్ చేపట్టిన డిజిటల్ కార్యక్రమాలను సౌదీ బృందం అభినందించింది. వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం, యాత్రికుల శ్రేయస్సుకు పెద్దపీట వేయడం వంటి అంశాలు చర్చకు వచ్చినట్లు స్మృతి ఇరానీ పేర్కొన్నారు. ఈ చర్చల సందర్భంగా వారు చూపిన స్ఫూర్తి, సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు జెడ్డాలోని అబ్దులజీజ్ ఎయిర్ పోర్టులోని హజ్ టెర్మినల్‌ను సందర్శించారు. హజ్, ఉమ్రా యాత్రల కోసం మక్కా, మదీనాలకు వెళ్లే భారతీయుల కోసం సత్వర వీసా పరిష్కారం, అదనపు విమానాలు, రవాణాపరమైన సౌలభ్యం వంటి చర్యలు తీసుకొన్నట్లు ఇటీవల సౌదీ ప్రకటించింది. గత నెల భారత పర్యటనకు వచ్చిన తౌఫిగ్ అల్ రబియా పలు కీలక విషయాలు వెల్లడించారు. భారత యాత్రికులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పలు కార్యక్రమాలు రూపొందించామన్నారు. ఉమ్రా వీసాను 90 రోజులకు పొడిగించడం, పెరుగుతున్న భారత యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నాలుగు రోజుల ప్రయాణ వీసా ఆవిష్కరణ వంటి చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## రాష్ట్రాన్ని కించపరిస్తే
# ఊరుకునే ప్రసక్తే లేదు: మమత



**కోల్‌కతా (జనం సాక్షి):**
ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులపై దాడిని సాకుగా చూపించి, శాంతిభద్రతలను ప్రశ్నిస్తూ కొందరు రాష్ట్రాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. దేశంలోనే కోల్‌కతా అత్యంత సురక్షితమైన నగరమని, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) రికార్డులే ఈ అంశాన్ని నిరూపిస్తున్నాయన్నారు. కోల్‌కతాలో నిర్వహించిన ' స్టూడెంట్స్ వీక్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. నాపై విమర్శలు చేసినా బాధపడను. కానీ, రాష్ట్రాన్ని ఎవరైనా కించపరిస్తే కచ్చితంగా ప్రతిఘటిస్తాను" అని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్‌లో శుక్రవారం సోదాలు నిర్వహించేందుకు వెళ్లిన ఈడీ అధికారులపై అధికార తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన షేక్ షాజహాన్ అనుచరులు దాడికి పాల్పడటం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. మారణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేయడంతో పాటు వారి వాహనాలను ధ్వంసం చేశారు. దీంతో కొందరు ప్రాణభయంతో పారిపోగా.. ముగ్గురు అధికారులు తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. ఈ చర్యను గవర్నర్ సి.వి.ఆనంద బోస్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షపార్టీలు విమర్శలు గుప్పించాయి.

## మాల్దీవులకు ఎందుకు అంత చెల్లిస్తారో..?
# ఎడెల్‌వీస్ సీఈఓ రాధిక గుప్తా

**దిల్లీ (జనం సాక్షి):**
భారత్-మాల్దీవుల వివాదంపై మన దేశ ప్రముఖులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఎడెల్‌వీస్ సీఈఓ రాధిక గుప్తా ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మన దేశంలో పర్యాటక ప్రాంతాలు ఉండగా.. మాల్దీవుల పర్యటన కోసం ప్రజలు అంతమొత్తం ఎందుకు చెల్లిస్తారో..? అని ప్రశ్నించారు. 'మన పర్యాటక రంగ సమర్థతపై నాకు నమ్మకం ఉంది. మనకు లక్షద్వీప్, అండమాన్ వంటి ప్రాంతాలు ఉండగా.. మాల్దీవులకు ఎందుకు వెళ్లాల్సి వస్తుందని ఎప్పుడూ ఆలోచిస్తుంటా..? దానికి సమాధానమే 1. మౌలిక సదుపాయాలు 2. మార్కెటింగ్. ఇటీవలి మోదీ పర్యటన ఈ ప్రాంతాలపై దృష్టిసారించేలా చేసింది. మరెక్కడా లేని విధంగా లగ్జరీని అందించడం ఎలాగో మన



హోటల్ బ్రాండ్‌లకు తెలుసు. ప్రపంచస్థాయి టూరిజం అనుభవాన్ని అందించడం కోసం భారత ఆతిథ్యాన్ని మరింత మెరుగుపర్చుకుందాం' అని ఎడెల్‌వీస్ సీఈఓ రాధిక గుప్తా సూచించారు.

### లక్షద్వీప్‌తో మాల్దీవులకు సమస్య ఏంటీ: ఎంపీ

భారత్‌కు వ్యతిరేకంగా మాల్దీవుల మంత్రులు చేసిన కామెంట్లపై నెటిజన్లు బాయ్‌కాట్ ట్రెండ్ మొదలుపెట్టారు. క్రికెటర్లు, సినీ, వ్యాపార, రాజకీయ రంగ ప్రముఖులు ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాల చిత్రాలను షేర్ చేస్తున్నారు. ఈ ట్రెండ్ తమ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని మాల్దీవుల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జాతీయం అంతర్జాతీయం



## 'ఇది వృథా ప్రయాసే..!'
# పుణె ఉప ఎన్నికపై సుప్రీం స్టే

**దిల్లీ (జనం సాక్షి):**
మహారాష్ట్రలోని పుణె లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన ఎంపీ గిరీశ్ బాపత్ గతేడాది మార్చిలో మరణించారు. నాటి నుంచి ఖాళీగా ఉన్న ఆ స్థానానికి తక్షణమే ఉప ఎన్నిక నిర్వహించాలని గత డిసెంబరులో బాంబే హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై ఈసీ.. సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై తాజాగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఈసీ తన వాదనను వినిపించింది. ప్రస్తుత లోక్‌సభ పదవీకాలం ఈ ఏడాది జూన్ 16తో ముగియనుందని, ఈ సమయంలో ఉప ఎన్నిక నిర్వహించడం వృథా ప్రయాసే అవుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈసీ వాదనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. పుణె లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించాలంటూ బాంబే హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది.

### బిల్కిస్ బానో దోషుల రెమిషన్.. కొట్టేసిన సుప్రీంకోర్టు

అదే సమయంలో, ఖాళీ అయిన పుణె స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించడం ఎందుకు ఆలస్యమైందని ఈసీని ప్రశ్నించింది. దీనిపై తదుపరి విచారణను మార్చి లేదా ఏప్రిల్‌లో చేపడుతామని వెల్లడించింది. ఈ విషయంపై గతంలో బాంబే హైకోర్టు విచారణ జరిపింది. ప్రజాస్వామ్య పాలనలో నిర్ణీత కాలానికి మించి నియోజకవర్గాలు.. ఎవరి ప్రాతినిధ్యం లేకుండా ఖాళీగా ఉండటం తగదని అభిప్రాయపడింది. పుణె స్థానం ఖాళీ అయిన నాటి నుంచి పలు అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలకు ఈసీ ఉప ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేసింది. పుణె విషయంలో ఈసీ చెప్పిన వివరణ అస్థిరంగా ఉందని తప్పుబట్టింది. ఆ స్థానంలో తక్షణమే ఉప ఎన్నిక నిర్వహించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులపైనే తాజాగా సుప్రీంకోర్టు స్టే విధించింది.

## తృణమూల్ నేత షాజహాన్ షేక్ అరెస్టుకు గవర్నర్ సూచన

**కోల్‌కతా జనం సాక్షి:**
పశ్చిమ బెంగాల్‌లో ఈడీ అధికారులపై దాడి ఘటనలో ప్రధాన నిందితుడు, తృణమూల్ నేత షేక్ షాజహాన్‌ను వెంటనే అరెస్టు చేసేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గవర్నర్ సి.వి.ఆనంద బోస్ డీజీపీకి సూచించారు. అతడికి ఉగ్రవాదులతో సంబంధాలున్నాయా అనే విషయంపై దర్యాప్తు చేయాలని తెలిపారు. షాజహాన్ బంగ్లాదేశ్‌కు పారిపోయినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు. షాజహాన్‌కు ఉగ్రవాదులతో సంబంధాలు ఉండొచ్చని, అతడికి కొందరు రాజకీయ నేతలు, పోలీసు అధికారులు సహకరిస్తున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు అందడంతో, దాన్ని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులకు సూచించారు.

## స్పృహలో ఉండగానే చిన్నారికి బ్రెయిన్ సర్జరీ

**దిల్లీ జనం సాక్షి:**
భారత వైద్యులు అరుదైన ఘనత సాధించారు. బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఐదేళ్ల బాలికను మెలకువలో ఉంచి విజయవంతంగా శస్త్రచికిత్స చేశారు. ఇలాంటి సర్జరీ చేయడం ప్రపంచంలోనే మొదటిసారి.

JANAMSAKSHI DAILY
జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
09.01.2024




## వేములవాడ దేవస్థానానికి పాదయాత్రగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు

కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ముత్తారం (జనంసాక్షి):** మంథని శాసనసభ్యుడుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజారిటీతో గెలుపొందాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి కాలినడకన వస్తానని మొక్కుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య డిసెంబర్ 3న వెలువడిన ఫలితాల్లో విజయంసాధించిన సందర్భంగా మొక్కుకున్న విధంగానే మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజారిటీతో గెలిచి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిగా చేపట్టిన సందర్భంగా మొక్కును చెల్లించుకునేందుకు సోమవారం ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో గల తన స్వగృహం నుండి మద్దెల రాజయ్య కాలినడక పాదయాత్రగా వేములవాడకు బయలు దేరి వెళ్లారు. ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు ఘన విజయం సాధించడం పట్ల హర్షం తెలుపుతూ, మంథని నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, మచ్చ పేట, గ్రామ సర్పంచ్ మేడగొని సతీష్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ళపెల్లి కుమార్, మాజీ సర్పంచ్ గోవిందుల పద్మా ఆనంద్,నాయ కులు దాసరి చంద్రమౌళి,దుండి రాజేందర్, లక్కం ప్రభా కర్, గోస్కుల రమేష్, ఆకోజు అశోక్, రత్న కొంరయ్య, అనవేన తిరుపతి, నాగరాజు, ఉమా శంకర్ తదితరులున్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహా స్వామి సన్నిధిలో అంబార్‌పేట్ ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

**బీర్పూర్ (జనంసాక్షి):** బీర్పూర్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కి విచ్చేసిన అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దర్శనం చేసుకున్నారు నాడు ఎమ్మెల్యేగా నామినేషన్ వేసి లక్ష్మీనరసింహస్వామిని దర్శనం చేసుకుని మళ్లీ నేడు ఎమ్మెల్యేగా గెలిచి దేవుని ముక్కు చెల్లించుకున్నాడు.తదనంతరం అర్చకులు పాద అభిషేకం అర్చన చేసి కార్యనిర్వహణాధికారి శాలువా తో సత్కరించారు ఇందులో అర్చక సిబ్బంది మరియు కార్యనిర్వహణాధికారి గోనె ప్రదీప్ రావు రమణ రావు, నరేందర్ రావు,అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు



# నీ బంధుప్రీతివల్లే సునీల్‌రావుకు మేయర్ పదవి

**విద్యుత్ శాఖలో అక్రమ ఉద్యోగం ట్రయల్ మాత్రమే .. వినోద్ కుమార్ ప్రమేయమే లేకుంటే ఉలికి పాటు దేనికో..?**

- బల్దియాలో అవినీతి ఎలా రాజ్యమేలుతోంది
- కార్పొరేషన్‌తో దొడ్డిదారిన పొందిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల లెక్క తేలుస్తాం
- పార్లమెంట్ ఎన్నికల్లో నాన్‌లోకల్ వినోద్ కుమార్‌ను వరంగల్ పొలిమేర్లకు తరుముతాం
- దొరల గడీలు బద్ధలైన కుల అహంకారపు మాటలు ఆగడం లేదు
- స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ ఇంటినే అడ్డాగా మార్చుకొని డ్రామా కంపెనీ కార్యకలాపాలు ఎలా నడుపుతున్నావ్ ?
- నిఖార్సయిన నాయకుడు బండి సంజయ్ పై అవాకులు చెవాకులు పేల్చితే ఖబడ్దార్
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్ హెచ్చరిక



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** బంధుప్రీతి లేకుంటే నీ బినామీ అయినా యాదగిరి సునీల్ రావు మేయర్ ఎలా అయ్యాడో చెప్పాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి ఎలా రాజ్యమేలుతుందో స్పష్టం చేయాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్ సవాల్ విసిరారు. సోమవారం ఒక పత్రికా ప్రకటన లో గుగ్గిళ్ళపు రమేష్ ఈ విధంగా పేర్కొన్నారు. విద్యుత్ శాఖ లో అక్రమ ఉద్యోగ నియామకానికి సంబంధించి, వినోద్ కుమార్ ప్రమేయమే లేకుంటే అంతా ఉలిక్కిపాటు దేనికని ప్రశ్నించారు. విద్యుత్ శాఖలో అక్రమ నియామకం పొందిన స్వప్న అనే అసిస్టెంట్ ఇంజనీరు మీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి ఈ అక్రమ ఉద్యోగ నియామకాన్ని నా బంధువు కాదని వినోద్ కుమార్ తప్పించుకుంటున్నాడు తప్ప మీ బీఆర్ఎస్ హయాంలో జరిగినటువంటి ఈ అక్రమ నియామకాన్ని, మీ ప్రభుత్వంలో జరిగినటువంటి లోపాల వ్యవస్థను ఎందుకు ఖండించడం లేదని విమర్శించారు. అవినీతి, బంధుప్రీతి లేకుంటే వినోద్ కుమార్ నాటి ప్రభుత్వంలో జరిగినటువంటి దురాగతాలను ఎందుకు ఖండించడం లేదని, నాటి వ్యవస్థను ఎందుకు తప్పు పట్టడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత నాలుగు సంవత్సరాలుగా మీ ఒత్తిడితో జరిగినటువంటి అక్రమ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలకు సంబంధించి, స్మార్ట్ సిటీలో జరిగినటువంటి అవినీతి అక్రమాల లెక్కను తేలుస్తామని ప్రజా కోర్టులో వినోద్ కుమార్ ను దోషిగా నిలబెట్టే బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకుంటుందన్నారు. దొరల గడీలు బద్దలైన వినోద్ కుమార్ కుల అహంకారపు మాటలు మాత్రం ఆగడం లేదని ఆరోపించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాన్ లోకల్ అయినటువంటి వరంగల్ డ్రామా కంపెనీ అధినేత వినోద్ కుమార్ ను అదే వరంగల్ పొలిమేరలకు బిజెపి కార్యకర్తలు కంకణ బద్ధులై తరుముతారని హెచ్చరించారు. స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ ఇంటినే అడ్డాగా మార్చుకొని డ్రామా కంపెనీ కార్యకలాపాలు ఎలా నడుపుతున్నారని విమర్శించారు. బండి సంజయ్ కుమార్ పై అవాకులు చవాకులు పేల్చితే ఖబర్దార్ అని వినోద్ కుమార్ ను హెచ్చరించారు.అసత్యాలు చెప్పి తప్పుదోవ పట్టిస్తే కరీంనగర్ ప్రజానీకం నేడు బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో లేరని గుర్తుతెరగాలని హితుపలికారు.

# ఇందూర్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు





**బోధన్(జనంసాక్షి):** బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల ఇందూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సంక్రాంతి - సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సంక్రాంతి సంబరాల కొరకు పొలము, మంచి, గుడిసె, బావి, కోళ్ళు, కోళ్ళగూడు, ఎడ్లు, ఎడ్లబండి, చావడి, గొర్రెలు అన్నీ కూడా పల్లెటూరి వాతావరణం తలపించేలా పాఠశాల ఆవరణాన్ని తీర్చి దిద్దారు. మన సాంప్ర దాయాలకు ప్రారంభించారు. బొమ్మలకొలువు ఏర్పాటు చేసి, చిన్నారులకు. భోగిపళ్ళు పోశారు. మరియు పొంగలి ప్రత్యక్షంగా వండి అతిథులకు వడ్డించారు. మరియు అందమైన రంగవళ్ళులతో పాఠశాల ఆవరణాన్ని తీర్చిదిద్ది, అందులో గొబ్బెమ్మలు పెట్టి పిల్లలందరు కూడా పల్లె పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. పంట నూర్పుళ్ళు, డూ డూ బసవన్నతో పాటు గంగిరెద్దులవాడు, హరిదాసు, కోళ్ళ పందాలు తదితర అంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మగ పిల్లలు అందరూ గాలిపటాలు. ఎగురవేస్తూ నృత్యాలు చేశారు. అంతే కాకుండా పండుగ సంబరాలు, వాస్తవిక రూపానికి అద్దం పట్టాయి. ఈ సంద్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగనాథ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం తనకు ఎంతో నచ్చిందని, పండుగ సాంప్రదాయాలు కళ్ళకు కట్టినట్లు చూపించారని, పాఠశాల యాజమాన్యాన్ని సిబ్బందిని ప్రశింసించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు లయన్స్ క్లబ్ గవర్నర్ లక్ష్మి మాట్లాడుతూ, నేటి తరానికి పండుగ సాంప్ర దాయాల గురించి చిన్నా రులకు చక్కటి అవగాహన కల్పించి, మంచి పల్లెటూ రి వాతావరణాన్ని పాఠశాలలో సృష్టించిన పాఠశాల యాజమాన్యాన్ని,సిబ్బందిని అభివందించా రు. పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మా ట్లాడు తూ, కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ఈ సంబరాలకోసం ఎంతో కృషి చేసిన పాఠశాల ప్రిన్సి పల్ పావులూరి సుధారాణి మరియు అధ్యాపక బృం దానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ప్రతినిధులు తల్లిదండ్రులు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అవార్డ్ గ్రహీత డాక్టర్ శరణ్య కు సన్మానం



**రామగిరి(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సావిత్రిబాయి పూలే అవార్డ్ గ్రహీత డాక్టర్ శరణ్య ను స్థానిక గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి దంపతులు ఘ నంగా సన్మానించారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సా మాజిక సంఘ సేవకు రాలు సావిత్రిబాయి పూ లే 193వ జయంతి సందర్భంగా బీసీ సంక్షే మ సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సం యుక్త ఆధ్వర్యంలో 03-01-2024 నాడు హైదరాబాదు లోని రవీంద్రభారతిలో నిర్వహించిన 193వ రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో భాగంగా వివిధ సేవారంగంలో సేవలందించిన మహిళలను సన్మానించడం జరిగింది. దానిలో భాగంగా పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం , కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య ను తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చేతుల మీదుగా సన్మానం అందుకోవడం జరిగింది. 2700 దరఖాస్తులలో 60 మందిని సెలెక్ట్ చేస్తే అందులో కల్వచర్ల గ్రామానికి చెందిన డాక్టర్ శరణ్య కు రావడం చాలా సంతోషకరం అని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి కల్వచర్ల గ్రామానికి మంచి పేరు తేవాలని కోరుకుంటూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని, ప్రతిభ ఉన్న వారికి మా సపోర్ట్ ఎల్లపుడూ ఉంటుందని సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందచేయడం జరిగింది. అనవేని కుమార్,అసం తిరుపతి,మేకల మారుతి, మదశి కనుకయ్య, చింతిరెడ్డి సదారెడ్డి , రంగు రాజబాబు, పిడుగు సతీష్,తీగల శ్రీధర్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థి



**కరీంనగర్ బ్యూరో, జనవరి 08 (జనంసాక్షి)** జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడం ద్వారా ఖ్యాతి లభిస్తుందని పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపకరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి జాతీయ స్థాయి హాకి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ క్రీడా అయిన హాకీ పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి ప్రదర్శించాలని వివిద స్థాయిలలో నిర్వహింపబడే వివిధ పోటీలలో విజయపరంపరను కొనసాగించి భవిష్యత్కు మంచి పునాది వేసుకోవాలని సూచించారు. హాకీలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని తెలిపారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని హాకీ ఆడే ప్రతి క్రీడాకారుడు ద్యాన్చంద్ను ఆదర్శంగా తీసుకొని ఘన విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరిక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైద్రాబాద్లోని జిమ్నా స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ. కృతిక్ పటేల్, 4వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో రాజస్థాన్లో నిర్వహింపబడే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా గొప్ప విషయమని అత్యుత్తమ విజయాలను నమోదు చేసి క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు. విజేతకు పుష్ప గుచ్ఛంతో పాటు అర్హత పత్రంను అందజేసి అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ?

- ఎక్కడ ఆంధ్రా అధికారులు ఎక్కడ దాచారో చెప్పాలి
- మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్




**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** సోమవారం కరీంనగర్ తారక హోటల్ లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ... కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించడం జరిగింది. తొలగించిన తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ ఉందో ఎవరికి అంతుపట్టడం లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతి ఉద్యమకారుడు తెలంగాణ తల్లికి దండ వేసి దండం పెట్టుకున్న తర్వాతనే ఉద్యమంలో భాగస్వాములు అయ్యారు.స్వయంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అదినేత కేసీఆర్ కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ తల్లి విగ్రహం అది. కరీంనగర్ నగరంలో ఎక్కడ ఉందో ఆంధ్ర అధికారులు ఎక్కడ దాచిపెట్టినారో సమాధానం చెప్పాలి. తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు మాజీ పార్లమెంట్ సభ్యులు చొక్కా రావు గ విగ్రహం కూడ అక్కడే ఉండేది. కానీ చుక్కారావు విగ్రహం మాత్రం అనామకంగా మున్సిపల్ వాటర్ ట్యాంక్ లో పెట్టడం జరిగింది. మరి అదే తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడుందో ఇప్పటికీ అంతు చిక్కడం లేదని ఈ ఆంధ్ర అధికారులకు తెలంగాణ తల్లి విగ్రహం అంటే వారికి గౌరవం లేదన్నారు.ఒకేరోజు పనుల ప్రారంభించిన ఇందిరా గాంధీ విగ్రహం తెలంగాణ చౌక్ లో ప్రారంభమైంది అదే రోజు పనులు ప్రారంభించిన తెలంగాణ తల్లి విగ్రహం పనులు ఎందుకు పూర్తి అవడం లేదని దీనిలో ఎవరి కుట్ర ఉందని కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ కుట్రలు ఏమైనా ఇందులో ఉన్నాయా అధికారులు సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలకు సంబంధించినటువంటి విషయం. తెలంగాణ ఉద్యమానికి ఆయువు పట్టు అయిన కరీంనగర్ నగరంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టకుండా జాప్యం చేయడం అంటే ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీయ్యడమే అని ఇప్పటికైనా అధికారులు త్వరగా తెలంగాణ తల్లి విగ్రహ పనులను పూర్తి చేసి ఆవిగ్రహాన్ని అక్కడే ఏర్పాటు చేయాలని లేదంటే తెలంగాణ ఉద్యమకారులతో కలిసి మేమే స్వయంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి పెట్టవలసిన అవసరం ఉందని అధికారులు చేస్తున్నటువంటి తప్పిదాలపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆంధ్ర అధికారి పైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా పాలన అధికారిని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అధికారులు కనుక తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో స్పందించకుంటే తెలంగాణ ఉద్యమకారులతో కలిసి త్వరలోనే అదే స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని నెలకొల్పి తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతానని తెలియజేస్తున్నమాన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, మేకల చంద్రశేఖర్ యాదవ్, తివారి, తూల భాస్కరరావు, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కడుపు లోని భారీ కణతి తొలగించిన డాక్టర్ నాగేశ్వరరావు



**ఎల్లారెడ్డి (జనంసాక్షి):** మహిళ కడుపులో నుండి ఆపరేషన్ ద్వారా భారీ కణతి తొలగించినట్లు వైద్యులు నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ డాక్టర్ నాగేశ్వరరావు పాత్రికేయులతో మాట్లాడుతూ ఎల్లారెడ్డి డివిజన్ లోని నాగిరెడ్డి పెట్ మండలంలోని మాల్ తుమ్మెద గ్రామానికి చెందిన సునీత అనే మహిళ ఆమె భర్త నర్సింలతో కలిసి కడుపు నొప్పితో బాధపడుతూ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు. డాక్టర్ నాగేశ్వరరావు వైద్య పరీక్షలు నిర్వహించగా కడుపులో కణతి ఉందని గుర్తించి సోమవారం ఉదయం ఆపరేషన్ నిర్వహించి 8 కిలల కణతి ని తొలగించినట్లు తెలిపారు.ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిపారు..!


## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంఈఓ



**ఎల్లారెడ్డి రూరల్ (జనంసాక్షి):** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మండల విద్యా వనరుల అధికారి కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘ క్యాలెండర్ ను మండల విద్యాధికారి వెంకటేశం చేతుల మీదగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు వెంకటయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల గురించి నిరంతరం పనిచేస్తామని, విద్యా ప్రణాళికననుసరించి విద్యాభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తామని,ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల ప్రధాన కార్యదర్శి సవాయిసింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కానీరాం, జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నిక

**భీంగల్ ప్రతినిధి(జనంసాక్షి):** భీంగల్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సోమవారం నాడు ఎన్నుకోవడం జరిగింది.గతంలో ఉన్న కార్యవర్గ గడువు ముగియడంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.నూతన భీంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా రావుట్ల సతీష్,ఉపాధ్యక్షుడిగా డిఎస్ రవి,కార్యదర్శిగా సుధాకర్,కోశాధికారిగా మంద గోవర్ధన్ లు ఎన్నికయ్యారు.సభ్యులు నూతన కార్యవర్గానికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్,రాజు,బాగేష్,శ్రీనివాస్, జితేందర్, పురస్తూ లింబాద్రి, బ్రమ్మం, చంద్ర,పృథ్వీరాజ్, బాపురావు,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## పీడీఎస్ బియ్యం అక్రమాలపై చర్యలు

శాఖ నుండి ఎఫ్‌సిఐకి పెండింగ్‌లో ఉన్న కస్టమ్ మిల్లింగ్ బియ్యంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో అక్కడ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెద్ద మొత్తంలో బియ్యం కేటాయింపులు అడిగారని, అయితే డెలివరీలలో పనితీరు తక్కువగా ఉందని ఫిర్యాదు చేశారని వివరించారు. పౌర సరఫరాల సంస్థ జనవరి 31 నాటికి 7.83 లక్షల మెట్రిక్ టన్నుల వానాకాలం బియ్యం యాసంగి సీజన్‌కు 35 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరాలో ఆలస్యం జరుగకూడాదని అధికారులను ఆదేశించారు. దీని కోసం తెలంగాణ మిల్లర్లందరూ రాబోయే రోజులలో దాదాపు 42 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని డెలివరీ చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అందించేందుకు పౌరసరఫరాల సంస్థ రుణాలు తీసుకున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఈ పెట్టుబడిని తిరిగి పొందడం అనేది మిల్లర్లు అవసరమైనంత నాణ్యతలో ఎఫ్‌సిఐకి బియ్యాన్ని పంపిణీ చేయడంపై ఆధారపడి ఉంటుందని ,జాప్యం జరిగితే కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టాన్ని కలిగిస్తుందని అన్నారు. గత 9-10 సంవత్సరాలలో రూ. 58,000 కోట్ల అప్పులు, రూ. 11,000 కోట్ల నష్టాల వలన సివిల్ సప్లైపై భారం పడిందని అన్నారు. ఆలస్యం చేయడం వలన అదనంగా దాదాపు రూ. 3,000 కోట్ల వార్షిక వడ్డీ భారం పడనుందని అన్నారు. సకాలంలో బియ్యం పంపిణీ చేయకుండా మిల్లర్లు పెద్దఎత్తున నిల్వలు ఉంచుకోవడం వల్ల లాభం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఎఫ్‌సీఐకి నిర్ణీత పరిమాణంలో సీఎంఆర్ బియ్యాన్ని పంపిణీ చేయడంలో జాప్యం చేయడం వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కేటాయింపులపై తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి హెచ్చరించారు. ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యం పంపిణీ చేసేందుకు విధానాలను మెరుగుపరచాలని, పక్రియను క్రమబద్ధీకరించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.ఃల్లా కలెక్టర్లు, అధికారులకు విజ్ఞప్తి చేస్తూ, రైతులకు, రాష్ట్ర ఆర్థిక మరియు పౌర సరఫరాల కార్పొరేషన్ యొక్క భవిష్యత్తు కోసం బియ్యం పంపిణీకి ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. లక్ష్యం గడువుకు 21 రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున, లక్ష్యాన్ని సాధించడానికి రోజువారీ లక్ష్యాలను నిర్దేశిరచుకోవాలని ఆయన ప్రతిపాదించారు. దీనికి తోడు పీడీఎస్ బియ్యం నాణ్యత లోపించడంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రాలు కిలో రూ.39కి కొనుగోలు చేసిన బియ్యాన్ని రీసైకిల్ చేయడం లేదా ఇతర అవసరాలకు మళ్లించడం జరుగుతోందని ఆయన గుర్తించారు. పేదలను చేరుకోవడంలో ణిజ్యీకరణను నిరోధించడంలో దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అధిక ధరలకు ఎగుమతి చేసేందుకు మిల్లర్లు పీడీఎస్ బియ్యాన్ని పాలిష్ చేసి రీసైక్లింగ్ చేస్తున్నారనే వార్తలను ప్రస్తావించగా, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి కేసులను అత్యంత సీరియస్‌గా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో బియ్యం బస్తాకు 4-5 కిలోల తక్కువ బియ్యం అందుతున్నట్లు రేషన్ షాపు యజమానుల నుంచి వచ్చిన ఫిర్యాదును కూడా మంత్రి ప్రస్తావించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రేషన్ షాపుల యజమానులు ఎందుకు నష్టపోవాల్సి వస్తుందని, దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బియ్యం సరఫరా విషయంలో ప్రతి జిల్లాలో ఇప్పటి వరకు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలు, సాధించిన విజయాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు, జిల్లా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, తక్కువ కొనుగోళ్లు ఉన్న జిల్లాల్లోని కలెక్టర్లు ఎఫ్‌సీఐకి పంపిణీ చేసిన బియ్యం లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ లను ఆధార్, రేషన్ కార్డు లలోని సమాచారం ఆధారంగా నమోదు చేయడంలో జాగ్రత్త వహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రజాపాలనలోని అభయహస్తం దారఖాస్తులన్నింటి డాటా ఎంట్రీని ఈ నెల 17 వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. ప్రజాపాలన, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, డీ.ఎస్. చౌహాన్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి


జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్



**హుజూరాబాద్(జనంసాక్షి):** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను కొనసాగించాలని సర్వాయి పాపన్నగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ కొనియాడారు. సోమవారం హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహా ప్రతిష్ఠకు ఆయన కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముత్యం శంకర్ గౌడ్ మాట్లా డుతూ...సామాజిక న్యాయం కోసం పోరాడి అన్యాయాన్ని ఎదురించారని, అరాచకాలకు ఎదురునిలిచిన ధీశాలి పాపన్నగౌడ్ అన్నారు. అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన బహుజన నాయకుడన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పెద్దపాపయ్యపల్లి గ్రామంలో సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపనూరు మల్లేశంగౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కలర్ సత్తన్నగౌడ్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ కోడూరుపరుశురాంగౌడ్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బుచ్చన్నగౌడ్, రాష్ట్ర కార్యదర్శి మాటూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొంగోని పెద్దరాజయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల కొమురయ్యగౌడ్, మండల అధ్యక్షులు పెరుమాండ్ల సదానందంగౌడ్, ప్రధాన కార్యదర్శి కందరాజుగౌడ్, గ్రామ వార్డు సభ్యులు, పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** మంకమ్మ తోటకు చెందిన సుఫి స్వచ్ఛంద సంస్థ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా పేద కుటుం బాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశా రు. సుఫి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు చేస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయమని ఇంకా ఇటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి ప్రజలలో మంచి పేరు సంపాదించుకుంటారని ఆశిస్తున్నానని అన్నారు. సంస్థ ప్రతినిధులు రియాసత్ అలీ, మహమ్మద్ అక్బర్, సాజిద్, ఖదీర్, నయీం, మున్న, ఎక్బాల్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.





## రూ. 2. 50 లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా నియోజక వర్గంలోని మహా ముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన బోయిని మల్లేష్ కి రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చే యించారు. మల్లేష్ బ్రెయినికి సంబం ధించి నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రికి తెలుపగా వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి మంజూరు చేయించగా మంత్రి దు ద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి హైదరాబాద్లోని ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంద జేశారు. సీఎం సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా

ఆట

# ఐపీఎల్‌కు సూర్య దూరం!



ఐపీఎల్ ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఐపీఎల్ 2024 ఆరంభ మ్యాచ్‌లకు టీమిండియా స్టార్ బ్యాటర్, మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ దూరమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే చీలమండ గాయంతో బాధపడుతున్న సూర్య.. మరో ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడట. స్పోర్ట్స్ హెర్నియాతో ముంబై బ్యాటర్ ఇబ్బందిపడుతున్నట్లు తెలుస్తోంది. సర్జరీ కోసం జర్మనీ వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దాంతో సూర్య మరి కొన్నాళ్లపాటు క్రికెట్‌కు దూరం కానున్నాడట. 'సూర్యకుమార్ యాదవ్ స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడుతున్నాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో సూర్య చికిత్స పొందుతున్నాడు. 2-3 రోజుల్లో సర్జరీ కోసం మ్యూనిచ్ (జర్మనీ)కు బయలుదేరుతాడు. రంజీ ట్రోఫీ టోర్నీ సహా ఐపీఎల్ 2024 ఆరంభ మ్యాచ్‌లకు సూర్య దూరమవుతాడు' అని ఓ జాతీయ మీడియాకు బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. జూన్‌లోనే టీ20 ప్రపంచకప్ 2024 ఉన్న నేపథ్యంలో ఒకవేళ కోలుకున్నా ఐపీఎల్ 2024లో సూర్యను ఆడించే సాహసం బీసీసీఐ చేయకపోవచ్చు. రిస్క్ ఎందుకనుకుంటే ఐపీఎల్ 2024 మొత్తానికి సూర్య దూరమవుతారు. చీలమండ గాయం కారణంగా సూర్య ఇప్పటికే అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. ఒకవేళ ఐపీఎల్ 2024కు సూర్యకుమార్ యాదవ్ దూరమైతే ముంబై ఇండియన్స్ ఎదురుదెబ్బ తగులుతుంది. ఎందుకంటే ఇప్పటికే కెప్టెన్ హార్దిక్ పాండ్యా గాయంతో ఆటకు దూరంగా ఉన్నాడు. హార్దిక్ ఎప్పుడు జట్టులో చేరుతాడో ఇంకా స్పష్టత లేదు. ఇప్పుడు సూర్యకుమార్ కూడా దూరం అయితే ఇద్దరు కీలక ఆటగాళ్లు లేకుండానే ముంబై ఐపీఎల్ 2024 ఆడాల్సి ఉంటుంది. హార్దిక్ ఆడకుంటే రోహిత్ శర్మ జట్టు సారథ్య బాధ్యతలు అందుకుంటాడు. చూడాలి మరి ఏం జరుగుతుందో. కండరాల్లో నొప్పి లేదా గజ్జల్లో గాయం కావడాన్ని స్పోర్ట్స్ హెర్నియాగా భావిస్తారు. పొట్ట దిగువన తీవ్రమైన నొప్పి రావడాన్ని కూడా స్పోర్ట్స్ హెర్నియాగా పరిగణిస్తారు. ప్రొఫెషనల్ ప్లేయర్లే కాదు.. ఆటలు ఆడే చాలా మందిలో సాధారణంగా ఈ సమస్య ఉంటుంది. హెర్నియా, స్పోర్ట్స్ హెర్నియా వేరు.

## భారత్‌లో స్పిన్నర్లదే ఆధిపత్యం:బెయిర్‌స్టో

ఇంగ్లండ్ క్రికెట్ జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించి ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ముందు, ఇంగ్లండ్ వికెట్ కీపర్ జానీ బెయిర్‌స్టో భారత బౌలింగ్, పిచ్‌లపై కీలక ప్రకటన చేశాడు. దీంతో టెస్ట్ సిరీస్‌కు ముందే తన మాటలతో హీట్ పెంచేశాడు. దీంతో ఇటువైపు నుంచి కౌంటర్ ఎలా ఉంటుందో చూడాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. 5 టెస్టుల్ సిరీస్‌లో భాగంగా తొలి టెస్టు జనవరి 25 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. ఇంగ్లండ్ క్రికెట్ జట్టు జనవరిలో భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో ఇరు జట్లు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆడనున్నాయి. తొలి టెస్టు జనవరి 25 నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం కానుంది. అంతకుముందు, ఇంగ్లండ్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ జానీ బెయిర్‌స్టో ఒక కీలక విషయంతో అప్పుడే హీట్ పెంచేశాడు. ఈ సిరీస్‌లో భారత్ స్పిన్‌కు అనుకూలమైన పిచ్‌లను సిద్ధం చేస్తే.. భారత జట్టు ఫాస్ట్ బౌలింగ్ బలం తగ్గుతుందని బెయిర్‌స్టో సూచించాడు. భారత్ భిన్నమైన పిచ్‌లను తయారు చేయగలదని, ప్రస్తుతం టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలింగ్ అటాక్ చాలా సమర్థంగా ఉన్నందున స్పిన్‌కు వారు సహకరించాల్సిన అవసరం లేదంటూ చెప్పుకొచ్చాడు. భారత్‌లోని పిచ్‌లు మలుపు తిరుగుతాయని తనకు తెలుసు. కానీ, మొదటి రోజు నుంచి మలుపు తిరుగుతాయని చెప్పలేమని అన్నాడు

## ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి తప్పుకున్న రాఫెల్ నాదల్!



స్పెయిన్ బుల్, దిగ్గజ టెన్నిస్ ప్లేయర్ రాఫెల్ నాదల్.. ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024 నుంచి వైదొలిగాడు. గాయం కారణంగా తాను ఆస్ట్రేలియా ఓపెన్ నుంచి తప్పుకుంటున్నట్లు 37 ఏళ్ల నాదల్ ఆదివారం ప్రకటించాడు. చికిత్స, విశ్రాంతి కోసం స్పెయిన్‌కు వెళ్లానున్నాడు. ఇక నాదల్ తప్పుకోవడంతో సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కు టైటిల్ గెలిచే అవకాశాలు మెరుగయ్యాయి. అయితే కార్లోస్ అల్కరాజ్, డేనియల్ మెద్వెదేవ్, అలెగ్జాండర్ జ్వెరెవ్ మరియు జానిక్ సిన్నర్‌లను జాకో ఎదుర్కోవాల్సి ఉంటుంది. 'బ్రిస్బేన్‌లో ఆడిన మ్యాచ్‌లో కండరాల్లో నొప్పి వచ్చింది. మెల్‌బోర్న్ వచ్చాక స్కాన్ తీయించుకుంటే.. చీలిక ఉన్నట్లు తెలిసింది. ఇదివరకు గాయమైన భాగంలో ఇది కానందుకు సంతోషం. ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024లో ఆడేందుకు సిద్ధంగా లేను. చికిత్స కోసం స్పెయిన్‌కు వెళ్తున్నా. పునరాగమనం కోసం గతేడాది ఎంతో కష్టపడ్డా. కానీ మళ్లీ గాయం అయింది. మెల్‌బోర్న్‌లో ఆడలేకపోవటం నిరాశ కలిగించేదే. త్వరలోనే కోర్టులోకి వస్తా' అని రాఫెల్ నాదల్ తెలిపాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ 2023 రెండో రౌండ్లో ఓటమి తర్వాత తుంటి గాయం, శస్త్రచికిత్స కారణంగా రాఫెల్ నాదల్ గతేడాది కోర్టులోకి రాలేదు. ఇటీవల జరిగిన బ్రిస్బేన్ టోర్నీతో పునరాగమనం చేశాడు. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా ఆటగాడు జోర్డాన్ థాంప్సన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఓడిపోయాడు. ఆ మ్యాచ్ సందర్భంగా ఎడమ కాలి కండరాల గాయానికి గురయ్యాడు.

## టెస్టులకు క్లాసెన్ గుడ్‌బై..



దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినట్లు తెలిపాడు. తన రిటైర్మెంట్ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని 32 ఏళ్ల క్లాసెన్ చెప్పాడు. తాను తీసుకున్న ఈ నిర్ణయం చాలా కఠినమైందని, తన ఫేవరెట్ ఫార్మాట్ నుంచి అర్ధంతరంగా తప్పుకుంటున్నందుకు చాలా బాధగా ఉందని క్లాసెన్ పేర్కొన్నాడు. 2019 నుంచి 2023 మధ్య దక్షిణాఫ్రికా తరపున నాలుగు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. 'టెస్ట్‌ల నుంచి తప్పుకునే విషయమై ఆలోచిస్తూ.. కొన్ని నిద్రలేని రాత్రులు గడిపా. సరైన నిర్ణయం తీసుకుంటున్నానా? అని చాలా ఆలోచించా. చివరకు నేను టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అవ్వాలని నిర్ణయించుకున్నాను. ఇది చాలా కష్టమైన నిర్ణయం. ఎందుకంటే ఇది నాకు ఇష్టమైన ఫార్మాట్' అని హెన్రిచ్ క్లాసెన్ తెలిపాడు. 4 టెస్ట్‌ల్లో క్లాసెన్ 104 పరుగులు మాత్రమే చేశాడు. 10 క్యాచ్‌లు, 2 స్టంపౌట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. క్లాసెన్ 2019లో టెస్ట్ ఫార్మాట్‌లోకి అడుగుపెట్టిన సమయంలో క్వింటన్ డికాక్ అప్పటికే జట్టులో స్థిరపడిపోయాడు. దాంతో క్లాసెన్‌కు సరైన అవకాశాలు రాలేదు. విధ్వంసకర ఆటగాడు అనే ముద్ర కూడా సెలెక్టర్లు టెస్ట్ జట్టులోకి ఎంపిక చేయక పోవడానికి ఇంకో కారణం. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో హెన్రిచ్ క్లాసెన్‌కు మంచి రికార్డు ఉంది. 85 మ్యాచ్‌ల్లో 46.09 సగటుతో 5347 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు ఉండగా.. కెరీర్-బెస్ట్ స్కోర్ 292. వన్డే, టీ20ల్లో కూడా క్లాసెన్‌కు మంచి రికార్డు ఉంది. 54 వన్డేల్లో 4 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలతో 1723 పరుగులు చేశాడు. 43 టీ20ల్లో 4 అర్ధ సెంచరీలతో 722 పరుగులు చేశాడు.




## షకీబ్‌పై విమర్శల వెల్లువ


బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్ ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నాడు. అలాగే, బరిలో నిలిచి, ఎన్నికల్లో విజయం కూడా సాధించాడు. షకీబ్ బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో మగుర్-1 స్థానం నుంచి అవామీ లీగ్ టిక్కెట్‌పై పోటీ చేశాడు. ఈ ఎన్నికల్లో ఆయన విజయం సాధించాడు. అయితే, ప్రస్తుతం ఆయనకు సంబంధించిన ఓ వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో షకీబ్ ఎన్నికల ప్రచారంలో ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ అతను కోపంతో తన అభిమానిలో ఒకరిని చెంపదెబ్బ కొట్టాడు. దీంతో షకీబ్‌పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఎన్నికల్లో షకీబ్ తన సమీప ప్రత్యర్థి ఖాజీ రెజుల్‌ను ఓడించాడు. ఈ ఎన్నికల్లో షకీబ్‌కు 185,388 ఓట్లు రాగా, ప్రత్యర్థి ఖాజీకి 45,993 ఓట్లు మాత్రమే వచ్చాయి. క్రికెటర్‌గానే కాకుండా ఇప్పుడు షకీబ్‌ను ఎంపీగా కూడా పిలవనున్నారు. షకీబ్ ఎంపీ అయ్యాడన్న వార్తతో అతడికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఈ వీడియో ఎన్నికల రోజు నాటిదిగా చెబుతున్నారు. షకీబ్ తెల్లటి కుర్తా-పైజామా ధరించాడు. అతను ఓ ప్రదేశానికి వెళుతున్న సమయంలో ఒక అభిమాని అతనిని గట్టిగా పట్టుకునేందుకు ప్రయత్నించాడు. దీంతో ఒక్కసారిగా షాక్ అయిన షకీబ్.. ఆ అభిమానిని చెంపదెబ్బ కొట్టాడు. ఈ వీడియో ఎప్పటిది, ఎక్కడి నుంచి వచ్చిందో స్పష్టంగా తెలియదు. అయితే ఓటింగ్ సమయంలో బూత్‌కు వెళుతున్న సమయంలో షకీబ్ తన అభిమానిలో ఒకరిని కొట్టాడని చెబుతున్నారు. బంగ్లాదేశ్‌లో ఆదివారమే ఓటింగ్ జరగగా, అదే రోజు ఓట్లను లెక్కించారు. దీంతో ఈ ఎన్నికల్లో షకీబ్ ఎంపీగా ఎన్నికయ్యాడు. షకీబ్ ఈ వీడియోలో చాలా కోపంగా కనిపించాడు. అలాగే, మైదానంలోనూ తన కోపాన్ని ప్రదర్శించిన ఎన్నో వీడియోలు సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంటాయి. బంగ్లాదేశ్‌లో దేశవాళీ క్రికెట్ ఆడుతున్న సమయంలో, ఒక మ్యాచ్‌లో అంపైర్ షకీబ్ అప్పీల్‌పై బ్యాట్స్‌మన్‌ను ఔట్ చేయలేదు. దీంతో కోపోద్రేకంలో స్టంప్‌లను తన్ని వాటిని పడేశాడు. మరో మ్యాచ్‌లో అంపైర్‌తో బహిరంగంగా పోట్లాడుతూ కనిపించాడు. ఢాకా ప్రీమియర్ లీగ్‌లో అంపైర్‌తో షకీబ్ చేసిన గొడవ కారణంగా క్రికెట్ బోర్డు అతనిని సస్పెండ్ చేసింది.




## ఓజి చిత్రంపై పుకార్లు అబద్ధం

పవన్‌కల్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో డి.వి.వి దానయ్య నిర్మిస్తోన్న 'ఓజీ' చిత్రంపై వస్తున్న పుకార్లను నిర్మాణ సంస్థ ఖండించింది. సినిమా నిర్మాణ బాధ్యతలు వేరే ప్రొడక్షన్ హౌస్ చేతికి వెళ్లాయంటూ జరుగుతున్న ప్రచారంపై చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ స్పందించింది. 'ఓజీ' మా సినిమా. ఎప్పటికీ మాదే. ఈ సినిమా ఎలా ఉండబోతుందో మాకు స్పష్టత ఉంది. ఆ దిశగా ముందుకు సాగుతున్నాం. ఆకలితో ఉన్న చిరుత దేనిని వదిలిపెట్టదు' అని ట్వీట్ చేసింది. జపాన్, ముంబై బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతోంది. పవన్ సరసన ప్రియాంకా ఆరుల్ మోహన్ కథానాయికగా కనిపించనున్నారు. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, శ్రియా రెడ్డి, ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవన రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల షూటింగ్ కాస్త ఆలస్యమవుతోంది. ఇప్పటికే 60 శాతం చిత్రీకరణ పూర్తైనట్లు సమాచారం. గత ఏడాది హంగ్రి చీతా పేరుతో విడుదల చేసిన గ్లింప్స్ ఎంతగా ఆదరణ పొందిందో తెలిసిందే!

## హనుమాన్ వసూళ్లలో 5 చొప్పన అయోధ్యకే




చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయే ఘట్టం అయోధ్య రామమందిర నిర్మాణం. అటువంటి గొప్ప ఆలయ ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉందని నటుడు చిరంజీవి అన్నారు. ఈ నెల 22న కుటుంబ సమేతంగా రామ మందిర ప్రారంభోత్సవానికి అయోధ్య వెళ్తున్నాను. ఈ 'హను-మాన్' సినిమాకు అమ్ముడుపోయిన ప్రతి టికెట్ నుంచి అయిదు రూపాయలు అయోధ్య రామమందిరానికి కానుకగా ఇవ్వనున్నట్టు నిర్మాత ప్రకటించారు. ఇది నిజంగా హర్షణీయం' అని చిరంజీవి అన్నారు. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో కె.నిరంజన్‌రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 'అమ్మానాన్నల తర్వాత నేను అమితంగా ఆరాధించే దైవం హనుమాన్. ఇది ఆయన నేపథ్యంతో కూడిన సినిమా కావడం నేను రావడానికి తొలి కారణమైతే, నా ముందు డైపర్‌లు వేసుకునే స్థాయినుంచి డయాస్ ఎక్కి మాట్లాడే స్థాయికి వచ్చిన తేజా ఇందులో హీరో కావడం మరొక కారణం. దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఇంకో కారణం. హనుమ అంటే ఒక ఇన్‌స్పైరింగ్ పర్సనాలిటీ. థియేటర్లు తక్కువగా దొరికినా పర్లేదు. ఇది పరీక్షా సమయం. కంటెంట్ బావుంటే విజయాన్ని ఎవరూ ఆపలేరు' అని చిరంజీవి అన్నారు. 'చిరంజీవిగారునా జీవితంలో లేకపోతే నేను ఇక్కడ ఉండేవాడ్ని కాదు. నన్ను హీరోగా నిలబెట్టిన ప్రశాంత్‌వర్మ ఈ సినిమాతో నన్ను సూపర్‌హీరోని చేశాడు. రామ్‌చరణ్‌కి రాజమౌళి, రవితేజకు పూరీజగన్నాథ్, ఈ తేజాకు ప్రశాంత్‌వర్మ అని సగర్వంగా చెబుతున్నా. నేను ఉత్సవవిగ్రహాన్ని మాత్రమే. మూలవిరాట్ ప్రశాంత్‌వర్మ..' అని హీరో తేజా అన్నారు. 'సినిమా తీయడం పెద్ద యుద్ధం. ఈ యుధంలో నేను వాడిన ఆయుధం తేజా. అందరూ కష్టపడి పనిచేశారు. ఇది హనుమంతులవారి కథ కాదు. ఒక సామాన్యుడికి ఆంజనేయ శక్తులొస్తే ధర్మంకోసం ఎలా పోరాడాడు




# సంక్రాంతిబరిలో అగ్రహీరోలు

సంక్రాంతికి థియేటర్లు అన్నీ కళకళలాడనున్నాయి. చాలారోజుల తర్వాత సీనియర్ హీరోలు అయిన వెంకటేశ్, నాగార్జున.. సంక్రాంతి బరిలో పోటీకి దిగుతున్నారు. ఇక వీరితో సూపర్ స్టార్ మహేశ్ బాబు కూడా యాడ్ అయ్యారు. వీరితో పాటు కంటెంట్‌ను నమ్మి బరిలోకి దిగుతామంటూ యంగ్ టాలెంట్ తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కూడా సిద్ధమయ్యారు. ఇక సంక్రాంతి రేసులో నిలబడిన తెలుగు సినిమాలకే థియేటర్లు దొరకక ఇబ్బందులు పడుతుంటే.. ఒక తమిళ డబ్బింగ్ చిత్రం కూడా పోటీకి సిద్ధమయ్యింది.ముందుగా సంక్రాంతి బరిలో దిగనున్న అన్ని సినిమాల్లో 'గుంటూరు కారం'కే ఎక్కువగా హైప్ క్రియేట్ అయ్యింది. టాలీవుడ్‌లో మహేశ్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌కు ఒక రేంజ్‌లో క్రేజ్ ఉంది. ఇప్పటివరకు వీరి కాంబినేషన్‌లో రెండు సినిమాలు రాగా.. హ్యాట్రిక్ చిత్రంగా తెరకెక్కింది 'గుంటూరు కారం'. జనవరి 12న విడుదల కానున్న ఈ సినిమాలో మహేశ్ బాబుకు జోడీగా శ్రీలీల నటించింది. సెకండ్ హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటించింది. ప్రకాశ్ రాజ్, ఈశ్వరి రావ్, జగపతి బాబు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే 'గుంటూరు కారం'కు తమన్ అందించిన మ్యూజిక్.. ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. గుంటూరు కారం'తో పోటీ అయినా పరవాలేదని, తమ కంటెంట్ మీద తమకు నమ్మకంతో ఉందని అదే రోజు విడుదలకు సిద్ధమయ్యారు 'హనుమాన్' మేకర్స్. తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ మూవీ కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల అవ్వనుంది.




తెలుగులో మొదటి సూపర్ హీరో సినిమాగా తెరకెక్కిన 'హనుమాన్'.. 'గుంటూరు కారం'కు పోటీగా థియేటర్లను దక్కించుకునే ప్రయత్నంలో ఉంది. ఇప్పటికే విడుదలయిన ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. అమృతా అయ్యర్, వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్.. ఈ మూవీలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జనవరి 12న పోటీలో నలిగిపోకూడదనే ఉద్దేశ్యంతో జనవరి 13న తన సినిమా 'సైంధవ్'ను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు వెంకటేశ్. తన కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్'ను 'హిట్' ఫ్రాంచైజ్ ఫేమ్ శైలేష్ కొలను డైరెక్ట్ చేశాడు. ఇప్పటికే విడుదలయిన ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే సినిమాలో సెంటిమెంట్‌తో పాటు వయొలెన్స్, యాక్షన్ కూడా ఉండనుందని అర్థమవుతోంది. ఇక 'సైంధవ్'లో వెంకీ మామకు జోడీగా శ్రద్ధా శ్రీనాథ్ నటించగా.. బేబీ సారా కీలక పాత్రలో కనిపించనుంది. ఆండ్రియా, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధికీ.. ఇతర కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేశ్‌తో పాటు మరో సీనియర్ హీరో నాగార్జున కూడా ఈసారి సంక్రాంతిలో పోటీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు. విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ నాగ్ నటించిన చిత్రమే 'నా సామిరంగ'. ఈ మూవీ జనవరి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమయ్యింది. నాగార్జునతో పాటు అల్లరి నరేశ్, రాజ్ తరుణ్‌లు కూడా ఈ మూవీలో నటిస్తున్నారు. అషికా రంగనాథ్ హీరోయిన్‌గా కనిపించనుంది. కీరవాణి అందించిన మ్యూజిక్.. విలేజ్ ఫీల్ ఇస్తుందని విడుదలయిన పాటలు విన్న ప్రేక్షకులు అనుకుంటున్నారు. ఇక జనవరి 12న రెండు తెలుగు చిత్రాలకు పోటీగా ఒక తమిళ చిత్రం కూడా సందడి చేయడానికి సిద్ధమయ్యింది. అదే శివకార్తికేయన్ హీరోగా నటించిన 'అయాలన్'. ఈ మూవీ ఎంతోకాలంగా పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్‌లోనే ఆగిపోయింది.,÷నైల్‌గా రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ.. జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదలయ్యి.. ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసింది. వీటితో పాటు ధనుష్ నటించిన 'కెప్టెన్ మిల్లర్' కూడా జనవరి 12న విడుదల అవ్వాల్సి ఉంది. కానీ తెలుగులో భారీ పోటీ ఉండడం వల్ల కేవలం తమిళనాడులో మాత్రమే విడుదల అవుతున్నట్టు సమాచారం

జనంసాక్షి సినిమా

## వ్యూహం విచారణ నేటికి వాయిదా

ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో రూపొందిన 'వ్యూహం' సినిమా విడుదలపై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. ఈ సినిమాపై చిత్ర నిర్మాత దాసరి కిరణ్ కుమార్ వేసిన పిటిషన్ ను హైకోర్టు ఈరోజు విచారించింది. ఈ సందర్భంగా సినిమా సెన్సార్ సర్టిఫికెట్ తో పాటు రికార్డ్స్ ను కోర్టుకు సెన్సార్ బోర్డు సమర్పించింది. అయితే సెన్సార్ బోర్డు ఇచ్చిన రికార్డులను చూసిన అనంతరం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

## విజయ్ దేవరకొండ..రష్మికల పెళ్లి పుకార్లు..షికారు


చిత్రరంగంలో పుకార్లు సమజమే. కొన్ని పుకార్లు అప్పుడప్పుడూ నిజం అవుతుంటాయి. అయితే కొన్నిసార్లు వీటిని తట్టుకోవడం కూడా కష్టమే. టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.



# ఇసుక వాసురుడు ఎక్కడ?

**పొంగులేటి, తుమ్మల అనుచరులపై దాడులు తెగబడిన వాసుపై చర్యలేవీ?**

**మాజీ మంత్రి అండతో ప్రతిపక్షాలపై దాడులకు తెగబడ్డ రౌడీమూక కోసం గాలింపు**



ఓ బాధితుడు పోలీస్ స్టేషన్‌కు రాసిన లెటర్ ఇదీ..



**ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఖమ్మం కేంద్రంగా ఉన్న మాజీ మంత్రి అనుచరుడు వాసు అక్రమ ఇసుక దందాకు పాల్పడ్డాడని అనేక ఆరోపణలున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజక వర్గ మాజీ యంఎల్ఏ సహకారంతో మాజీ మంత్రితో పాటు పిఎ సహకారంతో అక్రమ దందాకు తెగబడ్డాడని ఆరోపణలున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీలకు కేటాయించబడ్డ ఇసుక ర్యాంపులను గ్రామసభలు నిర్వహించి మద్యం పోయించి వారిని బానిసలుగా లోబర్చుకొని యజమానులనే కూలీలుగా మార్చి వారిపై భౌతిక దాడులకు పాల్పడిన ఘటనలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. అక్రమ ఇసుక దందాలో మైనింగ్ అధికారులు గాంధారి పాత్ర పోషించారు. మైనింగ్ శాఖలో ఆర్ఐ ఉన్న కూడా నిరుపయోగమే అనే చందంగా ఆనాడు విధులు నిర్వహించారు. అతను కేవలం ఆఫీస్ విధులతో పాటుగా , ఇసుకాసురులు ఇచ్చే విందుల్లో తప్పా మరెక్కడ కానరాడనే ఆరోపణలున్నాయి. సిసి కెమెరాలు ఏర్పాటు చేయకుండా ఇష్టారీతిన తవ్వుకోమని అధికారులు వదిలేసారు. దాంతో ఒక బిల్లు పై పదుల స్థాయిలో ఇసుక లారీ లోడులు అక్రమంగా తరలి వెళ్లేవి. బీఆర్ఎస్ పార్టీ ని అడ్డు పెట్టుకొని ఆడిందే ఆట పాడిందే పాటగా అక్రమ దందాను కొనసాగించాడు. అడ్డొచ్చిన పోలీసు అధికారులను మాజీ డిసిపి ద్వారా హెచ్చరికలు జారీ చేయించాడు. దాంతో పోస్టింగ్ భద్రతతో పాటుగా నిత్యం పైసలతో ఇల్లు చక్క పడుతుందని కొందరు అధికారులు , పోలీసులు భావించారు. అక్రమ ఇసుక దందాకు అడ్డొస్తున్నారని నాడు భద్రాద్రి ఎస్పిగా ఉన్న సునీల్ దత్ తో పాటు పవర్ ఫుల్ ఆఫీసర్ గా పేరున్న ఏఎస్పి రోహిత్ రాజ్ ను బదిలి చేయించారని సమా చారం. వీరిద్దరు ఉంటే ఇసుక అక్రమ దందా కొనసాగే అవకాశం లేనందున వీరిద్దరి బదిలీ నాడు తప్పనిసరైంది. వాసు ఉల్లి గడ్డల వ్యాపారం నుంచి ఒక్కసారిగా కోట్ల రూపాయల వ్యాపారంలోకి అడుగు పెట్టాడు. అడ్డొచ్చిన విలేకరులను , పోలీసులను ఎవరు అడ్డొచ్చినా కాని మాజీ మంత్రి అండదండలతో పెట్రేగిపోయాడు. మాజీ మంత్రి పువ్వాడ ఓటమికి వాసు లాంటి వాళ్లు కూడా ప్రధాన కారణం. కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడి బీఆర్ఎస్ పార్టీకి కోట్లల్లో అనధికారిక ఫండ్ ఇచ్చే స్థాయికి వచ్చాడని సమాచారం. ఇసుకను బ్లాక్ చేయడం అత్యధిక ధరకు అమ్మడం అతని ఆనవాయితీగా మారింది. ఆంధ్రా నుంచి జీరో లో ఇసుక తోలడాన్ని నిరసిస్తూ బిజేపి శ్రేణులు మధిర సమీపంలో ఆందోళన నిర్వహించారు. ఆందోళన చేస్తున్న బిజేపి శ్రేణులపై వాసు ముఠా కత్తులతో తెగబడి దాడులు చేసింది. అంతటి ఘోరానికి పాల్పడిన కాని రౌడీ మూకల పై నామ మాత్రపు కేసు పెట్టి నాటి మధిర పోలిసులు మమా అనిపించారు. బైపాస్ రోడ్డు లో ఆఫీస్ ఏర్పాటు చేసి నకిలీ వే బిల్లులను సృష్టించే వాడని ఆరోపణ ఉంది. బైపాస్ లో ట్రాఫిక్ జాం కు కారకుడైయ్యాడు. అతని లారీలు ఆగడం వల్ల అక్కడ ఎన్నో ప్రమాదాలు సంభవించాయి. పొంగులేటి, తుమ్మల అనుచరులు వారికి అనుకూలంగా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే వారి ఇండ్ల పైకి వెళ్లి దాడులు చేసి వారు ఆత్మహత్యయత్నానికి పాల్పడే విధంగా వేధించాడు. బాధిత కుటుంబాలకు దయాకర్ రెడ్డి పరామర్శించిన దాఖలాలు ఉన్నాయి. పొంగులేటి ఫోనులో పరామర్శించిన దాఖలాలు ఉన్నాయి.

లారీ యూనియన్ తో ఏ మాత్రం సంబంధం లేని వాసు మాజీ మంత్రి అండతో లారీ అసోసియేషన్ లో వేలు పెట్టి అందులో ఉన్న కొందరిని లోబర్చుకొని హుందాగా , గౌరవ ప్రదంగా అసోసియేషన్ నడుపుతున్న యూనియన్ నాయకులను , లారీ ఓనర్లను బజారున పడేసాడు. ఆ కార్యక్రమాలకు మాజీ మంత్రిని ఆహ్వానించి తన పెద్దరికం ప్రదర్శించాడు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున మాజీ మంత్రి ఓటమి ఖరారైన తర్వాత తుమ్మల విజయ తీరాలకు చేరుతున్న సంధర్భంలో అతని తల్లి తుమ్మలను కలిసే ప్రయత్నం చేసింది. ఆ సమయంలో అక్కడే ఉన్న లారీ యూనియన్ నాయకులు , వాసు బాధితులు అతని తల్లి పై దాడి చేసేంత పని చేసారు. వారి ఆగ్రహాన్ని గమనించిన పోలీసులు ఆమె అక్కడి మహిళా పోలీసుల ద్వారా బయటికి గెంటారు. మాజీ మంత్రి బంధువులతో కలిసి పినపాక మాజీ యంఎల్ఎకు చేదోడు వాదోడుగా ఉండి కావాల్సినంత ఇసుకను తోడుకున్నాడు. తుళ్లూరి బ్రహ్మయ్య పై జరిగిన దాడిలో సైతం ఇసుక లారీలు నడిపే ముఠా ప్రమేయం ఉన్నట్లు సమాచారం. పొంగులేటి కి, తుమ్మలకు అనుకూలంగా పోస్టింగులు పెట్టిన వారిని భౌతికంగా దాడులకు పాల్పడ్డ ఇసుకాసురుడు పై కఠిన చర్యలు తీసుకొని అతని అక్రమ దందా పై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నారు.

# జీవో 50ని వెనక్కి తీసుకోవాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు**

**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** నూతన హైకోర్టు భవన నిర్మాణానికి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలు కేటాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన జీవో నెం. 50ని వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు డిమాండ్ చేశారు. ఆ భూమిని తీసుకుంటున్నట్లు కూడా కనీసం సమాచారం ప్రభుత్వం యూనివర్సిటీకి ఇవ్వలేదని, సమాచారం లేకుండా ప్రకటించారని, హైకోర్టు కేటాయిస్తున్నట్లు జీవో ఇచ్చారని తెలిపారు. ఈ 100 ఎకరాలు భూమిలో ఉద్యానవన యూనివర్శిటీ భూమి 57. 5 ఎకరాలు, వ్యవసాయ యూనివర్శిటీ భూమి 42.5 ఎకరాల భూమిని హైకోర్టు కేటాయిం చారని, ఈ భూమిని హైకోర్టు కేటాయించడం అంటే విద్యార్థుల చదువులకు నష్టం చేయడమే విద్యార్థుల పరిశోధనలు కోసం, అభివృద్ధి కోసం ఈ భూమిని ఉపయోగించాలని, అలాంటిది కనీసం యూనివర్శిటీ అధికారులను ,విద్యార్థులను స్పందించకుండా యూనివర్శిటీకి తెలియకుండా భూమి కేటాయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. దీనిపై యూనివర్శిటీ అధికారు లు కోర్టుకు వెళ్లాలని కోరారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కూడా భూమిని తీసుకోవాలని అనుకున్నప్పుడు అప్పటి విసి రఘువీర్ రెడ్డి అడ్డుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రెగ్యులర్ వీసీ లేకపోవడం, ఐఎఎస్ అధికారి రఘునం దన్ రావు ఇంచార్జ్ విసిగా ఉండటం వల్ల కనీసం అభ్యంతరం తెలుపలేదని, తక్షణమే యూనివర్శిటీ భూములను యూనివర్శిటీకే ఇవ్వాలని, హైకోర్టు భవనానికి వేరే చోట నిర్మించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

- **గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**




**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి నిర్వహిస్తోందని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను తీర్చడానికి తక్షణ పరిష్కార మార్గాన్ని చూపడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు నిర్వహిస్తారని, అధికారులందరూ తప్పకుండా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు.

## రైతుబంధు నిధులను విడుదల చేయండి

- **రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి తెలంగాణ రైతు ఐక్యవేదిక వినతి**



**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాద్ లోని సచివాలయంలో సోమవారంనాడు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. యాసంగి వ్యవసాయ పంట పనులు ప్రారంభమైన ప్రస్తుత తరుణంలో రైతులకు పంట అవసరాల నిమిత్తం రైతుబంధు డబ్బులను రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా రైతుబంధు డబ్బుల విషయంలో రైతులు ఆందోళనకు గురి కావొద్దని, రైతుబంధు నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, త్వరలోనే రైతుబంధు డబ్బులను విడుదల చేస్తామని హామీని ఇచ్చినట్లు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# గెలుపొందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మెమెంటోలు అందజేత



**ఎల్బీనగర్, జనవరి 8 (జనంసాక్షి) :** బివిఎన్‌రెడ్డినగర్‌లో సుధాకర్ రెడ్డి బ్యాడ్మింటన్ అకాడమీలో మూడు రోజుల నుంచి బ్యాడ్మింటన్ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు మెమెంటోస్‌ను తెలంగాణ టూరిజం పూర్వ చైర్మన్, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ వైస్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, జీఎస్టీ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ కమిషనర్ పద్మశ్రీ, బ్యాడ్మింటన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్రావు కలిసి మెమెంటోస్ అందజేశారు. ఈ టోర్నమెంట్లో పాల్గొన్న 300 మంది క్రీడాకారులు 30-35ప్లస్ 40-45 ప్లస్ 50-55 ప్లస్ 60-65 ప్లస్ 70-75 ప్లస్ ఏజ్ లిమిట్‌తో పాల్గొన్నారు. పురుషుల సింగిల్స్ విభాగం 35 ప్లస్‌లో మోహన్ సుబ్రహ్మణ్యం, పురుషుల డబుల్స్ విభాగంలో ఉదయ్ అండ్ మోహన్ గెలుపొందారు. మహిళల సింగిల్స్ విభాగంలో హరిత దండు, ఉమెన్ డబుల్ స్లో మంజు అండ్ లీల గెలుపొందారు. 75 ప్లస్ లో మెన్ సింగిల్ లో గెలుపొందిన క్రీడాకారుడు రాజలింగం పురుషుల డబుల్స్‌లో రాజలింగం, నర్సయ్య గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, యువిఎన్ బాబు, ప్రభాకర్ రెడ్డి చైర్మన్ డి.ఎస్.పి.ఎ, రవిబాబు, ప్రెసిడెంట్ భద్రాద్రి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉప్పల రెడ్డి సెక్రెటరీ ఖమ్మం బ్యాడ్మింటన్ అసోసియేషన్ సంజీవ్ కుమార్ అడిషనల్ డిసిపి వరంగల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆఫ్ ది టోర్నమెంట్, డాక్టర్ సావిత్రి పాల్గొన్నారు.

**బోనాలు సమర్పించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని హయత్ నగర్ మండలం మర్పల్లి గ్రామంలో సాయి శ్రీనివాస బాటిల్స్ కంపెనీలో ఎల్లమ్మ తల్లికి ఉప్పల శ్రీనివాస్ గుప్త బోనాలను సమర్పించారు. మర్పల్లిలోని ఎల్లమ్మ తల్లికి రెండు బోనాలను సమర్పించిన అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, తెలంగాణలో ఉన్న సకల జనులంతా చల్లంగా ఉండాలని ఎల్లమ్మ తల్లిని శ్రీనివాస్ గుప్తా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీలో పనిచేసే కార్మికులు, ఐవీఎఫ్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరేష్ గుప్తా ఉప్పల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




**ఎల్బీనగర్, జనవరి 8 (జనంసాక్షి) :** కొత్తపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్‌ను ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఆవిష్కరించారు. అనంతరం మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట మారుతినగర్‌లోని కమ్యూనిటీ హాల్లో కొత్తపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణను, ఆర్థోపెటిక్ మెడికల్ క్యాంపును ఎమ్మెల్సీ దయానంద్ గుప్తతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజయ్యగుప్త జనరల్ సెక్రెటరీ వెంకటేశం గుప్తా, కొత్తపేట ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు, అతిథులుగా వచ్చిన నేతి రాములు, చీకటిమల్ల అశోక్, సురేందర్ గుప్తా, ఎల్బీ కుమార్, రమణయ్య, నరేష్ గుప్తా, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## స్టార్మ్ వాటర్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలి





- **జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్, జనవరి 08 (జనంసాక్షి):** స్టార్మ్ వాటర్ నాలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అధికారులను ఆదేశించారు. సోమవారం యాకుత్ పుర నియోజకవర్గం లో కమిషనర్ స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ తో కలిసి పలు నాలా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ తలాబ్ కట్ట నాలా పనులను పరిశీలించారు. పూర్తి కావడానికి భూసేకరణ చేయాలని ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ ను కోరగా ఆస్తుల సేకరణ పూర్తి చేసి మిగిలిపోయిన పనిని పూర్తి చేయాలని అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలిక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం కమిషనర్ రెయిన్ బజార్ నాలా పనులను పరిశీలించారు. వాటర్ లాగింగ్ లేకుండా చేయాలని ఆదేశించారు. యాకుత్ పుర లో రైల్వే ట్రాక్ కు ఆనుకొని ఉన్న మురుగు కాల్వ పాత రిటర్నింగ్ వాల్ ను పునరుద్ధరించి పనులను చేపట్టాలని అన్నారు. యకుత్ పుర లో వెహికిల్ అండర్ పాస్ నిర్మాణ పనులు జరగుతున్న నేపథ్యంలో వియుపి వర్షపు నీరు నిల్వ లేకుండా ఇప్పుడే నివారణకు చర్యలకు తగిన ప్రణాళిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఎస్.ఈ దత్తు, జోనల్ కమిషనర్ వెంకన్న, మెయింటెనెన్స్ ఎస్.సి, కార్పొరేటర్లు మహమ్మద్ వాసి, డాక్టర్ సమీనా, నస్రీన్ సుల్తానా, ముజఫర్, అల్మదార్ వాలజహి శాఫా త్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం, టీఎస్పీఎస్సీ కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- **టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి**
- **17 పార్లమెంట్ స్థానాల్లో బీఎస్పీ పోటీ**
- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్**






**నాగర్ కర్నూల్, జనవరి 8 (జనంసాక్షి) :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి,అక్రమాలు టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమీక్షా సమావేశంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంలో వేల కోట్లకు టెండర్లు దక్కించుకొని,నాసిరకంగా పనులు చేసిన కన్స్ట్రక్షన్ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ లో జరిగిన కుంభకోణంపై దర్యాప్తు జరపాలని అన్నారు. టీఎస్పీఎస్సీ పరీక్షా పేపర్లు లీక్ చేసిన అప్పటి ఛైర్మెన్, సభ్యులను కాపాడడం కోసమే గత ప్రభుత్వం సిట్ వేసిందని ఆరోపించిన ఆయన ఇప్పటి వరకూ సిట్ ఎవరినీ ప్రశించలేదన్నారు.టీఎస్పీఎస్సీని తక్షణమే ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేపట్టాలని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ విపరీతంగా జరిగిందన్నారు.కేసీఆర్ దొర పాలన పోయి మరో దొర పాలన వచ్చిందే తప్ప,బహుజనుల ఎటువంటి న్యాయం జరుగలేదన్నారు. ధరణి పోర్టల్ రద్దు చేస్తామన్న గత హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను బలవంతంగా ప్రభుత్వం గుంజుకొని హైదరాబాద్ చుట్టుపక్కల రియల్ ఎస్టేట్ పేరుతో బడా కంపెనీలకు ఎకరాకు రూ.100 కోట్లకు అమ్ముకుందని ఆరోపించిన ఆయన తిరిగి ఆ భూములు పేదలకు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న హాస్టల్ మెస్ చార్జీలు విడుదల చేయాలన్నారు.గురుకులంలో విద్యార్థిని ఆత్మహత్యపై స్పందించిన ఆయన సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో సైకాలజీ కౌన్సిలర్లను నియమించాలని ప్రభుత్వానికి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 17 స్థానాలకు బీఎస్పీ పోటీ చేస్తుందని, పొత్తులపై బీఎస్పీ అధినేత్రి మాయావతి నిర్ణయమే తుది నిర్ణయమని ప్రకటించారు. బీఎస్పీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామన్న ఆయన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అంతకుముందు చంద్రకల్, దేశి ఇటిక్యాలలో పార్టీ జెండా ఆవిష్కరించారు.

# హైదరాబాద్‌లో మల్లికార్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేయండి

- **తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతిపత్రం**



**హైదరాబాద్, జనవరి 8 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి దివంగత డాక్టర్ మల్లికార్జున్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి ఆయన కుటుంబ సభ్యులు విన్నవించారు. ఈ మేరకు సోమవారం మల్లికార్జున్ సతీమణి భాగ్యలక్ష్మి, కుమారుడు మను ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రదేశంలో డాక్టర్ మల్లికార్జున్ విగ్రహాన్ని నెలకొల్పడం ద్వారా దేశాభివృద్ధికి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమానికి ఆయన చేసిన కృషిని గుర్తించాలని అభ్యర్థించారు. వీరి వెంట మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కే యాదవరెడ్డి, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు (నారాయణపేట) కే ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముదప్పరెడ్డి తదితరులు ఉన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మెడిసిన్ చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘ నాయకుడిగా ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణకు రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితకాల మద్దతు ఇచ్చారు. డిసెంబర్ 24, 2002న ఆయన అకాల మరణానికి ముందు వరకు.. తెలంగాణ కోసం కాంగ్రెస్ ఫోరమ్‌ను స్థాపించి, నాయకత్వం వహించారు. 1996-1998 సంవత్సరాలలో ఆయన ఏపీసీసీ అధ్యక్షుడిగా పని చేశారు.

## మాదాపూర్ జోన్ నూతన డిసిపిగా డాక్టర్ జి. వినీత్



**శేరిలింగంపల్లి, జనవరి 08 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధి మాదాపూర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్(డిసిపి) అధికారిగా డాక్టర్ జి. వినీత్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన మాదాపూర్ జోన్ డిసిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారిగా పని చేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, ఇదే సమయంలో పరిస్థితుల దృష్ట్యా ప్రతిక్షణం ఒక సవాలు తో కూడుకున్నదని డిసిపి తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్ అంటేనే భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుండి ప్రజలు ఆవాసం ఏర్పరచుకున్నారని, శాంతిభద్రతల విషయంలో, నేరాల విషయంలో ఎంతో సమర్థతతో పని చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. సిపి అవినాష్ మహంతి తోకలిసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని, వ్యవస్థీకృత నేర విధానాలపై ప్రత్యేక దృష్టిని సారించి కఠినంగా వ్యవహరించడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105